# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శనివారము, డిసెంబరు 3, 2005

12 వ శా. స. V స. వాల్యూం -- VIII నంబరు --1

శక సంవత్సరము - 1927, అగ్రహాయణం - 12

## SATURDAY, THE 3rd DECEMBER, 2005

## 12 L.A. V S. VOL-- VIII No. - 1

12 **- Agrahayan , 1927 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ టి. జీవన్ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | డా.(శ్రీమతి) కుతూహలమ్మ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీ డి. నరేంద్ర కుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. అశోక్‌రావు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( ఐదవ సమావేశము : మొదటిరోజు )
శని వారము, డిసెంబరు **3, 2005**
సభ ఉ. గం. **10.00** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

విషయ సూచిక

1. సంతాప ప్రతిపాదన

   భారత దేశ మాజీ అధ్యక్షులు శ్రీ కె.ఆర్. నారాయణన్ గారి మృతి పట్ల

2. లఘుచర్చ

   ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్వర్ణోత్సవాల గురించి

&&&&&&

# సభ ఉదయం 10 గంటలకు జాతీయ గీతంతో ప్రారంభమైనది
## (మిస్టర్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

---------

## సంతాప ప్రతిపాదన
## భారత దేశ మాజీ అధ్యక్షులు శ్రీ కె.ఆర్. నారాయణన్ గారి మృతి పట్ల

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, 20వ శతాబ్ధంలో మన దేశం, ప్రపంచానికి అందించిన ఒక గొప్ప మేధావి డా.కె.ఆర్. నారాయణన్. డా. నారాయణన్ 2005 నవంబర్ 9వ తేదీన తుది శ్వాస విడవడంతో భారత దేశం, మనందరం కూడా గర్వించదగ్గ మేధావిని కోల్పోయాము. ఆయన నిరాడంబరుడు, నెమ్మది గల వ్యక్తి, స్నేహ శీలి, ఏ కొంత పరిచయం ఉన్నా, బాగా ఆప్యాయంగా పలకరించడం ఆయన నైజం. ఆయన మృతి పట్ల ఈ సభ ప్రగాఢమైన సంతాపాన్ని తెలియపరుస్తుంది. ఒక దళిత కుటుంబంలో ఒక చిన్న పెంకుటింట్లో 1921వ సంవత్సరం ఆక్టోబర్ 27వ తేదీన జన్మించారు. అప్పుడు బాగా ప్రబలలంగా ఉన్న సామాజిక ప్రతికూలతలను తన ప్రతిభతో , స్వయంకృషితో జయించారు. ఆయన అన్నింటికంటే ప్రధానంగా ఆలోచించింది, ఆశించింది ఏమిటంటే, బాగా విద్యను అభ్యసించగలిగితే ఆ విద్య వల్ల తన చుట్టూ ఉన్న చీకట్లు పటాపంచలు అవుతాయని ఆయన నమ్మకం. దాదాపు పదహారు కిలోమీటర్లు రానుపోనూ ప్రాథామిక స్కూల్ దూరంగా ఉండేదట. ఆ దూరాన్ని చిన్నప్పటి నుండి కూడా ప్రతిరోజూ నడిచి వెళ్లి చదువుకున్నారాయన. ఆయన ఎంతో ఎదిగాడు. ఒదిగి ఉండే గుణం ఆయనలో ఎప్పుడూ కనబడుతూ ఉండేది. బడిలో చదువుకోడానికి పుస్తకాలు కూడా కొనుక్కోలేని పరిస్థితులలో తన అన్న సహకారంతో నకలు రాయించుకుని మరీ చదువుకున్నారని విన్నాము, చదివాము.

అధ్యక్షా, ఎం.ఎలో ప్రథమ స్థాయిలో ఉత్తీర్ణుడై కూడా చిన్న కారణంతో ఆత్మాభిమానం దెబ్బ తిని డిగ్రీ సర్టిఫికెట్‌ను నిరాకరించారు. యాభై ఏళ్ల తరువాత అదే తిరువాన్‌కూర్ విశ్వవిద్యాలయంలో ఆయన రాష్ట్రపతి అయిన తరువాత ఆయనను ఆహ్వానించి ఒక ప్రత్యేక సమావేశంలో ఆనాడు ఆయన తీసుకోని సర్టిఫికేట్‌ను ఘనంగా ఆయనకు ప్రదానం చేయటం ఒక చారిత్రాత్మక వాస్తవంగా నిలుస్తుంది. కాలేజీలో కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ లెక్చరర్‌గా ఉద్యోగం మొదలు పెట్టి జర్నలిజంలో ప్రావీణ్యం పొంది హిందు, టైమ్స్ పత్రికలలో పనిచేసిన వ్యక్తి ఆయన. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌లో చదువుతున్నప్పుడే భారతీయ జర్నలిస్ట్ సంఘం సభ్యులుగా ఉన్నారు. సోషల్ వెల్ఫేర్ వీక్లీ, లండన్ కరెస్పాండెంట్‌గా కూడా ఆయన పనిచేసారు. 49వ సంవత్సరంలో ఇండియన్ ఫారిన్ సర్వీసులో అడుగుపెట్టి, బర్మాలో ఇండియన్ ఎంబసీ కార్యదర్శిగా పనిచేసారు. అక్కడే ఆయన బర్మీస్ అమ్మాయిని వివాహం చేసుకోవడం జరిగింది. తరువాత ఆమె ఉషా నారాయణన్‌గా పేరు మార్చుకోవడం జరిగింది. నారాయణన్ గారు వియత్నాం, ఆస్ట్రేలియాలలో కూడా దౌత్య కార్యాలయంలో కార్యదర్శిగా కూడా పనిచేసారు. థాయిలాండ్, సోవియట్ యూనియన్, చైనా, టర్కీలకు భారతదేశ రాయబారిగా ఉన్నారు. 1976 వ సంవత్సరంలో చైనాలో రాయబారిగా పనిచేశారు. మహాత్మాగాంధిని ఇంటర్వ్యూ చేసిన రోజును ఆయన ఎప్ప టికీ మరచిపోలేనని చెప్పి చాలా గట్టిగా చెబుతుండేవారు. 1984,89,91 సంవత్సరాలలో జరిగిన మూడు పార్లమెంట్ ఎన్నికలలో పార్లమెంట్‌కు ఎన్నిక కావడం, రాజీవ్ గాంధి గారి మంత్రివర్గంలో 1985 వ సంవత్సరంలో మొట్టమొదట పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన టైంలోనే ప్రణాళిక శాఖ సహాయమంత్రిగా, విదేశీ వ్యవహారాలు, శాస్త్రసాంకేతిక మంత్రిగా కూడా పనిచేసారు. అటోమిక్ ఎనర్జీ, అంతరిక్ష పరిశోధన, ఎలక్ట్రానిక్, ఓషన్ డెవలప్‌మెంట్‌శాఖలను కూడా నిర్వహించారు. 1992వ సంవత్సరంలో ఉప రాష్ట్రపతిగా ఏకగ్రీవంగా ఆయన ఎన్నికవడం జరిగింది. 1997 వ సంవత్సరంలో 11వ భారత రాష్ట్రపతిగా ఎన్నికకావడం జరిగింది. ఆయన ఆలోచనావిధానాలు ఎప్పటికీ కూడా ప్రతిఒక్కరికీ న్యాయం చేకూరాలని. సమాజంలో అట్టడుగున్న ఉన్న వారికి పూర్తి స్థాయి న్యాయం జరగకపోతే మనకు వచ్చిన

స్వాతంత్ర్యానికి  సార్థకత లేదని చాలా గట్టిగా నమ్మేవాడాయన.  ఆయన నీటి గురించి చాలాసార్లు మాట్లాడిన విషయం మనకు తెలుసు.  రాష్ట్రపతి అయిన తరువాత  ఒకాయన ఆయన్ను - మీ జీవితంలో మీకు అత్యంత సంతోషపెట్టిన ఘటన ఏమిటని అడిగారు.  పదిహేనవ సంవత్సరంలో ఒక కవిత రాస్తే అది మళయాళ మనోరమ పత్రికలో అచ్చుకావడం, తను  రాష్ట్రపతి పదవి పొందినప్పటి కంటే  ఎక్కువ సంతోషాన్ని కలిగించిందని సాహిత్యం పట్ల  ఆయనకున్న అభిమానాన్ని చాటుకున్నారు.  ఎక్కడ అభివృద్ధి జరిగినా  అందులో సామాజిక కోణం లేకపోతే, ఆ అభివృద్ధికి అర్థమే లేదన్న వాడు ఆయన.  నైతిక విలువలు, ప్రమాణాలు పడిపోకుండా ప్రతి చోటా కంటికి రెప్పలా కాపాడుకోవాలని తపన చెందిన వాడు ఆయన.  రాజ్యసభ ఛైర్మన్‌గా, ఎథిక్స్ కమిటీకి సంబంధించిన ఆలోచనకు బీజం వేసింది ఆయనే.  ఆయన చాలాసార్లు మాట్లాడినప్పుడు  ఆత్మవిమర్శ, స్వయం విశ్లేషణ అనే వాటి గురించి చెప్పారు. నిజంగా ఆయనకు అవి చాలా ఇష్టమైన పదాలు. 1997 ఆగష్టు 15వ తేదీన స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భంగా నారాయణన్ జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం భారత రాష్ట్రపతి హోదాని, ఔన్నత్యాన్ని పెంచింది.  ఆయన అధ్యక్షునిగా ఉన్నంతవరకు సిటిజన్ ప్రెసిడెంట్‌గా, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చరిత్రలో తనదైన ముద్రను వేసుకున్నారు.  84వ సంవత్సరంలో ఆయన   తనువు చాలించినప్పటికీ భారత జాతికి ఒక నిత్య నూతన స్ఫూర్తిగా నిలిచిపోయారు. ఆయన ఈరోజు మనలో లేకపోయినా ఆయన కుటుంబ సభ్యులకు మనందరి యొక్క ప్రగాఢ సంతాపాన్ని తెలియపరుస్తున్నాను. వారి ఆత్మకు భగవంతుడు అన్ని విధాలా శాంతిని చేకూర్చాలని కోరుకుంటున్నాను.
ఉ 10.10

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం):-  అధ్యక్షా, ఈరోజు భారత దేశం ఒక మంచి స్టేట్స్‌మెన్‌ని , ఒక మంచి రాజకీయ వేత్తను కోల్పోవడం జరిగింది.  అంతేకాకుండా ఆయన ఒక సాధారణ కుటుంబంలో పుట్టడం ఒక దళిత కుటుంబంలో పుట్టి అత్యున్నతమైన పదవి భారత రాష్ట్రపతి వరకు ఎదగడం జరిగింది.  దీని ద్వారా ప్రజలకు ఒక సంకేతం ఇవ్వడం జరిగింది. ఎవరైనా సరే ఒక సాధారణ కుటుంబంలో పుట్టి ఒక అత్యున్నతమైన స్థానాన్ని ప్రజాస్వామ్యంలో అలంకరించవచ్చని వారి ద్వారా మెసేజ్ ఇవ్వడం జరిగింది. అదే విధంగా  కేరళలో ఒక మారు మూల గ్రామంలో 1920 అక్టోబరు 28 లో జన్మించడం నారాయణన్ కొట్టాయంలో  జన్మించారు.  10 కి. మీటర్లు ప్రతి రోజు  చదువుకోవడానికి వెళ్లడం, ఒక పట్టుదలతో చదవడం ఎమ్.ఏ ఇంగ్లీషు కూడా టాపర్‌గా  నిలవడం అదే మాదిరిగా ఉన్నతమైన చదువు చదువుకోవాలనే ఉద్దేశ్యంతో  1947 లో లండన్‌కు వెళ్లడం అక్కడ ఉన్నత విద్యను అభ్యసించిన తరువాత ఫారిన్ సర్వీసులో చేరడం జరిగింది.  ఫారిన్ సర్వీస్ అయిన తరువాత కూడా ఆయనను చూస్తే ఒక పట్టుదల మళ్లీ రాజకీయాలలోకి రావడం పేదప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో 1984 లో రాజకీయాలలోకి రావడం తరువాత ఎమ్.పి గా గెలవడం జరిగింది. కేంద్రంలో మంత్రి కావడం అక్కడ నుంచి ఆయన ఉప రాష్ట్రపతి కావడం ఆ సందర్భంలో నేను యునైటెడ్  ఫ్రంట్ కన్వీనర్‌గా ఉండే సమయంలో రాష్ట్రపతి ఎలక్షన్స్ రావడం నాకు వారి పేరు ప్రతిపాదించే అవకాశం రావడం అన్ని రాజకీయ పార్టీలను కోఆర్డినేట్ చేసి  వారు ఏకగ్రీవంగా ఎన్నిక జరగడానికి ఆరోజున ప్రయత్నం చేయడం జరిగింది.  ఆ విధంగా ఒక మంచి వ్యక్తికి సహకరించడం నా అదృష్టంగా నేను భావిస్తున్నాను.  ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ కి 1978 లో అప్పటికే పార్టిసిపేట్ చేయడం ఐక్యరాజ్య భద్రతా సమితి 1986 లో పార్టిసిపేట్ చేయడం ఐక్యరాజ్యసమితి ప్రత్యేక సమావేశంలో 1986 లో భారత ప్రతినిధిగా ఆయన వ్యవహరించారు.

ఆ విధంగా  చాలావరకు ప్రపంచంలో అన్ని దేశాలలో తిరగడం కానీ అన్ని సదస్సులలో భారత దేశ ప్రతినిధిగా పాల్గొనడం జరిగింది.  వారు పుస్తకాలు బాగా రచన చేసేవారు.  మంచి రచయిత.  India and America - Essays in understanding. Images and insights. Non-alignment in contemporary international relations.  ఇలాంటి మంచి పుస్తకాలు రాశారు.  అంతేకాకుండా నారాయణన్ గారు ఒక మంచి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి.  రాజ్యాంగానికి కట్టుబడి పని చేసిన వ్యక్తి.  ఆ విధంగా చూసినప్పుడు ఆయనకు అంతర్జాతీయ దౌత్య రీతిలో కూడా అనుభవం ఉంది.  ఇది దేశానికి ఎంతో ఉపయోగ పడింది. అంతే కాకుండా కేంద్రంలో చూస్తే ఆయన రాష్ట్రపతిగా ఉన్నప్పుడు రాజ్యాంగ నిబంధనలకు లోబడి పని చేశారు.  రాజ్యాంగాన్ని

గౌరవించి ముందుకు పోవడం జరిగింది. వారికి ఉన్న అధికారాలను మిస్‌యూజ్ చేయకుండా చాలా నిర్మొహమాటంగా పని చేశారు. అనేకసార్లు కేంద్ర ప్రభుత్వం పంపించిన సిఫారసులను కూడా ఆయనకు నచ్చకపోతే తిరిగి పంపించడం జరిగింది. ఉత్తర ప్రదేశ్ బీహార్ అయితే రెండు సార్లు రాష్ట్రపతిపాలన విధించాలి అనుకున్నప్పుడు ఆయనకు ఉండే అధికారాలను ఉపయోగించుకుని తిరిగి పంపించడం జరిగింది. గవర్నమెంట్ రీ కన్సిడర్ చేసి దాని పైన వెనుకకు పోయిన సందర్భాలు ఉన్నాయి. ఆ విధంగా ఆయన తాను నమ్మిన సిద్ధాంతం కోసం అను నిత్యం పని చేసిన వ్యక్తి. మన రాష్ట్రంలో చూస్తే అనేక సందర్భాలలో రాష్ట్రానికి రావడం, ఆయన రాష్ట్రపతిగా ఉన్నప్పుడు జన్మభూమి కార్యక్రమానికి ఒకసారి ఇనాగ్యురేట్ చేయడమే కాకుండా వారు ప్రసంగించిన సందర్భాలు ఉన్నాయి. అలాంటి వ్యక్తి చనిపోవడం చాలా బాధాకరం. అయితే ఒక సాధారణ కుటుంబంలో పుట్టినా అత్యున్నతతమైన స్థానాన్ని అధిష్టించవచ్చునని ఆయన ఇచ్చిన స్ఫూర్తి. భారత దేశంలో ఒక దళిత కుటుంబంలో పుట్టి అత్యున్నత స్థానానికి రీచ్ అయిన వ్యక్తి నారాయణన్ గారు. వారి మృతికి మా పార్టీ తరఫున ప్రగాఢ సంతాపాన్ని తెలియచేసుకుంటూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటున్నాను.

డా. జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్):- అధ్యక్షా, భారత దేశంలో ఈ మధ్య వంద సంత్సరాల కాలంలో పుట్టిన మేధావుల రంగంలో నారాయణన్ గారు ఒకరు. వీరు కేరళ రాష్ట్రంలో అత్యంత మారు మూల గ్రామంలో జన్మించారు. అక్కడ లభ్యం అయిన విద్యను అభ్యసించి తరువాత విదేశాలలో అత్యున్నత చదువులు చదివిన విద్యావేత్త. ఆయన వారికి వచ్చిన విద్య ద్వారా భారత దేశంలోనే అత్యంత అమోఘంగా అందించగలిగిన దౌత్యవేత్తగా అనేక దేశాలలో రాయబారిగా పనిచేసి దౌత్య రాజనీతిజ్ఞతను ప్రదర్శించగలిగిన మేధావి. అంతే కాకుండా 1984 లో భారత రాజకీయాలలో ప్రజాప్రాతినిధ్యం వహించి ఒక ప్రముఖ రాజకీయవేత్తగా ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాప్రతినిధిగా అత్యున్నత స్థాయిలో రాష్ట్రపతి పదవిని అలంకరించగలిగిన మహనీయుడు. మారుమూల గ్రామం నుంచీ విదేశాలనుంచీ రాష్ట్రపతిభవన్‌కు ప్రయాణం చేయగలిగారంటే ఆయన వెంట రాగలిగిన అంశాలు కొన్ని ఉన్నాయి. ఆయనకున్న స్వంత ప్రతిభ ఆయనకున్న కార్య దక్షత, పట్టుదల, క్రమశిక్షణ ఇవన్ని కూడా వారిని భారత రాష్ట్రపతి భవన్ వరకు తీసుకువెళ్లాయి. ఆయన రాష్ట్రపతి అయిన తరువాత తనకంటూ ప్రముఖ స్థానాన్ని ఒక బలమైన ముద్రను భారత దేశ రాజకీయాలలో చూపించగలిగిన వ్యక్తి. ఈ సమాజంలో మొదటి నుంచీ కూడా దళిత వర్గాలు భారత సమాజంలో వెలివేయబడ్డ కోవకు చెందిన నారాయణన్ గారి జీవితం భారత సమాజానికి సవాలుగా, జవాబుగా మనకు కనిపిస్తుంది. వారు రాష్ట్రపతిగా ఉన్నప్పుడు కూడా ఆయన ఎంతో ధైర్య సాహసాలు, పరిపాలనా దక్షత ప్రదర్శించగలిగిన వ్యక్తి. ఆనాడు 1998 లో బి.జె.పి నాయకత్వాన ఎన్.డి.ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న సందర్భంగా ఆనాటి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని సమీక్షించవలసిన అవసరం ఉందని ఒక ప్రతిపాదన పెట్టింది. దానిని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. ఆయన ఇచ్చిన సమాధానం భారత దేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలను, మేధావి వర్గాలను ఆలోచింప చేసే విధంగా వారు వెలిబుచ్చడం జరిగింది. ఆ రోజున వారు అన్నారు. ఆనాడు ప్రభుత్వ అధినేతలు మన రాజ్యాంగం విఫలం అయింది, ప్రజాస్వామ్య వ్యవస్థ ఆశించిన విధంగా ప్రజలకు న్యాయం చేయలేకపోయింది. దీనిని సమీక్షించి భారత రాజ్యాంగాన్ని మళ్లీ మనం రాయవలసిన అవసరం ఉందని ప్రతిపాదిస్తే నారాయణన్ గారు ఆ రోజు చెప్పారు. విఫలం అయింది రాజ్యాంగం కాదు. రాజ్యాంగాన్ని అమలు చేయగలిగిన రాజ్యాంగ వ్యవస్థను రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు ఈ రాజ్యాంగాన్ని విఫలం చేశారు తప్ప రాజ్యాంగం ఎన్నడూ విఫలం కాలేదు, ఇది మన వల్ల ఇలాంటి పరిస్థితి ఉద్భవించింది అని కుండ బద్దలు కొట్టినట్లు నిఖ్ఖచ్చిగా ఆయన తన అభిప్రాయం చెప్పగలిగారు. ఈ సందర్భంగా మనం ఒకటి గమనించవలసిన అవసరం ఉంది. భారత దేశంలో ఉన్న అన్ని రాజకీయ పక్షాలు అన్ని రాజకీయ పార్టీల నేతలు వారి యొక్క భావనలో, వారి యొక్క ఆలోచనలో నిజంగా ఎంతవరకు సమంజసం ఉంది? ఉంటే మరి దానిని మనం పాటించవలసిన అవసరం ఉన్నదా, లేదా అని నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది అని నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను. వారు అనేక విషయాలలో నిజంగా భారత రాష్ట్రపతి అంటే ఒక రబ్బరు స్టాంపు, కేంద్రమంత్రి మండలి ఏది సూచిస్తే కళ్లు మూసుకుని దానిని ఒప్పుకోవాలనే ఆనవాయితీ, సంస్కృతి గత కొన్ని సంవత్సరాల నుంచీ మనం చూడగలుగుతున్నాము.

ఉ.10.20

నారాయణన్‌గారు భారత రాష్ట్రపతిగా అనేకమార్లు కేంద్ర ప్రభుత్వ మంత్రిమండలి నిర్ణయానికి వ్యతిరేకంగా , వారితో విబేధించడం జరిగింది. ఆయన భారత రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా జనవరి 26వ తేదీనాడు మంత్రిమండలి పంపిన రిపోర్ట్ కాకుండా, తానే స్వయంగా మాట్లాడిన సందర్భాలు అనేకం మనం చూశాము. ఆయన భారత రాష్ట్రపతిగా, పరిపాలనా దక్షునిగానే కాకుండా , సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతి కొరకు, ముఖ్యంగా దళితులు, గిరిజనులు, మారుమూల గ్రామాలలోని పేదవర్గాల అభ్యున్నతి కొరకు అహరహం పరితపించే వ్యక్తిగా మనం గమనించవచ్చు. 2000 సంవత్సరం ఆగస్టులో ఆయన రాష్ట్రపతిగా వున్నప్పుడు ఒక కమిటీని ఏర్పాటు చేశారు. మహరాష్ట్ర గవర్నర్ శ్రీ అలెగ్జాండర్ గారి అధ్యక్షతన ఎనిమిది మంది సభ్యులతో ఆయన ఏర్పాటు చేసిన కమిటీలో సభ్యులంతా గవర్నర్‌లే. ప్రముఖ గవర్నర్స్ శ్రీ జాకోబ్, శ్రీమతి రమాదేవి, శ్రీ సూరజ్ భాను, శ్రీ రాజేంద్ర, శ్రీ యస్.యస్. కాంగో, శ్రీ పరమానంద లాంటి ప్రముఖ గవర్నర్స్ ఆ కమిటీ సభ్యులు . రాజ్యాంగం ప్రకారం యస్‌సి, యస్‌టిలను , దళితులను అభివృద్ధిపథంలో ఈనాటి ప్రభుత్వాలు ముందుకు తీసుకుపోవడం లేదు. ప్రభుత్వాలు వారిని నిర్లక్ష్యం చేస్తున్నాయి. జనాభాలో 25 శాతం వున్న ప్రజానీకం రోజురోజుకు వెనుకబడిపోతున్నారు. ఇందుకుగల కారణాలను గమనించి, లోపాలను సరిదిద్దవలసిన ఆవశ్యకత వుంది. అందువల్ల భారతదేశంలో నెలకొని వున్న ఆనాటి రాజకీయ పరిస్థితులను అధ్యయనం చేసి ఒక రిపోర్టును యివ్వవలసిందిగా ఆ కమిటీని శ్రీ కె. ఆర్. నారాయణన్ అడిగారు. ఆ కమిటీ ఒకటి, రెండు సంవత్సరాలు దేశం నలుమూలలా పర్యటించి , అనేక సమస్యలను గురించి అధ్యయనం చేసి పటిష్టవంతమైన రికమండేషన్స్‌ను రాష్ట్రపతికి యిచ్చారు. అందులో ప్రధానమైనది స్పెషల్ కాంపొనెంట్ బడ్జెట్‌ను రాష్ట్రంలోని దళితులకు, యస్‌టిలకు సక్రమంగా అందే విధంగా యింప్లిమెంట్ చేస్తున్నారా, లేదా అనేది. కేంద్రప్రభుత్వం యిచ్చిన అనేక రాయితీలు, కార్యక్రమాలు పేదలకు చెందే విధంగా , ప్రభుత్వ నిర్ణయాలు రాష్ట్ర స్థాయిలో అమలుజరుగుతున్నాయా, లేదా అనేది కూడా ఆ కమిటీ నిర్ధారించడం జరిగింది. వీటన్నింటికి సంబంధించి కమిటీ రిపోర్టు యిచ్చింది. ట్రైబల్ సబ్ ప్లాన్ పైన , గృహ నిర్మాణం, విద్య, ఆరోగ్యం, స్వయం ఉపాధి, వ్యవసాయం, భూపంపిణీ మొదలైన ప్రధాన సమస్యలపైన 169 పేజీల రిపోర్టును ఆ కమిటీ రాష్ట్రపతికి యివ్వడం జరిగింది. కానీ అప్పటి ప్రభుత్వం ఈ రిపోర్టుకు సంబంధించి మొక్కుబడిగా స్పందించింది. దీనికి సంబంధించి పార్లమెంట్‌లో చర్చకు తీసుకోలేదు. ఎక్కడా ఆ రిపోర్టు బహిర్గతం కాకుండా జాగ్రత్తపడ్డారు. నారాయణన్‌గారు ఏదయితే ఆశించారో, తన జీవిత కాలం ఎవరికొరకైతే బాధపడ్డారో , ఈనాడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన అవలంబించిన కార్యక్రమాన్ని అమలుచేయకుంటే , కేవలం యిలాంటి సంతాప కార్యక్రమాల వల్ల ఆయన ఆత్మకు శాంతి కలుగదు. కేవలం యిదంతా మొసలికన్నీరే అవుతుంది. భారతదేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం, అందరు శ్రీ కె. ఆర్. నారాయణన్ గారు ఆశించిన విధంగా సామాజిక న్యాయం కొరకు , అన్ని వర్గాల అభ్యున్నతి కొరకు తక్షణమే కార్యక్రమాలను చేపట్టవలసిన అవసరం వుందని తమ ద్వారా మనవిచేస్తున్నాను. కీర్తిశేషులు కె. ఆర్. నారాయణన్ కుటుంబ సభ్యులకు మా పార్టీ తరఫున నా ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తూ,వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. భారత మాజీ రాష్ట్రపతి శ్రీ కె. ఆర్. నారాయణన్ గారు అణగారిన వర్గాలలో జన్మించి అనేక కష్టనష్టాలకోర్చి ఒక ప్రజ్ఞాశాలిగా , విశిష్ట మేధావిగా సామాజిక స్పృహ కలిగిన బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రజా ప్రతినిధి స్థాయి నుండి భారత రాష్ట్రపతి స్థాయి వరకు ఎదిగిన మహా మనీషి. లౌకిక వాదానికి వారు నిలువుటద్దం వంటి వారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ప్రజల నాడి తెలిసిన వ్యక్తి ఆయన. ప్రత్యేకంగా దళితులు, బలహీన వర్గాల వారి జీవన విధానం, వారి ఆత్మాభిమానం, వారి అభివృద్ధికోసం పరిష్కారం సూచించే క్రమంలో తనకు నచ్చిన విధంగా వారు మాట్లాడారు. ఎవరో ఏదో చెప్పి మాట్లాడమంటే, ఆ రకంగా మాట్లాడకుండా తనకున్న అపార అనుభవంతో తనకు నచ్చిన విధంగా మాట్లాడిన వ్యక్తి ఆయన. రాష్ట్రపతి స్థానం పరిమితమైన అధికారం కలిగిన స్థానం అయినప్పటికీ, బీహారులో రాష్ట్రపతి పాలన విధించిన సందర్భంగా ఎదిరించడం జరిగింది. అంతేకాకుండా ఎంతో నిగ్రహశక్తి కలిగిన

వ్యక్తిగా వారు ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాగా వున్నప్పుడే  ప్యారిస్ పర్యటనలో వున్నప్పుడు ఒక పత్రిక వారి  స్థాయిని దిగజార్చి వ్రాస్తే , మౌనం వహించి నిగ్రహంగా వుంటే , ఆ పత్రిక ప్రధాన సంపాదకులే తనకు తానుగా వారి వద్దకు వచ్చి క్షమాపణలు కోరుకొని, శరణు వేడడం జరిగింది.  అంతటి నిగ్రహశక్తి కలిగిన వారు శ్రీ కె. ఆర్. నారాయణన్.  అంతే కాకుండా  ప్రతిసారి రిపబ్లిక్‌డే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం భారతదేశం పట్ల తమకున్న అవగాహనతో ఒక సందేశాన్ని రాష్ట్రపతికి యిచ్చి రిపబ్లిక్ డే సందర్భంగా చదవమంటే, అదే సందేశం చదవకుండా సామాజిక స్పృహ కలిగిన మేధావిగా 50వ రిపబ్లిక్‌డే సందర్భంగా  , 50 సంవత్సరాల స్వతంత్ర భారత రిపబ్లిక్ చరిత్రలో సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం సహ పౌరులకు కలుగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.  మానవ ప్రగతికి సంబంధించి ఆయన ఒక ప్రత్యేకమైన మాట చెప్పారు.  శాస్త్ర విజ్ఞానం పెరిగి, ఫ్యాక్టరీలు వెలిసి, ఉపగ్రహాలను కూడా అంతరిక్షంలోకి పంపుతున్న తరుణంలో వరదల నివారణ, విద్యుదుత్పాదన, మెట్టభూములును మాగాణి భూములుగా మార్చడం కోసం నదులపై ఆనకట్టలను నిర్మిస్తున్న తరుణంలో వాతావరణ సమతౌల్యం దెబ్బతినకూడదని, పర్యావరణం దెబ్బతినకూడదని ముఖ్యంగా మానవ ఆవాసాలు, గిరిజనులు, పేదల ఆవాసాలను నేలమట్టం చేయరాదని అంటూ నిర్భయంగా తన అభిప్రాయం వ్యక్తం చేసిన మహావ్యక్తి ఆయన.  53వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా , సమాజంలో హింస పెరగడం పట్ల, దళితులకు న్యాయం నిరాకరించడం పట్ల , బాధాకరమైన హింస పట్ల తన బాధను వ్యక్తం చేస్తూ  వారు ఒక మాట చెప్పారు.  మీడియా నేరస్థులను గ్లామరైజ్ చేస్తోందని, వారిని సమాజంలో హీరోలుగా చిత్రీకరిస్తోందని, ఈ విషయాలను ఆలోచించాలని చెప్పిన మహామేధావి వారు.  మైనారిటీల ప్రార్థనా స్థలాల మీద దాడులు జరుపుతున్న సందర్భంగా మతపరమైన అసహనం వల్ల యివన్నీ జరుగుతున్నాయని, వేర్పాటువాదం, హింస ప్రబలడం సరియయింది కాదని , భారతీయతను నిలబెట్టడం కోసం బాధ్యతను తీసుకోవలసిన ఆవశ్యకత గవర్నర్ల పైన వుందని వారు చెప్పడం జరిగింది.  అంతే కాకుండా క్లింటన్ గారికి స్వాగతోపన్యాసం చేస్తూ ప్రపంచీకరణ అంటే వైవిధ్యం కోల్పోవడం కాదని ఆయన చెప్పారు.  అంతే కాకుండా 1961లో భారత దేశం క్లిష్ట  పరిస్థితుల్లో వున్నప్పుడు అమెరికా లాంటి దేశం సహాయం చేయకపోయినప్పటికీ  జాన్ యఫ్ కెన్నడీ తో నెహ్రూగారు ప్రధానమంత్రిగా వున్నప్పుడు రెండు దేశాల మధ్య మైత్రి కొనసాగుతుందని, ఆర్థికపరమైన లావాదేవీలు లేకపోయినా యిబ్బంది లేదని చెప్పారు.  ఆర్థికపరమైన అవగాహన ఒక్కటే సరిపోదని కూడా చెప్పారు.  1936లో  గాంధీజీ వద్దకు కొందరు క్రిస్టియన్ పెద్దలు వచ్చి ఎన్ని లక్షల రూపాయలైనా తీసుకోండని అంటే '' మమ్ములను ముష్టి వాళ్లను చేయకండి '' అని  ఆనాడు  గాంధీజీ చెప్పారు.

ఉ.10.30

అంచేత మాకు కావలస్సింది డబ్బు కాదు, శాస్త్రీయమైన పరిజ్ఞానం, మేధా సంపత్తి కావాలని చెప్పారు.

చివరగా ఒక మాట చెప్పదలచుకున్నది ఏమిటంటే, రాజ్యాంగానికి సంబంధించి 50 సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుకల్లో నారాయణన్‌గారు ఏమి చెప్పారంటే, రాజ్యాంగ ఫలాలు ప్రజలకు ఇంకా అందకపోవడానికి కారణం పాలకులే తప్ప రాజ్యాంగం కాదని నిష్పక్షపాతంగా, స్పష్టంగా చెప్పడం జరిగింది.  ప్రపంచీకరణ అంటే ఒకే ఒక మాట చెప్పారు.  చారిత్రక, భౌగోళిక హద్దులకు, ప్రపంచంలోని సజీవ వైవిధ్యాలకు స్వస్తి చెప్పడం కాదు అని చెప్పారు.  ఐక్యరాజ్యసమితి అంటే ప్రపంచ పంచాయితీలాంటిది, దీనికి విశిష్ట అధికారాలుండాలి, ప్రజాస్వామ్యయుతంగా పనిచేయాలని కూడా చెప్పారు.  అప్పుడే ప్రపంచీకరణకు అర్థం ఉంటుందని చెప్పారు.   అప్పుడే  ప్రతివారు తమకు ఉన్నటువంటి వ్యక్తిగత విజ్ఞానం, స్వభావాలతో నిలబడతారని చెప్పారు.

ఏదేమైనా భారత మాజీ రాష్ట్రపతి ఒక మహామేధావి.  ఆయన  మన నుండి విడిచి వెళ్లిపోవడం అన్నది అత్యంత బాధాకరం.   ఈ సందర్భంగా వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని సిపిఐ (ఎం )పార్టీ శాసనసభ పక్షంగా వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. మాజీ రాష్ట్రపతి డా.కె.ఆర్. నారాయణన్ గారు ఈ మధ్యనే అకాల మరణం చెందారు.

ఆయన గొప్ప రాజనీతిజ్ఞుడు, లౌకిక సాంప్రదాయ ప్రతీక. బహుముఖ ప్రజ్ఞాశాలి. ఆయన మరణం దేశానికి తీరనిలోటుగా సి.పి.ఐ. పార్టీ అభిప్రాయపడుతున్నది. కేరళలో ఒక నిరుపేద హరిజన కుటుంబంలో 1920, అక్టోబరు 27వ తేదీన నాల్గవ సంతానముగా జన్మించిన నారాయణన్ గారు అతి కష్టం మీద, ఫీజు కట్టలేని, పుస్తకాలు కొనుక్కోలేని దుర్భర పరిస్థితులలో విద్యాభ్యాసం చేసి, విద్యా, వైజ్ఞానిక, సామాజిక సేవ ద్వారా అంచలంచెలుగా ఎదిగారు.

1962వ సంవత్సరంలో యుద్ధానంతరం చైనాలో తొలి రాయబారిగా (1976-78) నియమించబడ్డారు. భారత్-చైనా సంబంధాలను మెరుగుపరిచేందుకు విశేష కృషి చేశారు. అనేక విదేశీ, స్వదేశీ విశ్వవిద్యాలయాలు ఆయనకు గౌరవ డాక్టరేటును ప్రధానం చేశాయి. 1970-72లో జవహర్‌లాల్ నెహ్రూ ఫెలోషిప్ కూడా పొందారు. పుస్తకాల పురుగైన నారాయణ్‌గారు వివిధ అంశాలపై జాతీయ, అంతర్జాతీయ పత్రికలకు ఎన్నో వ్యాసాలు, అనేక గ్రంథాలు వ్రాశారు.

మచ్చలేని రాజకీయవేత్తగా ఆయన అన్ని పార్టీల ఆదరాభిమానాలను చూరగొన్నారు. అయిదేళ్లపాటు ఉపరాష్ట్రపతిగా పనిచేసిన నారాయణన్‌గారిని దాదాపు అన్ని పార్టీలు ఏకగ్రీవంగా రాష్ట్రపతిగా ఎన్నుకోవడము, రాజకీయ నాయకుల్లో ఆయనకున్న గౌరవాభిమానాలకు నిదర్శనం. రాష్ట్రపతి పదవి అలంకారప్రాయంగా భావించలేదు. దేశ లౌకిక, ప్రజాస్వామిక విలువలకు, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు భంగము కలిగినపుడు ఆయన మౌనముగా ఉండలేదు. గొంతెత్తి తన వైఖరిని వెల్లడించారు. రాజకీయ పార్టీలను విమర్శించడానికి ఆయన ఏనాడు వెనకాడలేదు. వామపక్ష భావాలపట్ల ఆధరాభిమానాలు కనబరచేవారు. వివక్షత తాండవిస్తున్న మన సమాజంలో అట్టడుగు నుండి దేశ అత్యున్నత స్థానానికి ఎదగటం అరుదైన విషయము. ఇది నారాయణన్ గారికి సాధ్యమైంది. సరళీకరణను వెనుకకు మళ్లించడం సాధ్యం కాకపోయినా, " కోట్లాది మంది ప్రజలు పెద్దఎత్తున దారిద్ర్యముతో బాధపడుతున్న దేశంలో సరళీకరణను బాధ్యతారహితముగా అమలు జరపకూడదు " అన్నారు. దీనివల్ల కొన్ని వర్గాలు లాభపడి, మరి కొందరు ఉపాధి లేక నిస్సహాయులవుతారని హెచ్చరించారు. ప్రజలకు ఆర్థిక సరళీకరణ భావన కల్గించేందుకు " మనం ప్రారంభములో ప్రయత్నించి, ఇంతవరకు పూర్తి చేయని భూసంస్కరణల క్రమాన్ని పూర్తి చేయటం అవసరం " అని అన్నారు. అట్టడుగు నుండి వచ్చిన వ్యక్తిగా అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయము చేకూర్చడానికి భూసంస్కరణలు మూలమని ఆయన బలంగా నమ్మారు.

2002 వ సంవత్సరం మార్చి నెలలో గుజరాత్‌లో సంభవించిన మత మారణ హోమం ఆయనను కలచివేసింది. ఇది " సమాజానికి, దేశానికి తీవ్రమైన సంక్షోభం " అని ఆయన అధికారపూర్వకముగా వ్యాఖ్యానించారు. సామాజిక న్యాయము, లౌకిక విలువల పరిరక్షణకు నిబద్ధత కల్గిన గొప్ప మానవతావాది. నారాయణన్‌గారి మరణం పూడ్చలేనిది.

నారాయణన్‌గారు రాష్ట్రపతిగా ఉన్నప్పుడు తానొక రబ్బరు ముద్రగా కాకుండా ఆయనకు ఉన్నటువంటి భావాలను వ్యక్తం చేయడంలో ఆయన దిట్ట. దళిత కుటుంబంలో పుట్టి అత్యంత ఉన్నత స్థానానికి ఎదిగిన మహానుభావుడు. వారి లేని లోటు పూడ్చలేనిదని చెప్పి మా సి.పి.ఐ. పార్టీ తరఫున వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని చెప్పి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

جناب سید احمد پاشاہ قادری ۔ سابق صدر جمہوریہ مسٹر کے آر۔ نارائینن کی تعزیت پر مختصر عرض کرنا چاہتا ہوں کہ وہ ایک درجہ فہرست طبقہ سے تعلق رکھتے تھے وہ انتہائی محنت اور مشقت سے آگے بڑھے تھے ۔ وہ حصول تعلیم کے زمانے میں بھی بہت تکلیف اٹھائی تھی وہ سیاسی میدان میں بھی ترقی کرتے کرتے راجیہ سبھا کے رکن بنے اس کے بعد نائب صدر جمہوریہ بنے اسکے بعد وہ ہندوستان کے صدر جمہوریہ بنے۔ میں یہاں پر یہ کہنا چاہتا ہوں کہ انسان دنیا میں آتا ہے اور چلا جاتا ہے اپنی اچھی باتیں اور اچھی یادیں چھوڑ جاتا ہے – جب ایک انسان بڑے عہدے پر آجاتا ہے تو وہ حق کی بات کہنے سے گریز کرتا ہے – لیکن جب مسٹر کے۔ آر۔ نارائینن صدر جمہوریہ تھے انھوں نے گجرات کے فسادات کے خلاف اپنی آواز اٹھائی تھی اور انھوں نے وزیر اعظم کو ایک خط لکھا تھا جسمیں اپنے جذبات کا اظہار بھی کیا تھا – اتنے جلیل القدر عہدہ پر فائز ہونے کے بعد بھی سچائی کے علمبر دار بنے رہنا بہت بڑی بات ہے' اس طرح کی نظیر سابق میں نہیں ملتی ۔ جناب کے۔آر۔ نارائینن کے انتقال پر ہماری پارٹی کل ہند مجلس اتحادالمسلمین اظہار تعزیت کرتی ہے اور اُنکے افراد کیساتھ ہمدردی رکھتی ہے ۔

శ్రీ జి. కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, కె.ఆర్. నారాయణన్‌గారు చాలా సౌమ్యుడు, మృదుభాషి, మేధావి. అన్ని వర్గాల ప్రజల యొక్క మన్ననలను పొందినటువంటి వ్యక్తి. పేద దళిత కుటుంబం నుండి వచ్చి దేశంలో అత్యున్నతమైనటువంటి రాష్ట్రపతి స్థాయికి ఎదిగారంటే, వారి యొక్క కృషి, వారి ఆలోచన, వారి చిత్తశుద్ధికి అది అద్దం పడుతుంది. రాష్ట్రపతి పదవికి ఒక నూతన ఒరవడి సృష్టించిన వ్యక్తి. రాష్ట్రపతి పదవి అంటే ఒక అలంకరప్రాయమైన పదవి కాదని నిరూపించిన వ్యక్తి. ఈ దేశంలో ప్రజాస్వామ్యపరంగా గాని, రాజ్యాంగపరంగా గాని దేశం క్లిష్టపరిస్థితులు ఎదుర్కొన్నప్పుడు అనేక సందర్భాల్లో రాష్ట్రపతి పదవి ద్వారా కె.ఆర్.నారాయణన్‌గారు చాలా క్రియాశీలంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించారు. రాష్ట్రపతిగా రాజ్యాంగపు గౌరవ, కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేసిన వ్యక్తి ఆయన. దేశంలో నీలం సంజీవరెడ్డిగారి తరువాత క్రియాశీల రాష్ట్రపతిగా వ్యవహరించి పేరు తెచ్చారు. వారు కేంద్ర మంత్రిగా, రాయబారిగా అనేక బాధ్యతలు నిర్వహించినపుడు ఆ పదవులకే వన్నె తెచ్చారు. ఒక దళితుడిగా ఈ సమాజం నుండి ఎదుర్కొన్న అనేక అవరోధాలను అధిగమించి, స్వశక్తితో ఉన్నత స్థానానికి ఎదిగారు. నిజంగా వారి కృషిని మనమందరం ఆదర్శంగా తీసుకోవలసిన అవసరం ఉంది. రాష్ట్రపతిగా ఆయన పాటించిన విధానాలు, పద్ధతులు మన తరానికి, భావి తరానికి, దేశానికి మార్గదర్శకంగా ఉంటాయి. ఆయన రాజనీతిజ్ఞతను మనమందరం తప్పకుండా ఆదర్శంగా తీసుకోవాలి. ఆయన లేని లోటు పూడ్చలేనిది. ఈ సందర్భంగా బిజెపి పార్టీ తరఫున నారాయణన్‌గారి మృతికి సంతాపం తెలుపుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారికి నివాళులు అర్పిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ.10.40

MR. SPEAKER : This House places on record its deep sense of sorrow at the demise of Sri KR Narayanan, former President of India and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri KR Narayanan was born on 27th October, 1920 in Ujpur village of Kottayam District, Kerala. He served as Vice-Chancellor to Jawaharlal Nehru University, Delhi. He was elected to Lok Sabha thrice and served as a Minister for Planning (1985), External Affairs (1985-86), Science and Technology (1986-89) in Rajiv Gandhi Government. He was a renowned academician, administrator, journalist, ambassador and politician. He got elected unanimously as Vice-President of India 1992. He served as President of India during 1997-2001. He rendered yeomen services for the nation, especially for the downtrodden.

He passed away on 9th November, 2005, at the age of 85 years.

We shall observe two minutes silence as a mark of respect to the departed soul.

**(The House then observed two minutes silence as a mark of respect to the departed soul)**

(Bell)

MR. SPEAKER : Now, the House is adjourned to meet again at 4-00 PM today.

**( The House then adjourned at 10-47 AM to meet again at 4-00 PM on the same day.)**

( సభ తిరిగి సాయంత్రం **4.00** గంటలకు సమావేశమైనది )

( మిస్టర్ స్పీకర్ అధ్యక్ష స్థానం వహించారు )

-------

## లఘుచర్చ

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్వర్ణోత్సవాల గురించి

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, సరిగ్గా 49 సంవత్సరాలు పూర్తయి 50వ సంవత్సరంలోకి అడుగుపెట్టాము. ఆంధ్ర ప్రదేశ్ శాసన సభలో సరిగ్గా ఇదే రోజున 1956 డిసెంబరు 3వ తేదీన మొట్టమొదటి సమావేశాలు జరిగాయి. ఈ 49 సంవత్సరాలలో మన శాసన సభ ఏ విధంగా, ఎన్నెన్ని ఆటు పోట్లను, ఒడిదుడుకులను అధిగమించి ముందుకు పోయింది అనే విషయాలను మనవి చేసుకోవడానికి ఇది మంచి అవకాశం. ఈ రోజు నిజంగా మనకు చాలా చిరస్మరణీయమైన దినం. ఇటువంటి రోజున ఈ శాసన సభలో శాసన సభా పక్ష నాయకుడిగా శాసన సభ ముందు, మీ ముందు నిలబడడానికి నా తరపున, మా మంత్రివర్గం తరపున, శాసన సభ తరపున నిజంగా గర్విస్తున్నాను.

అధ్యక్షా, 1953వ సంవత్సరంలో ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటైనప్పుడైనా, లేక 1956వ సంవత్సరంలో అది విస్తరించి విశాలాంధ్రగా అవతరించినపుడైనా ఇక్కడున్న మనలో చాలా మంది పసి పిల్లలగానైనా వుండి వుంటాము, లేకపోతే ఇంకా పుట్టి వుండము. పెద్దలు రాజేశ్వర రావు గారు, సాంబశివరాజుగారు, గాదె వెంకట రెడ్డి లాంటి వారు కొంత మంది ఆ రోజు శాసన సభలో వున్నా, చాలా సార్లు ఈ శాసన సభ పుట్టు పూర్వోత్తరాలు ఏమిటనే చాలా విషయాలు చరిత్రలో అంత ఎక్కువగా చదువుకోలేక పోయినా సమకాలీన వ్యవస్థలో వున్న వారు కొంతమంది వున్నారు. మా రోశయ్య గారు చాలా విషయాలు చెప్పారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణకు, ఆంధ్రప్రదేశ్ అవతరణకు సంబంధించిన పుట్టుపూర్వోత్తరాలు ఏమిటి, ఎలా ఎప్పుడెప్పుడు ఎవరెవరు ఏ విధంగా మాట్లాడారు అనే విషయాలను రోశయ్య గారి లాంటి పెద్దల దగ్గర విన్నాము.

అధ్యక్షా, సాంబశివరాజుగారు ఈ శాసన సభలో ఇప్పటికి 8 సార్లు సభ్యత్వాన్ని నిర్వహించారు. అధ్యక్షా, మీరు వయసులో నా కంటే చిన్న వారు, ఆంధ్ర ప్రదేశ్ శాసన సభలో మనమందరమూ శాసన సభ్యులమే. మీరు ఆంధ్ర ప్రదేశ్‌లో తెలంగాణా ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న వారిలాగా పరిగణించబడుతున్నారు. నేను రాయలసీమ నుంచి వచ్చిన వాడిలాగా పరిగణించబడుతున్నాను. గడచిన 300 సంవత్సరాల క్రితం మనమందరం ప్రత్యేకంగా ఆంధ్ర ప్రాంతంగా – కోస్తా ప్రాంతం, తెలంగాణా ప్రాంతం, రాయలసీమ ప్రాంతం అని విడిపోకముందు, అంతకు ముందు దాదాపు 2,700 సంవత్సరాలు తెలుగు మాట్లాడేవారంతా చాలా మటుకు ఒకే పరిపాలనలో వున్నారు. ఒకే సంస్కృతి, ఒకే పద్ధతి అవలంభించిన వారం మనం.

కాని దురదృష్టవశాత్తు కాలగర్భంలో ఈ విధంగా జరిగాయి. కాని తెలుగు మాట్లాడే వారికి తెలుగు గడ్డ మీద మనం అందరం ఒక్క త్రాటి మీద నిలిచి వుండాలనే ఆలోచన చేసే వారికందరికీ కూడా గడచిన చరిత్ర చూస్తే నిజంగా ఒళ్లు పులకరించి పోతుంది. క్రీస్తు పూర్వం 1000 సంవత్సరం నుంచి, క్రీస్తు శకం 1686 సంవత్సరం వరకూ కూడా శాతవాహనులు, చాళుక్యులు, కాకతీయులు, విజయనగర ప్రభువులు, గోల్కొండ నవాబులు పరిపాలించిన సువిశాల భూభాగం, 27 శతాబ్దాల పాటు ప్రతి విషయంలోనూ అనన్య సామాన్యంగా మన తెలుగు వైభవాన్ని పెంపొందింపజేసి విదేశాలలో వర్తకాలు, వాణిజ్యాలు చేసారు. బర్మా, కంబోడియా వంటి దేశాలకు వలసలు వెళ్లి అక్కడ మన నాగరికతను, శిల్పాన్ని, సాహిత్యాన్ని, ఇంకా అనేక కళలను వ్యాపింపజేయడమే కాకుండా బౌద్ధ ధర్మాలను కాపాడారు.

అటువంటి తెలుగువారి ఘన చరిత్ర క్రీస్తు శకం 1686 సంవత్సరం తరువాత చెల్లాచెదురైపోయింది. దాదాపు 300 సంవత్సరాలు తమ ఉనికిని కోల్పోయిన పరిస్థితి. ఒక వంక శ్రీకృష్ణ దేవరాయల తరువాత విజయనగర సామ్రాజ్యం క్షీణించిపోవడం, తళ్లికోట యుద్ధంలో విజయనగర సామ్రాజ్యం పతనం కావడం, క్రీస్తు శకం 1686లో మొగలాయిలకు గోల్కొండ

చిక్కడం – ఈ విధంగా రాష్ట్రం ముక్కలు చెక్కలు కావడం జరిగింది. రాయలసీమ – ఆ రోజున రాయలసీమ అన్నారో లేదో నాకు తెలియదు కాని, ఇంగ్లీషు వారు సీడెడ్ జిల్లాలు అన్నారు. శ్రీకృష్ణ దేవరాయలు పరిపాలించిన ప్రదేశాలు కేవలం రాయలసీమ జిల్లాలే కాదు, ఇంకా చాలా జిల్లాలు పరిపాలించారు. కాని రాయలసీమ జిల్లాలను మాత్రం సీడెడ్ జిల్లాలని అన్నారు. నిజాం నవాబు ఏదో ఒక విధంగా బ్రిటిష్ వారితో సంధి చేసుకోవడం కోసం, తన భూభాగంలో కొంత భాగాన్ని వారికి ఇవ్వాలని అనుకున్నపుడు, తనకున్న భూ భాగంలో ఎందుకూ పనికి రాకుండా, ఏ విధంగానూ తనకు ఆదాయం రాని భూ భాగాన్ని సీడెడ్ డిస్ట్రిక్ట్స్‌గా పిలునబడే బళ్లారి, అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలు వెనుకబడిన జిల్లాలు. అటువంటి నాలుగు జిల్లాలనూ సీడ్ చేసారు. అందువల్ల వాటిని సీడెడ్ డిస్ట్రిక్ట్స్ అన్నారు.

ఆ రోజు నిజాం నవాబు ఇది నాకు పోయినా పరవాలేదని సీడ్ చేసిన పరిస్థితి. అంత వెనుకబడిన జిల్లాలు. రాయలసీమ, తెలంగాణా, కోస్తా ఆంధ్ర ప్రాంతంలో కొన్ని ప్రాంతాలు బాగా వెనుకబడిన ప్రాంతాలైనా కూడా అదేమి ఖర్మో కాని, ఈ విధంగా ముక్కలు, చెక్కలైపోయిన తరువాత మనం పూర్తిగా ప్రత్యేకమైన ఉనికిని సాధించుకోవడం జరిగింది. ఒక వైపున నిజాం పరిపాలనలో వున్న తెలుగు వారికి కనీసం తెలుగు నేర్చుకోవడానికి కూడా అవకాశం లేదు. స్కూళ్లలో తెలుగు చెప్పేవారు కాదు. నాతోపాటు తెలంగాణా ప్రాంతానికి చెందిన సీనియర్ శాసన సభ్యులు, ఇన్‌క్లూడింగ్ జైపాల్‌రెడ్డిగారు, బాగారెడ్డిగారు – వారు తెలుగు కంటే ఉర్దూ బాగా మాట్లాడేవారు. ' మేము ఉర్దూ నేర్చుకున్నాము, తెలుగు నేర్చుకునే అవకాశమే లేద 'ని చెప్పేవారు. ఏది ఏమైనా మన సంస్కృతిని, మన మాతృ భాషను నేర్చుకోడానికి అవకాశం లేని పరిస్థితులలో ఇక్కడున్నారు.

సీడ్ అయి, పూర్తిగా బ్రిటిష్ వారి పరిపాలన క్రింద వున్న రాయలసీమ కాని, కోస్తా ఆంధ్ర ప్రాంతం కాని వారి పరిపాలనలోకి వచ్చి, వారి పరిపాలనలో ఏ విధంగానూ అభివృద్ధికి నోచుకోక , ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో తమిళులకు కొంత మేలు జరిగినా, తెలుగువారు చాలా ఇబ్బందులు పడ్డారు.

సా. 4.10

వారి పరిపాలనలో ఏ విధంగా అభివృద్ధికి నోచుకోలేక పోయారు. తమిళులకు ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో అంతో ఇంతో మేలు జరిగి ఉంటే ఉండవచ్చు. కానీ, తెలుగు వారు చాలా రకాలైన ఇబ్బందులకు గురైయ్యారు. ఇటువంటి పరిస్థితుల్లో, కోస్తా, ఆంధ్రా, రాయలసీమలకు చెందిన చాలా మంది ప్రజలు ముందుగా కలిసి 1913లో ఆంధ్ర మహాసభను బాపట్లలో ఏర్పాటు చేయడం జరిగింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటి వారు కూడా వీరిని ఉత్తేజ పరిచి ఆంధ్రా ప్రాంతానికి ఒక ప్రొవెన్షియల్ కాంగ్రెస్‌ను ఏర్పాటు చేశారు. భాషాప్రయుక్త రాష్ట్రంగా ఏర్పాటు కావడానికి, సాక్షాత్తు మహాత్మా గాంధీ గారే ఆమోదం తెలిపారు. 1930 లో ఆంధ్ర మహాసభలు తెలంగాణా ప్రాంతంలో జరిగాయి. ఆ సభలకు సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు, మాడపాటి హనుమంతరావు, మల్లవోలు నర్సింహారావుగారు, రావినారాయణరెడ్డి గారు, బాగ పుల్లారెడ్డి తదితరులు నాయకత్వం వహించారు. కాకపోతే ఇప్పటికి కూడా తెలంగాణా ప్రాంతం, రాయలసీమ ప్రాంతం, కోస్తా ఆంధ్రా ప్రాంతం వారం మనలో మనం అనుకోవడం...... ఎందుకంటే 300 సంవత్సరాల ప్రక్క ప్రక్కగానే ఉన్నాము. కాబట్టి పూర్తి స్థాయిలో ఒక అవగాహన రావడానికి అనుమానాలు, భయాలు ఉండడం సహజమే. ఇన్ని విధాలుగా తెలుగువారం ప్రత్యేకమైన రాష్ట్రం సాధించుకోవాలని, పోరాటం చేశాము. తెలుగు వారి వీరోచిత గాథలు, సైమన్ కమీషన్ కి రొమ్ము చూపిన ఆంధ్రకేశరి టంగుటూరి ప్రకాశం మొదలుకొని నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించిన జములాపురం కేశవరావు వరకు ఆంధ్రజాతికే ఒక కొత్త చరిత్ర కావాలని ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చిన త్యాగధనులు, కర్మ వీరులు.. వీరందరి సుదీర్ఘ పోరాటమే విశాలాంధ్ర ఉద్యమం. దీనికి పరాకాష్ఠే పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం. 58 రోజుల పాటు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలని ఉమ్మడి రాష్ట్రం నుండి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఉద్యమం చేసి విశాల ఆంధ్రకి అంకురార్పణ చేసి, ఆయన మరణించినప్పుడు అక్కడకు వచ్చిన జనసమూహాన్ని ఉద్దేశించి ప్రకాశం పంతులు గారు అన్న మాటలు గుర్తు చేస్తాను. " నేను ఉపవాసం అంటే నమ్మకం లేని వాడిని. శ్రీరాములు ఉపవాసం వలన ఎమి

సాధించాడో, తన ప్రాణాలు అర్పించి చూపించారు. శ్రీరాములు దీక్షని విరమించమని మనం స్వార్థంతో చెప్పాము. అయితే, ఆయన ఒక ఆదర్శం కోసం ప్రాణాలు అర్పించారు. గాంధీజి గారు గుండు దెబ్బకి గురైతే, ఇతడు గాంధీ బోధించిన సత్యం అహింసల కోసం బలి అయ్యాడు. శ్రీరాములు చావలేదు, అతడు అమరజీవి. అతడు మనందరిలోకి ప్రవేశించాడు '' అన్నారు. అందువల్ల అతను చెప్పిన మాటలు క్రియలో పెట్టి విస్తరించాలి. అది మనందరము తలచుకొంటే కష్టమైన పని కాదు. ఆ విధంగా చాలామంది త్యాగ నిరతితో ఆంధ్ర రాష్ట్రం ... ఏదైతే 1686 తరువాత కాల క్రమేణా విడిపోయి 250 సంవత్సరాల తరువాత మళ్లీ ఒక చోటికి వచ్చి అన్ని రకాలుగా నలిగి ఇబ్బంది పడిన మగ్గిపోయిన తెలుగువారు 1953వ సంవత్సరంలో ఆంధ్ర రాష్ట్రంగా, 1956లో విశాల ఆంధ్రగా ఏర్పడిన పరిస్థితి ఉందని తెలియజేస్తున్నాను. ఆ రోజు మన జనాభా 3 కోట్లు కాగా, కేవలం 38 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయ్యేవి. రాష్ట్రంలో 43 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాగా, సగటు వినియోగం కేవలం 3 కె.వి.లు కేవలం 177 గ్రామాలకు, పట్టణాలు మాత్రమే విద్యుచ్ఛక్తి సరఫరా జరిగేది. తారురోడ్ల సంఖ్య .2శాతం ఉండేది. జనాభా పెరుగుదల రేటు, దేశ జనాభా పెరుగుదల రేటు కంటే ఎక్కువగా ఉండేది. రాష్ట్ర సగటు ఆయు ప్రమాణం తక్కువగా ఉండేది. అక్షరాస్యత శాతం 13.1 శాతం. ఆసుపత్రుల సంఖ్య ప్రతి లక్ష జనాభాకి 25 గా ఉండేది. రాష్ట్రం అన్న విధాలా దేశంలో సగటు స్థాయి కంటే ఎంతో వెనుకబడి ఉన్న పరిస్థితి ఉండేది. ఆ రోజున నీలం సంజీవరెడ్డి గారు మొదలుకొని ముఖ్యమంత్రులైన ప్రతి ఒక్కరూ కష్టపడి కృషి చేసి నేటికి రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారు. రాష్ట్రం కూడా ఎంతో అభివృద్ధి చెందింది. అక్షరాస్యత సంఖ్య 13.1% నుండి చేరుకొంది. ఈ 50 సంవత్సరాలలో ఈ రోజు వచ్చిన అవకాశాన్ని సమీక్ష చేసుకోవాలి. ఈ 50 సంవత్సరాలలో, ఏ మేరకు ప్రగతి పథంలో ముందుకు రాగలిగాము, మనం సాధించుకొన్న విజయాలు, సాధించుకోవాల్సినవి ఏన్ని ఉన్నాయి, ఎన్ని సాధించగల్గుతాము, ఇంతకు ముందు చేసిన తప్పులు ఏమిటి? వాటిని సమీక్ష చేసుకొని మంచి వాటి గురించి భవిష్యత్ కార్యక్రమాల గురించి ఆలోచన చేసుకోవడం చేయాలి. ఈ రోజైనా, ఈ రాష్ట్రంలోని ప్రజల ప్రతి కంటిలో కన్నీరు తుడిచి వేయగలిగామా అని అడుగుతున్నాను. ఈ రోజుకి కూడా ప్రతి అణగారిన గొంతుని మనం వినగల్గుతాన్నాము. వారి ఆక్రందనను బాగు చేయగల్గుతున్నామా, వారికి కావాల్సిన కనీస మేలు చేయగల్గుతున్నామా, ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలోమేలు చేశామా, లేదా అనేది ఆలోచన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఈ శాసన సభలో అయ్యదేవర కాళేశ్వరరావు గారు మొదటి స్పీకర్‌గా, కొండా లక్ష్మణ బాపూజీ మొదటి డెప్యూటీ స్పీకర్‌గా తరువాత బి.వి. సుబ్బారెడ్డి, వాసుదేవ కృష్ణాజీ నాయక్ గారు, వి. వేమారెడ్డిగారు, పిడతల రంగారెడ్డి గారు, రేబాల దశరథరామిరెడ్డి గారు, సయ్యద్ రహమతుల్లా గారు, ఇలా ఎంతో మంది సభాపతులు, ఉప సభాపతులు అన్ని రకాలుగా ఈ సభని నడిపించడంలో కృషి చేశారు. పెద్ద పెద్ద మహా నాయకులని సభ చూసింది. పుచ్చల పల్లి సుందరయ్య గారు, తరిమెల నాగిరెడ్డిగారు, నూకల రామచంద్రా రెడ్డి గారు, సి.వి. రంగారెడ్డి గారు, బి.వి.రాజు గారు, శ్రీకృష్ణ గారు, గౌతు లచ్చన్న గారు, వావిలాల గోపాల కృష్ణయ్యగారు, సదాలక్ష్మి గారు, ఈశ్వరీబాయి గారు ఇంకెందరో మహాను భావులు, ఈ సభలో వారిదంటూ ఒక ప్రత్యేక శైలి చూపించారు. వారు ప్రజా ప్రతినిధులుగా ఒక విశిష్టమైన స్థానం సంపాదించుకొన్నారు. ప్రజల గురించి వారు మాట్లాడిన ప్రతి మాట ఎంతో విలువైనది. వీరిలో కొంత మందిని నేను ఈ సభలో ప్రత్యక్షంగా చూడ గలిగే అదృష్టం నాకు కలిగింది. 1978వ సంవత్సరంలో పుచ్చల పల్లి సుందరయ్య గారు ఉన్నారు. ఆయన మెట్ట ప్రాంత ఇరిగేషన్‌కి సంబంధించి చక్కని ఉపన్యాసం చేశారు. ఎంత ఖర్చు అయినా, ప్రతి ఎకరానికి ఒక్క పైరుకైనా నీరు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వందని చెప్పారు. రెండు, మూడు పైర్లకు నీరు ఇవ్వాల్సింది, ఇవ్వకపోయినా ఫర్వాలేదుకానీ ఒక్క పైరుకు కనీసం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని చెప్పారు. రైతుకి ఒక పైరు కైనా తప్పక నీరు వస్తుందని నమ్మకం కల్గించకపోతే, రైతు పంట పండించకపోతే గ్రామాల జీవన స్థితిగతులకు ఇబ్బంది కలుగుతుంది.

సా.4.20

కాబట్టి అటువంటి పరిస్థితి ఉన్నప్పటికీ దానికి సంబంధించి వ్యయం ఎంత అవుతుంది, కాస్ట్ బెనిఫిట్ సక్రమంగా ఉందా అన్నది చూడాలి. అవసరమైన మేరకు ఎంత ఖర్చు అయినప్పటికీ లెక్క పెట్టకుండా వెనుకబడిన ప్రాంతాల సర్వతో ముఖాభివృద్ధికి, కనీసం ఒక్క పైరుకు నీరు ఇవ్వవలసిన పరిస్థితి ప్రభుత్వానికి చాలా గట్టిగా ఉంది.

అధ్యక్షా, నేను కొత్తగా 28 సంవత్సరాలప్పుడు శాసన సభ్యుడిగా ఉన్నపుడు ఆ బెంచీలో కూర్చుని ఆయన మాట్లాడిన మాటలు ఇప్పటికీ నాకు చెవుల్లో గింగురుమంటూ ఉంటాయి. ఈ శాసన సభ ఈ 5 దశాబ్దాలలో చాలా చట్టాలు చేసింది.

పి.వి. నరసింహారావు గారి ఆధ్వర్యంలో చేసిన భూ సంస్కరణల చట్టం, కౌలుదారీ చట్టాలు, కనీస వేతన చట్టాలు, వెట్టి చాకిరీ నిర్మూలన చట్టాలు, పౌర హక్కుల చట్టాలు చాలా చేసింది. ఈ విధంగా చేసిన చట్టాలు దేశానికి, చాలా మందికి మార్గదర్శకాలయ్యాయి. ఈ సభ నుంచి ఎన్నిక కాబడి, ప్రాతినిధ్యం వహించిన నీలం సంజీవరెడ్డి గారైతే ముఖ్యమంత్రిగా చేసిన తర్వాత, లోక్‌సభ సభాపతిగా, తర్వాత రాష్ట్రపతి వరకూ ఎదిగిన సంగతి మనకు తెలుసు. పి.వి. నరసింహా రావు గారు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి దేశ ప్రధానిగా అయిన విషయం మనకు తెలుసు. ఎంతోమంది మొదటి ఒకటి రెండు సభలలో ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ చరిత్రలో బాగా ఎక్కువగా స్వాతంత్ర్య సమర యోధులు ఉన్నారు అంతో ఇంతో ఆ రోజులలో చదువు తక్కువ ఉన్నప్పటికీ సంస్కారం ఏమీ తక్కువలేని వాళ్లే. మంచి నడవడికతో శాసన సభకు పేరు హుందాతనం సంపాదించారు. ఇంతకు ముందున్న శాసన సభలలో మహిళలు చాలా తక్కువగా ఉన్నారు. ఇప్పుడు చాలా ఎక్కువ మంది మహిళలు శాసన సభలలో ఉంటున్నారు. చదువులో కూడా ఆ కాలంలో సగటు వయస్సు 50-60 వయసు ఉన్నా, ఈ కాలంలో 40, 50 వయసు ఇంకా అంతకంటే తక్కువ వయసు ఉన్నప్పటికీ, ఇప్పుడు యూత్ చాలా మంది సభలోకి వచ్చారు. ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్ సాధించిన వారు , చాలా మంది చదువుకున్న వాళ్లు, నైపుణ్యం సాధించిన వారు వచ్చారు. ఆ విధంగా ఈ సభకు రావడం మరింత ప్రయోజనకరం. అల్టిమేట్లీ మనం ఏమి చేసినప్పటికి మంచి ఉపయోగపడే చట్టాలు మనం తేవాలి. ప్రజల సమస్యలు చర్చించాలి. ప్రజల వాణి వినిపించే ప్రయత్నం చేయాలి. ప్రజలకు ఉపయోగపడే చట్టాలు తేవాలి. ప్రజా సమస్యలు చర్చించాలి. అటు అభివృద్ధిలో గానీ, ఇటు సంక్షేమంలో గానీ ఎక్కడా వెనుకాడకుండా మరింత వేగవంతంగా ముందుకు పోవలసి ఉంది. గడచిన 50 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌లో చూస్తే 1955 లో నాగార్జున సాగరుకు పూజ్యులు జవహర్లాల్ నెహ్రూ శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి , ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటినుంచి ఇరిగేషన్‌కు, సేద్యపు నీటి రంగానికి చాలా ప్రధానమైన పెద్ద పీట వేసింది రాష్ట్ర ప్రభుత్వం . చాలా ప్రాజెక్టులు కట్టింది. నాగార్జునసాగర్ కాకుండా శ్రీశైలం, తుంగభద్ర , ప్రస్తుతం శ్రీరాంసాగర్‌గా పిలవబడే పోచంపాడు, ఎగువ సీలేరు, దిగువ సీలేరు, గోదావరి, ప్రకాశం బ్యారేజ్‌ల పునర్నిర్మాణం ఈ విధంగా చాలాచాలా కార్యక్రమాలు చేశాము. జవహర్లాల్ నెహ్రూ ప్రణాళికా బద్ధమైన అభివృద్ధిని ఈ రాష్ట్రంలో చేశారు. కేంద్రానికి, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కేంద్ర రంగ సంస్థలను , పరిశ్రమలను స్థాపించింది. రాష్ట్రంలో బిహెచ్‌ఇఎల్, హెచ్‌ఎమ్‌టి, హెచ్‌ఎఎల్, ఐడిపిఎల్, బిహెచ్‌పివి, మిధాని, ఇసిఐఎల్, ఐడిఎల్, బిడిఎల్, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, విశాఖపట్నం ఆయుధాల ఫ్యాక్టరీ, ఎన్‌ఎఫ్‌సి, బిఇఎల్ వంటి చాలా చాలా ప్రభుత్వ రంగ సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో వచ్చాయి. లక్షలాది కార్మికులకు ఉపాధి అవకాశం లభిం చింది. అదే కాలంలో, ఎంతో ప్రతిష్టాత్మకమైన రీసర్చ్ లేబొరేటరీస్, సిసిఎమ్‌బి, డిఆర్‌డిఎల్, డిఎమ్‌ఆర్‌ఎల్, ఎన్‌జిఆర్‌ఐ, ఎన్‌ఐఎల్, ఎన్‌ఆర్‌ఎస్‌ఐ, శ్రీహరికోట, ఐఐసిటి , ఇక్రిశాట్ అటు సైంటిఫిక్ రంగంలో ఇటు వ్యవసాయ రంగంలో కూడా ఉపయోగపడే రీసర్చ్ సెంటర్స్ బాగా వచ్చాయి.

1956 లో మన ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు, ఆ రోజున భారతదేశం సగటు అభివృద్ధి కంటే మన రాష్ట్ర సగటు అభివృ ద్ధి తక్కువగా ఉంది. ఈ నాడు మనం ఇవన్నీ ఏర్పాటు చేసుకున్నాము. కాబట్టి మనం ముఖ్యంగా వెనుకబడ్డ ప్రాంతాల అభివృ ద్ధికి కొంతకాకపోతే కొంత అయినా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాము. కాబట్టి 80 వ దశకం అంటే , 1981 వ సంవత్సరం నుంచి 1990 వ సంవత్సరం వరకూ ఆ 10 సంవత్సరాలలో మన రాష్ట్రం ఆర్థిక ఎదుగుదల జాతీయ సగటు ఎదుగుదల కంటే ఎక్కువ

వచ్చింది. 1956 లో జాతీయ సగటు ఎదుగుదలకంటే మన రాష్ట్రంలో ఎదుగుదల తక్కువగా ఉంది. ఆనాడు తక్కువగా ఉంటే, 80 వ దశకంలో జాతీయ సగటు ఎదుగుదల నుంచి మన రాష్ట్రం ఎక్కువ అభివృద్ధి చెందింది. మానవ అభివృద్ధి విషయంలో కూడా ఆంధ్ర ప్రదేశ్ 9వ స్థానంలో ఉంది.

కొన్ని విషయాలలో మనం తెలుసుకుంటే చాలా సంతోషిస్తాం. నాగార్జునసాగర్ మెయిన్ ప్రాజెక్టు కట్టినప్పుడు అది పూర్తి అయ్యేసరికి రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా అప్పు కాలేదు. రాష్ట్రానికి ఉన్న సొంత వనరులతో ఆ రోజు ఆ ప్రాజెక్టును ఒక్క రూపాయి అప్పు చేయకుండా, అప్పులేకుండా కట్టింది ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెసు ప్రభుత్వం. తర్వాత తర్వాత రకరకాలైన ప్రయారిటీస్ కొంత మార్చారు. ఈ సమావేశాన్ని ఏ ఒకరిని విమర్శించడానికో, మరి దేనికో వినియోగించుకోవాలనుకోవడం లేదు. వీలైనంతవరకూ జస్ట్ ఫ్యాక్ట్సు మెన్షన్ చేస్తున్నాను. ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ మొత్తం మీద రెవెన్యూ లోటు అనేది చాలా నిశితంగా పరిశీలన చేసి ఎప్పుడైనా ఎక్కడైనా రాష్ట్రానికి రెవెన్యూ లోటు లేకుండా బాధ్యత చాలా గురుతరంగా చేసింది కాబట్టి రాష్ట్రంలో ఆస్తులు అప్పుల నిష్పత్తిలో ఆస్తులే ఎక్కువ ఉండేవి. అసలు అప్పులు ఉండేవి కావు. అటువంటి పరిస్థితుల నుంచి ఇప్పుడు ఆస్తుల కంటే అప్పులు ఎక్కువయ్యే పరిస్థితి వచ్చింది. కాబట్టి కొంత ఈ మధ్య కాలంలో తగ్గిపోయాము. మానవతా అభివృద్ధి సూచిక విషయంలో 2001 వ సంవత్సరం వచ్చేసరికి మనం 9 వ స్థానం నుంచి 10 వ స్థానానికి దిగిపోయాము. ఆస్తులు – అప్పుల నిష్పత్తి 0.43 నుంచి 1 కి తగ్గిపోయాము. 1995 వ సంవత్సరంలో ఆర్థిక పరి పుష్టిగా ఉన్నా 2002-03 నాటికి దివాళా దశకు చేరామని కాగ్ నివేదిక వర్ణించడం. I am not trying to criticise anyone. అలాగే 2001-02 వ సంవత్సరంలో నిర్వహించిన ఆర్థిక సర్వే ప్రకారం 1995-2001 సంవత్సరాల మధ్య కాలంలో GSDP యొక్క యాన్యువల్ గ్రోత్ రేటు కేవలం 5.28 గా నమోదు అయింది. అదే కాలంలో జాతీయ సగటు గ్రోత్ రేట్ 6.22 గా ఉంది. అదే కాలంలో తలసరి ఆదాయం పెరుగుదల రేటు జాతీయ స్థాయిలో 4.2 శాతం ఉండగా రాష్ట్ర స్థాయిలో 3.9 శాతం మాత్రమే ఉంది. ఇది ప్రభుత్వం నిర్వహించిన జాతీయ ఆర్థిక సర్వే ప్రకారం 1.00 నుంచి 2001-02 సంవత్సరానికి ప్రభుత్వం నిర్వహించిన సర్వే ప్రకారం , అలాగే ఈ మధ్య కాలంలో అంటే 1995-2000 సంవత్సరంలో మన దేశానికి వచ్చిన మొత్తం ఫారిన్ డైరెక్టు ఇన్వెస్ట్‌మెంట్ రూ. 50 వేల 103 కోట్లు అయితే, ఆంధ్ర ప్రదేశ్‌కు వచ్చింది రూ. 1,602 కోట్లు మాత్రమే. 1994-95 సంవత్సరంలో మనకు ముఖ్యంగా - the matter of great concern is the growth in agriculture.

సా.4.30

ఆధ్యక్షా, దయచేసి ఒకటి చూడండి 1994-95 సంవత్సరంలో మొత్తం రాష్ట్రానికి సంబంధించిన జిఎస్‌డిపి 61,114 కోట్ల రూపాయలు అయితే 2002-03 సంవత్సరానికి 91,055 కోట్ల రూపాయలకు పెరిగింది. 1994 నుంచి 2002 సంవత్సరాలకు కాని అదే కాలంలో at constant prices ధరలు అదే విధంగా వున్నప్పటికి వ్యవసాయం జిఎస్‌డిపికి సంబంధించి 13,305 కోట్ల రూపాయల నుంచి 11,958 కోట్ల రూపాయలకు తగ్గిపోయింది. స్టేట్ డొమెస్టిక్ ప్రాడక్టు దాదాపు 30 వేల కోట్ల రూపాయలు పెరిగితే వ్యవసాయానికి సంబంధించి జిఎస్‌డిపి సమయంలో పెరగకపోతే మానే, 1400 కోట్ల రూపాయలకు తగ్గింది. దీనికి కారణాలు చాలానే ఉన్నాయి, సక్సీడ్స్ డ్రౌట్సు, వ్యవసాయానికి ప్రాధాన్యత సరిగ్గా ఇవ్వలేకపోవడం, సేద్యపు నీటి రంగానికి సంబంధించి అలక్ష్యం ఇవి అన్ని చాలా చాలా రకరకాలైన కారణాలు. అసలే అన్నీ ఇబ్బందులు, వ్యవసాయ రంగం పూర్తిగా కుదేలు అయిపోయింది. దీని వల్ల చాలా రకాలుగా ఇబ్బందులు పడ్డాము. రాష్ట్రంలో 1981 నుంచి 1990 వరకు డికేడ్ గ్రోత్ ఆఫ్ అగ్రికల్చర్ 3.4 శాతం వుంటే 1991 నుంచి 2002 వరకు డికేడ్ గ్రోత్ రేటు ప్రణాళిక అగ్రికల్చర్ 2.03 శాతానికి వచ్చింది. తగ్గింది. నేను నాకయితే ఎవర్నీ క్రిటిసైజ్ చేసే ఉద్దేశ్యం లేదు. అందుకని ఇటివంటి పరిస్థితులు చూసి గడిచిన సంవత్సరన్నరగా ఈ రాష్ట్రంలో మేము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ గ్రామీణ ఆర్థిక వ్యవస్థపట్ల ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నాము. జలయజ్ఞం పేరుతో చాలా పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టులకు నిర్మాణ కార్యక్రమాలు. 5,6 సంవత్సరాలలో కనీసం 65 లక్షల ఎకరాలకు నీరు

ఇప్పించే ప్రయత్నం, అట్లాగే వ్యవసాయానికి సంబంధించి మరీ ముఖ్యంగా బీదవాళ్లకు, దళితులకు, గిరిజనులకు, వెనుకబడ్డ కులాలకు సంబంధించిన వారికి గడిచిన 30,40 సంవత్సరాలలో ప్రభుత్వానికి సంబంధించిన భూములు లేకపోతే సీలింగ్ భూమి ఇచ్చినా అవి అభివృద్ధికి నోచుకోకుండా వుంటే, వీటిని అభివృద్ధి చేయడం కోసమే ఒకసారి 500 కోట్ల రూపాయలు మరొకసారి 300 కోట్ల రూపాయలు నాబార్డు నుంచి రుణం తీసుకొని వచ్చాము. బేసిక్‌గా ఏదో భూమి వుందని చెప్పి అనుకొని ఈ భూములు ఏమాత్రం ప్రయోజనం లేకుండా వుంటే ఇందిరా ప్రభ కార్యక్రమంలో 800 కోట్ల రూపాయలు పెట్టాము, ల్యాండ్ డెవలప్‌మెంటు గురించి కృషి చేశాము. ఇందిరాక్రాంతి అని పావలా వడ్డీతో రుణం ఇప్పించే కార్యక్రమం చేశాము ఎన్ని రకాలుగా ఎన్నిచెప్పినా ఇందిరాగాంధీ స్ఫూర్తితో బ్యాంకులు జాతీయకరణ చేసి బ్యాంకుల దగ్గర ఉన్న డబ్బు బీదవాళ్లకి సమాజంలో అట్టడుగున ఉన్న వారికి, వారు ఆర్థికంగా ముందుకు రావాలంటే వారికి తక్కువ రేటుతో అప్పు ఇప్పించి పెట్టుబడులు పెట్టించి వారితో వ్యాపారం కాని వ్యవసాయం కాని లేకపోతే బర్రో, గొర్రో మరొకటో ఏర్పాటు చేయించి వారి ఆర్థిక స్థితి గతులు మెరుగుపర్చాలని it was first conceived by Mrs. Indira Gandhi during Banks' nationalisation. ఆ లక్ష్యంతో బ్యాంకులు ఇచ్చే ఇంటరెస్టు 9శాతం, 10 శాతమో సకాలంలో మీరు రిపే చేయండి, డ్వా క్రా మహిళలకు సకాలంలో రిపే చేయవలసిన అవసరాన్ని వారికి చెప్పగల్గి, వారిచే సకాలంలో రిపే చేయించాలి. వారు 3 శాతం ఇంటరెస్టు కడితే చాలు మిగిలిన 4 శాతం ఇంటరెస్టు మేము కడతామని ఒక రెవుల్యూషన్ తీసుకొనివచ్చాము. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రాకముందు 5 సంవత్సరాలలో బ్యాంకుల నుంచి డ్వాక్రా మహిళలకు ఇచ్చిన సగటు అప్పులు కేవలం 331 కోట్ల రూపాయలు అయితే 2004-05 సంవత్సరంలో 1238 కోట్ల రూపాయలు అప్పులు ఇప్పించగలిగాము Bankers are eagre to give money. ఇందిరా క్రాంతి పథంలో పావలా వడ్డీ అన్నది linked up with prompt repayment. మహిళలు కూడా చాలా ప్రాంప్ట్‌గా రిపే చేస్తున్నారు. So, Bankers are eager to give money. బ్యాంకులు పోయిన సంవత్సరంలో 1238 కోట్ల రూపాయలు ఇస్తే ఈ సంవత్సరం బ్యాంకులు వారే 220 0 కోట్లరూపాయలు టార్గెట్ ఫిక్సు చేసుకొని ముందుకు వచ్చారు. It is something phenomenal. There is going to be a total transformation in rural areas. The other day the World Bank President had to appreciate the way the rural credit has taken roots in the State of Andhra Pradesh. ఇంకా కూడా చాలా చాలా అవసరాలు ఈరాష్ట్రంలో పేద ప్రజలకు ఉన్నాయి. పేద ప్రజలయొక్క అవసరాలు ఇంతవరకు పూర్తిగా తీరలేదని somehow or other మన ప్రణాళికలు, లక్ష్యాలు ఎంత సేపు పోయిన సంవత్సరం ఒక లక్ష ఇళ్లు కడితే ఈ సంవత్సరం లక్షా 10 వేలో, లక్షా 20 వేలోకడితే చాలా బాగా కట్టినట్లు అనుకోవ డం ఎప్పుడు కూడా ఇంత డిమాండ్ లక్ష్యాలతో ముందకు పోయి మన దగ్గర ఉన్న ఎవైల్‌బుల్‌గా బడ్జెటు లేకపోతే ఇంత అయితే మన దగ్గర వుంటుంది ఇంత అయితే చేయగల్గుతాము. పోయిన సంవత్సరం నుంచి పది శాతమో ఇరవై శాతమో పెంచాము. స్కాలర్‌షిప్పు ఏమేరకు పెంచాము, ఒల్డేజ్ పెన్షన్లు ఏ మేరకు పెంచాము, గృహాలకు సంబంధించిన ఎలక్ట్రిఫికేషన్ ఏ మేరకు చేశాము. పోయిన సంవత్సరం చేసివుంటే ఈ సంవత్సరం చాలా గొప్పగా చేశామని అనుకొనే పరిస్థితి కాని, ఎంత సేపు చూసినా మరీ ముఖ్యంగా ఇళ్ల నిర్మాణానికి సంబందించి కాని బలహీనవర్గాలకు సంబంధించి గృహ నిర్మాణం కార్యక్రమాలు మేము ఎన్నికలకంటే ముందే we have made an estimate. ఈరాష్ట్రంలో దాదాపు 40 లక్షల మంది ఇళ్లు లేని వాళ్లు ఉన్నారని చెప్పి అన్నారు. 50 సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రం అయిన తరువాత 58 సంవత్సరాలు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇప్పటికి కూడా ఈ రాష్ట్రంలో ఉన్న కోటి 75 లక్షల కుటుంబాలలో 40 లక్షల కుటుంబాలకు ఇళ్లు లేని వాళ్లు ఉన్నారని అంటే ఈ 5 సంవత్సరాలలో మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఈ 40 లక్షల ఇళ్లు నిర్మిస్తామని ఎన్నికల ముందు మేము వాగ్దానం చేశాము. వాగ్దానం చేసి మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో నిజంగానే 6.5 లక్షల ఇళ్లు నిర్మించారు. ఈ సంవత్సరం 8 లక్షల ఇళ్లు నిర్మించే ప్రయత్నం చేస్తున్నాము. మా లెక్క ప్రకారం ఈ 5 సంవత్సరాలలో 40 లక్షల ఇళ్లు నిర్మిస్తాము. కాని సంవత్సరంన్నర వెనుకకు తిరిగి చూసుకొని ఇంకా ఇళ్లు కావాలి, కావాలి అనే వాళ్లు ఉన్నారు. బాగానే కడుగుతున్నారా? ఇది ఏదో ఫోకస్ అప్రోచ్‌గా కనబడడంలేదు.అక్కడంత, అక్కడంత ఇస్తే పరుల చేతుల్లోకి బంగళాలు పోతున్నాయి. లేకపోతే కాంగ్రేస్ పార్టీకి సంబంధించి మేము అధికారంలో ఉన్నప్పుడు మాకు కావాలి అనుకుంటున్నారు. ఇంతకుముందు జరిగాయి ,అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఆ పార్టీకి సంబంధించిన వాళ్లు ఒకటి

పెట్టి రెండు ఇళ్లు, రెండు పెట్టి 4 ఇళ్లు ఒకే కుటుంబం తీసుకొని మిగిలిన వాళ్లకి లేని పరిస్థితిలు కనబడ్డాయి. ఇటువంటి పరిస్థితులు కాకుండా ఉండాలని ఒక ఫోకస్ అప్రోచ్‌గా టార్గెటు అప్రోచ్ తీసుకొని క్యాపిట్యులేషన్ చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. ఇందిరమ్మా అనే కొత్త కార్యక్రమాన్ని తీసుకొనివచ్చాము. వచ్చే సంవత్సరం మార్చి నెలలో మొదలు పెట్టబడుతుంది. ఈ కార్యక్రమంలో ప్రతి మండలానికి సంబంధించి 30, 32 శాతానికి లోబడి ఉన్న కొన్ని పంచాయితీలను ఐడింటిఫై చేసి ఆ పంచాయితీలో కనీస అవసరాలు ఇళ్లు, శానిటేషన్ అంటే ఊరికి సంబంధించిన అంతటి శానిటేషన్ ఊళ్లలో మనం చాలా చోట్ల చూస్తునే వుంటాము. ఒక చోట నుంచి మరొక చోటకి ఒక డ్రైన్ పారుతుంది అక్కడ ఆగిపోతుంది,అక్కడ మళ్లీ మురికికుంట గా తయారు అవుతుంది. ఊరికి అంతటికీ సంబంధించి ఒక డ్రైనేజ్ వ్యవస్థని ఏర్పాటు చేసి లాజికల్‌గా ఊరి బయటకు తీసుకొని వెళ్లి అంతా ప్రాపర్ డిస్‌పోజ్ చేసే కార్యక్రమాన్ని దానితోబాటు ప్రతి ఇంటికి ఒక లెట్రిన్ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి ఇవాళ రాజీవ్‌గాంధీ గ్రామీణ విద్యుదీకరణ యోజన అని కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది.

సా 4.40

కరెంటు లేని ప్రతి ఇంటికి కూడా కరెంటు కనెక్షన్ ఇప్పించే కార్యక్రమాన్ని కూడా ఇందులో కలపడం జరిగింది. దీనితోబాటు ఆ ప్రాంతానికి సంబంధించిన 30, 32 శాతం గ్రామాలలో ఓల్డ్ ఏజ్ పెన్షన్స్, వికలాంగులకు సంబంధించిన పెన్షన్స్ విడో పెన్షన్స్ ఇప్పించడం. ప్రైమరీ ఎడ్యుకేషన్ అంగన్‌వాడీకి సంబంధించిన కనీస అవసరాలు బిల్డింగ్స్ ఇవ్వవచ్చు. అంగన్‌వాడీ టీచర్స్ లేకపోయినా, హెల్పర్ లేకపోయినా ఏర్పాటు చేయవచ్చు. ఆ విధంగా బేసిక్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన, బేసిక్ హెల్త్‌కు సంబంధించిన కనీస అవసరాలకు సంబంధించిన విషయం ''ఇందిరమ్మ'' కార్యక్రమం రూపొందించి ''ఇందిరమ్మ అంటే (Integrated Novel Development in Rural Areas and in Model Municipal Areas)'' ఈ కార్యక్రమాన్ని మేము 2006 సంవత్సరంలో 30 శాతం గ్రామాలలో అలాగే 30 శాతం వార్డులలో పెట్టవచ్చు. కేవలం 2007 సంవత్సరంలో మరో 35 శాతం ఏర్పాటు చేసి 2008 సంవత్సరానికి మరో 35 శాతం ఏర్పాటు చేయగలిగితే వచ్చే మూడు సంవత్సరాలలో కనీస అవసరాలు ఫోకస్ గా టార్గెటెడ్ సాట్యురేటెడ్‌గా చేయాలనే ప్రయత్నం మేము చేస్తున్నాము. It is not as if that మేము ఏదో ఆకాశం నుంచి తీసుకు వచ్చి కొన్ని స్కీమ్స్ పెడతాము అని చెప్పడం లేదు. ఉన్న బేసిక్ నీడ్స్ ఇచ్చి మేము చేయాలనే ప్రయత్నం ఇది. ఇంకా ఇటువంటి కార్యక్రమాలు చేసినా కూడా చాలా సమస్యలు మన రాష్ట్రానికి సంబంధించి ఉన్నాయి. తీవ్రవాదం – గడచిన 30 సంవత్సరాలుగా నక్సల్‌బరీ ప్రాంతంలో నక్సల్ బరీ ఉద్యమం తగ్గిపోయినా గడచిన మూడు, నాలుగు దశాబ్దాలుగా వేళ్లూనుకున్న మావోయిస్టు పార్టీలకు సంబంధించిన నేషనల్ లీడర్‌షిప్పే తెలుగువారి చేతులలో ఉంది. ఇటీవల మేము అధికారంలోకి వచ్చిన తరువాత we wanted to bring them to the idea of negotiating table and listen to their voice. దురదృష్టవశాత్తు ఏ విధంగా వారు రీజన్ వినడానికి సిద్ధంగా లేరు. ఇప్పటి కి కూడా టాక్స్‌కి అయితే మేము తలుపులు తెరిచే ఉన్నామని చెబుతున్నాము. ఈ లోపు మేము చేయవలసిన కనీస కార్యక్రమం ఇది కేవలం శాంతిభద్రతల సమస్యగానే కాకుండా శాంతిభద్రతలతోబాటు ఇది సోషియో ఎకనమిక్ కార్యక్రమంగా చేసి రు.690 కోట్లతో ప్రత్యేకంగా రిమోట్ ఏరియా డెవలప్‌మెంట్ కోసం నాబార్డ్ నుంచి తీసుకువచ్చి చేసే కార్యక్రమం చేస్తున్నాము. ప్రతి చోట మేము చేసే ప్రతి కార్యక్రమం కూడా మాకు ఒక సంపూర్ణమైన నమ్మకం , విశ్వాసం ఉంది. గడచిన 50 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ప్రత్యేక తెలంగాణా ఉద్యమం చేశాము. ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం చేశాము. ఇటువంటివి అన్నీ రావడానికి కారణం ఏదో ఒక ప్రాంతానికి సంబంధించిన వారు మా ప్రాంతం యొక్క అభివృద్ధి కుంటుపడిపోతున్నది, లేక ఉద్యోగాల విషయంలో నష్టం జరుగుతోంది సమైక్య రాష్ట్రంలో మేము ఇబ్బంది పడుతున్నాము అనే ఆలోచన ఒక భావన. ఇటువంటి భావనతో చూస్తే ఇటువంటి ఆలోచన కూడా రావడం సమంజసమే. కాబట్టి ఇటువంటి భావన రానివ్వకుండా చూడవలసిన బాధ్యత మనకు ఉంది. ఒక సమర్థవంతమైన రాష్ట్రంలో తెలుగు వారంతా సంపూర్ణమైన మేళ్లతో మనం ముందుకు పోవాలంటే ఎక్కడెక్కడైతే వెనుకబాటుతనం ఉంటుందో దానిని ఐడెంటిఫై చేసి పూర్తిగా రూపుమాపవలసిన అవసరం మనలో ప్రతి ఒక్కరికీ ఉంది. ఆ కార్యక్రమం పెద్ద ఎత్తున చేయాలనే ప్రయత్నం చేస్తున్నాము. ఈ 5 సంవత్సరాలలో మేము చేస్తున్న ప్రయత్నాలలో ఏమైనా లోపాలు ఉంటే ప్రతిపక్షం తప్పకుండా చెప్పాలని కోరుతున్నాను. ఏదైనా

చేస్తున్న కార్యక్రమం మరింత బాగా చేయగలిగిన పరిస్థితి ఉంటే వాటి గురించి చెప్పమని కోరుతున్నాను. తెలుగు అన్నది ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అంటారు. శ్రీకృష్ణదేవరాయలు తెలుగువాడు కాదు. తెలుగునేల ఏలాడు. ఆయన స్వంత భాష తుళు. ఆయన రచించిన మహా ప్రబంధం ఆముక్తమాల్యదను తెలుగులో రచించాడు. దాని కథావస్తువు మాత్రం తమిళ ప్రాంతానికి చెందినది. ఆయన ప్రబంధం మొదలు పెట్టడానికి ముందు సింహాచలం దర్శించి చిరస్మరణీయమైన పద్యం చెప్పాడు.

*"తెలుగదేలయన్న దేశంబు తెలుగు,*
*ఏను తెలుగు వల్లభుండ, తెలుగుగండ,*
*ఎల్ల నృపులు బొగడ ఎరుగవే బాసాడి*
*దేశ భాషలందు తెలుగు లెస్స"*

తెలుగు వారు విడిపోక ముందు కాకతీయుల కాలంలో యావదాంధ్ర దేశానికి ఓరుగల్లు రాజధాని. గోల్కొండ ప్రభువుల కాలంలో సమస్త ఆంధ్ర దేశానికి భాగ్యనగరం చాలా రోజులు రాజధాని. 1686 లో తెలుగు వారికి గడ్డురోజులు దాపురించి చెట్టుకు ఒకరు పుట్టకు ఒకరు చెల్లా చెదురుగా అయ్యేటువంటి పరిస్థితి వచ్చింది. మళ్లీ త్యాగాలు చేసి మన పెద్దలు మళ్లీ మన రాష్ట్రాన్ని ఒకటి గా తీసుకువచ్చారు. అటువంటి త్యాగాలు చేసిన మన పెద్దలకు ఇవ్వాళ మనం శ్రద్ధాంజలి ఘటిద్దాము. వేలూరు శివరామశాస్త్రి గారు ఒక పద్యాన్ని రాశారు. ఆయన పద్యాన్ని మీకు మనివి చేసి ముగిస్తాను.

*"ఏరు తెలుంగు నాట వెలయించిరో*
*ఎవ్వరు దాని ఎల్లలను దూరముగా సుదూరముగా తోడ్కొని పోయిరో*
*ఎవరికవ్వారుగా పోరాడి నిలబడి ప్రాణము, రక్తము ధారవోసిరో*
*వారి పదాల ముందు తలవాల్చి పోదము ముందుముందుకున్"*

మీ అందరికీ రాష్ట్ర స్వర్ణోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– స్పీకర్ సర్.

MR. SPEAKER; I will come back to you.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– నేను ఎవరినీ విమర్శించడం లేదు. ఒక్క నిముషం ఇవ్వండి.

MR. SPEAKER; Anything to add.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– క్లారిఫికేషన్ సర్. తమరు ఆ రోజు సమావేశం పెట్టి ఈరోజు ఏదైతే అజెండా తీసుకుని స్వర్ణోత్సవాల సందర్భంగా మన యొక్క అసెంబ్లీకి సంబంధించి, రాష్ట్రానికి సంబంధించి గత 50 సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి కాని భవిష్యత్తులో ఏ రకంగా జరగాలన్న దానిపైన చర్చ చేద్దాము అనుకున్నాము. ముఖ్యమంత్రి గారు రాష్ట్రాభివృద్ధిపైన చెప్పారు. మళ్లీ ఇటు నుంచి విమర్శలు వచ్చి అభివృద్ధి జరగలేదని చెబితే మొత్తం దాని అనుకున్న లక్ష్యం తప్పు దారి పడుతుంది అన్న విషయం మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– రాజేశ్వర రావు గారు ఫస్ట్ నుంచి అంటే 1956 నుంచి ఉన్నారు. మళ్లీ ఇప్పుడు ఉన్నారు.

***(సభలో అభినందన పూర్వకంగా చప్పట్లు)***

శ్రీ సి.హెచ్. రాజేశ్వర రావు (సిరిసిల్ల):- Thank you Sir. చాలా మంచి సందర్భంలో ఆంధ్ర ప్రదేశ్ అవతరణ 50 సంవత్సరాల సందర్భంగా మన శాసన సభ మనం సాధించుకున్న ప్రగతిని తిరిగి చూసుకోవడానికి చక్కని అవకాశం కల్పించినందుకు అభినందిస్తున్నాను. ఆంధ్ర ప్రదేశము ఎన్నో సంవత్సరముల తరువాత సుదీర్ఘంగా 300 సంవత్సరాలు విడిపోయిన తరువాత మళ్లీ ఒకటి కావడం అసలు దీని చరిత్ర వందలు కాదు వేల సంవత్సరాలు ఉన్న విషయాన్ని ముఖ్యమంత్రి గారు సరిగానే చెప్పారు. పరాయి విదేశీ పాలన కొంత నైజాము నవాబులు రాయలసీమ అని కాదు రాయలసీమ తరువాత మొదలు సర్కారు జిల్లాలను అమ్ముకున్నారు ఇంగ్లీషు వారికి రుణపడి. అది అయిన తరువాత 50 సంవత్సరాల తరువాత కట్టమండలం రాయలసీమ ఇచ్చుకున్నారు అప్పులు తీర్చుకోవడానికి. ఆవిధంగా తమ జాగీర్లుగా స్వంత ఆస్థిగా ఈ ప్రాంతాన్ని చీల్చిచెండాడి ఈ ప్రజాస్వామ్యాన్ని లేక ఈ ప్రజా చరిత్రను ఈ సంస్కృతిని సంప్రదాయాన్ని నమ్ముకున్న ప్రజలను విడదీసి ఆ విధంగా స్వార్థాలు పూర్తిచేసుకున్నటువంటి పరాయి దేశస్థులు కానీ, స్వంత దేశంలో ఉన్న భూస్వాములు లేక రాజరికాన్ని నడిపించిన రాజులు, మహరాజులు చేసిన దౌష్ట్యం వల్ల మన జాతీయత, జాతి ఐక్యత దెబ్బ తిన్న విషయాన్ని మనం ఒకసారి గమనించవలసిన అవసరం ఉంది.

సా.4.50

ముఖ్యమంత్రి గారు సరిగా చెప్పారు అధ్యక్షా. ఇంత కాలం తరువాత విడిపోయి వేర్పాటై అనేకానేక మంది మహామహులు చేసిన త్యాగాలూ...... నేను ఆ వివరాలకు పోను. నేను సంపూర్ణంగా వారి అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను. 1913లో ఆంధ్ర మహా సభ అని ఆంధ్ర ప్రాంతంలో తెలుగువారు ఐక్యత కొరకు, 1930లో తెలంగాణా ప్రాంతంలో ప్రప్రథమంగా ఆంధ్ర మహా సభ జరుపుకొని తెలుగువారంతా ఒకటి కావాలని, క్రమక్రమంగా ఈ పోరాటాన్ని ముందుకు తీసుకుపోయి 1956లో ఇదే రోజున మనమంతా ఐకమత్యం కావడం నిజంగా ఇదంతా సింహావలోకనం చేసుకుంటే ఎన్ని ఇబ్బందులు, కష్టాలు పడ్డారో, ఎన్ని బాధలు అనుభవించారో తెలుగువారు అనేది స్పష్టంగా అర్థమౌతుంది. వాటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని మన ఐక్యత, మన సమైక్యత ఎంతో తెలుగుతనాన్ని, దానితో పాటు తెలుగు భాషనే కాదు తెలుగు ప్రజల హృదయాంతరాలలో అనేకానేక వేల సంవత్సరాల నుంచి జీర్ణించుకుపోయిన సాంస్కృతిక విలువలను మళ్లీ పునరుజ్జీవింప చేసి, పైకి తీసుకొచ్చి తెలుగు ప్రజలకే కాదు యావద్భారతానికే కాదు ప్రపంచాని కే సేవలు అందించగలిగిన సామర్థ్యాన్ని, తెలుగుతనాన్ని, తెలుగు వాళ్లను సృష్టించుకోవాలి.....అభివృద్ధి చేసుకోవాలని శపథం పూనవలసిన అవసరమున్నదని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత చాలా మంది..... మహాత్మా గాంధీగారితో పాటు, జవహర్‌లాల్ నెహ్రూగారితో పాటు అనేకమంది మహా నాయకులు స్వతంత్ర భారతం అంటే ఏమిటి? పరాయి పాలన తొలగించుకోవడమేనా ?లేక మన దేశంలో వున్నటువంటి రాజుల, మహరాజుల పాలన తొలగించుకోవడమా, ప్రజాస్వామ్యమంటే ఏమిటి, ప్రజలంటే ఏమిటి, అనే విషయాలపైన చాలా మంది చెప్పారు. మనమంతా చదువుకున్నాము. చర్చించుకున్నాము. కాబట్టి మళ్లీ దానిని వివరంగా చెప్పడం సందర్భం కాదు. అవసరం కూడా లేదు. ప్రజాస్వామ్యాన్ని సాధించుకున్నాము. రాజకీయ ప్రజాస్వామ్యాన్నీ సాధించుకున్నాము. 1950లో రాజ్యాంగాన్ని ప్రారంభం చేసుకొని రాజ్యాంగం యొక్క భూమికలోనే, ఉపోద్ఘాతంలోనే మేము, మనము ''ఎవరూ రాజులు లేరు, చక్రవర్తులు లేరు, మేమే ప్రజలం, ఈ సర్వం సహా అధికారాన్ని హస్తగతం చేసుకొని ఈరాజ్యాన్ని ఈ దిశలోపరిపాలిస్తామని దిశ, దశలను లక్ష్యాలను కూడా నిర్దేశించుకున్న విషయాన్ని ఈ సందర్భంగా మనం గుర్తుంచుకోవాలి. ఫండమెంటల్ రైట్స్, తరువాత డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్ అనే వివరాలు కూడా పెట్టుకున్నాము. మన భరత జాతి అనేకానేక చారిత్రికపొరపాట్ల వలన, కారణాల వలన, తప్పిదాల వలన మంచికి వుద్దేశించిన వర్గీకరణ ఒక దుర్మార్గానికి, దురభిప్రాయానికి దారితీసేవిధంగా ప్రజలను చీల్చడానికి ఏ విధంగా దారి తీసిందో ఆ కథ చెప్పనక్కర లేదు. ఆ విధంగా ప్రపంచంలో ఎక్కడా లేని కులవ్యవస్థ మన దేశంలో పోగు చేసుకొని మన ప్రజల ఐక్యతను దెబ్బ తీసిన విషయాన్ని ఇవాల్టికి, ఇప్పటికీ, ఈ క్షణానికీ అనుభవిస్తూనే వున్నాము. బాధపడుతూనే వున్నాము. వాటిని తొలగించిడానికి ప్రయత్నాలు చేస్తూనే వున్నాము. అలాంటి సంఘాన్ని, ఆ విధంగా ముక్కలు చెక్కలుగా అయిపోయినటువంటి మానసిక తత్వాలను కూడా చెడగొట్టిన, చెదర గొట్టిన ఈ సాంఘిక వ్యవస్థను తిరిగి పరిశుభ్రం చేసి ,

సమైక్యం చేసి ఒకే త్రాటిమీద నడిచే భావనతో దేశ పునర్నిర్మాణానికి అంకితమయ్యే ప్రయత్నం చేయడం కోసం మనం ఏమి చేశాము? ఏమి సాధించుకున్నాము? 1950లో నిర్ణయించుకున్న మన రాజ్యాంగం పట్ల ఆ రాజ్యాంగంలో నిర్దేశించుకున్న వాటిని సాధించడంలో ఎంతవరకు ముందుకు పోయామో ఒకసారి సంహావలోకనం చేసుకోవలసిన సందర్భం ఇంతకంటే మించి మరొకటి లేదని మనవి చేస్తున్నాను. దేశం అభివృద్ధి కాలేదా అంటే నేను కాలేదని చెప్పడం లేదు. కావాలని చెబుతున్నాను. అభివృద్ధి అంటే అందరు ప్రజలకు కావలసిన కొన్ని పనులున్నాయి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంటాము ఇంగ్లీష్‌లో. మౌలిక సదుపాయాలు అంటే మంచినీటి సదుపాయం కావచ్చు, వ్యవసాయానికి అవసరమైన సాగునీరు కావచ్చు, రోడ్డు రవాణా కావచ్చు, వైద్యశాల కావచ్చు, బడి కావచ్చు, గుడి కావచ్చు. ఇలాంటివన్నీ నోచుకోని గ్రామాలు భారత భూమిలో, ఆంధ్ర దేశంలో చాలా వున్నాయి. అలాంటి మౌలిక సదుపాయాలు లేక అనేక గ్రామాలలోని ప్రజలు ఇబ్బందులు పడుతూ వుంటే వాటిని స్థాపించడానికి కాని, సాధించడానికి కాని మనం కృషి చెయ్యవలసిన అవసరముంది. ఆ అవసరాలను ఏనాడో గుర్తించాము మనము. కానిదురదృష్టవశాత్తూ ఆచరణలో ఇవ్వాల్టికి, ఈ రోజుకు, 10 పంచవర్ష ప్రణాళిక దాటి 11వ పంచవర్ష ప్రణాళికలోకి అడుగుపెట్టినప్పటికీ యావద్భారత దేశంలో ఇంకా మౌలిక సదుపాయాల సాధన కొరకే చర్చిస్తున్నాము. నన్నడిగితే మన తోటి దేశాలు సాధించిన ప్రగతి, వారు సాధించిన వేగాన్ని పరిశీలిస్తే 50 సంవత్సరాలు అక్కర లేదు . మహా అయితే 20, 25 సంవత్సరాలలో మౌలిక సదుపాయాలు సంపూర్ణంగా సాధించుకోగలిగే శ్రమ శక్తి మన కు వున్నది. అందుకవసరమైన నిగూఢమైన శ్రమ శక్తి మన దేశ ప్రజలకు వున్నది. ఖనిజ సంపద వున్నది. సృష్టించే శక్తి వున్నది. దేశ, విదేశాలతో వ్యాపారం చేసి ధనాన్ని సమకూర్చుకోగలిగే శక్తి వున్నది. ఇన్ని వున్న భారత దేశంలో లేక ఆంధ్ర దేశంలో మనం ఇప్పటికి కూడా మౌలిక సదుపాయాలు సమకూర్చుకోవడమే మన ప్రధాన కర్తవ్యంగా పదవ పంచవర్ష ప్రణాళికలోనే కాదు 11వ పంచవర్ష ప్రణాళికలో కూడా ఇంకా సాధించుకోవలసి వుందని ఇప్పుడే నా కంటే ముందు మాట్లాడిన గౌరవనీయులు, సమర్థవంతమైన ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు ఈ రోజు ఇందిరమ్మ అనే పదాన్ని వివరిస్తుంటే ఇందిరమ్మను ఇంకా గ్రామగ్రామాన చూడవలసివున్నదనిపిస్తున్నది. ఇందిరమ్మ పేరుతో పరిపాలన జరిగింది. జరుగుతూ వుంది. కాని ఇప్పటికి కూడా ఇందిరమ్మ అని వారు చెప్పే సిద్ధాంతం వుందే, అది గ్రామాల యొక్క సమగ్ర అభివృద్ధికి ఏ విధమైన లోటు లేకుండా కనీసలోటు కూడా లేకుండా..... చేస్తే చాలు. బ్రహ్మాండమైన సంపద లేకపోవచ్చు కాని సంపూర్ణమైన సౌకర్యాలు వుండగలిగే పరిస్థితిని సృష్టించుకోవడానికి ఈ నాలుగు సంవత్సరాలలో మొదటి సంవత్సరం, వన్ థర్డ్, రెండో సంవత్సరం మరో వన్ థర్డ్, ఆ తరువాత సంవత్సరం ఇంకొక వన్ థర్డ్ చొప్పున తీసుకొని రేపు వచ్చే నాలుగు సంవత్సరాలలో ఇందిరమ్మ అన్ని గ్రామాలలో ఇందిరమ్మ వస్తుంది. వస్తే అదృష్టమే అనుకుంటాను. రాకుంటే దురదృష్టం. దురదృష్టం ఎందుకంటే ఇందిరమ్మ రాలేదని. నెహ్రూ గారు ఇందిరమ్మ తండ్రి. వారు సమ సమాజం కోసం కలలు కన్నవారు. ఈ దేశంలో ఈ రాష్ట్రంలో అన్ని సమస్యలు పరిష్కరించుకోవాలని, మౌలిక సౌకర్యాలు కల్పించుకోవాలని అనుకున్నారు. అందులో వెనకబడిపోవడానికి కారణాలేమిటో ఒకసారి సింహావలోకనం చేసుకొమ్మని చెబుతున్నాను. నా దగ్గర చాలా లెక్కలున్నాయి. నేను అవన్ని చెప్పి విసిగించదలచుకోలేదు. వివరించవలసిన సందర్భం కూడా కాదు. ఇదే జాతీయవ్యాప్తంగా వస్తున్నది. రాష్ట్రంలో కూడా వస్తున్నది. మొదటి పంచవర్ష ప్రణాళికలో మన ఆంధ్రప్రదేశ్‌లో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ గురించి చెబుతున్నాను, రెవిన్యూ ఎక్స్‌పెండిచర్ గురించి కాదు ఉద్యోగుల జీతభత్యాల గురించి కాదు. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ అధ్యక్షా, ఫస్ట్ ఫైవ్ ఇయర్ ప్లాన్ బడ్జెట్‌లో 96 కోట్లు మాత్రమే అంటే 96 కోట్ల 78 లక్షల రూపాయలు. రెండవ పంచవర్ష ప్రణాళికలో రు. 188 కోట్ల 60 లక్షలు, మూడవ పంచవర్ష ప్రణాళికలో రు. 352 కోట్లు. తరువాత అది ఏడవ పంచవర్ష ప్రణాళికలో రు.5, 978 కోట్లు అయింది . ఆ తరువాత ఈ రోజు చూస్తే ఈ చివరి పంచవర్ష ప్రణాళికలో అంటే పదవ పంచవర్ష ప్రణాళిక కాలం నాటికి చేరుకున్న దశలో దాదాపు రు. 50 వేల కోట్లకు చేరుకున్నాము. 96 కోట్ల నుండి 50 వేల కోట్లకు మన క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ చేరుకుందంటే, ఆ మేరకు వస్తూత్పత్తి పెరిగిందంటే అది అభివృద్ధి కాదా అంటే మన క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పెరిగింది. ఆ మేరకు వస్తూత్పత్తి పెరిగింది. సంతోషమే. కాని ఎంత కాలంలో పెరిగింది? ఏ మేరకు వుత్పత్తి సాధనాలను పెంచాము? దాని ద్వారా వచ్చిన వుత్పత్తి లో ఎంత పొదుపు చేసి మిగిలించుకున్నాము? అప్పుల మీద ఆధారపడకుండా మన సొంత కాళ్ల మీద నిలబడి స్వావలంబనతో మన దేశం కాని, మన రాష్ట్రం కాని ముందుకు పోయి

సరికొత్త ఫుత్పత్తి సాధనాలతో అన్ని రంగాలలో, ముఖ్యంగా వాణిజ్య, వ్యాపారం , పరిశ్రమలు మరియు వ్యవసాయం అనే ఈ మూడు ప్రధాన రంగాలలో ఏ మేరకు అభివృద్ధి సాధించాము?

సా 5.00

ఈ మూడు ప్రధాన ఉత్పత్తి రంగాలలో ఎంత వేగంగా ముందుకు పోయామన్నది చూడవలసి వుంది. ఆంధ్రప్రదేశ్ విషయం చూస్తే, గౌరవ ముఖ్యమంత్రిగారు చక్కగా చెప్పారు. రెవ్యూ చేసుకోవలసిన అవసరం, ఆత్మ విమర్శ చేసుకోవలసిన అవసరం, ఆత్మ పరిశోధన చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. నేను నా పార్టీ తరపునే కాదు, వ్యక్తిగతంగా నా జీవితం మీకందరికీ తెలుసు , ఆత్మ విమర్శ పైన సంపూర్ణమైన విశ్వాసం ఉన్న వాణ్ణి . ఇన్ని సంవత్సరాల తర్వాత అయిదు, నాలుగు, మూడు శాతం నుంచి జాతీయ సగటు ఉత్పత్తి నిన్నటి వరకు అంటే ఎనిమిదవ పంచవర్ష ప్రణాళిక పూర్తయ్యేవరకు కూడా ఐదు శాతం మించ లేదు. తొమ్మిదవ పంచవర్ష ప్రణాళిక పూర్తయిన తర్వాత ఇటీవల 1991 నుంచి ఎకనామిక్ రీఫార్మ్స్ సబ్జెక్టును తీసుకుని ప్రధాన మంత్రిగా పనిచేసిన కీర్తిశేషులు పి.వి. నరసింహారావుగారి కాలంలో, ఆర్థిక సంస్కరణల విభాగాన్ని ప్రారంభించిన తర్వాత, మొట్ట మొదటిసారి మన సొంత డబ్బులు, మన దేశంలో ఉన్న పెట్టుబడిదారులు సంపాదించిన డబ్బును ఉపయోగించడం లేదు. అది చీకటి బజారులోకి వెళుతోంది. ప్రతి విషయాన్ని ప్రభుత్వ రంగంలో పెట్టాలని అనుకున్నాం . పబ్లిక్ సెక్టారన్నది తప్పనిసరని, పబ్లిక్ సెక్టారు ద్వారా మాత్రమే అభివృద్ధి జరుగుతుందని, ప్రైవేటు సెక్టారంటే దోపిడీ తప్ప మరొకటి కాదనే దురభిప్రాయాలు మనకు కలిగాయి, చారిత్రాత్మకంగా కొన్ని సందేహాలు, అనుమానాలు వచ్చాయి, వాటిని మనం నమ్మాం . అందుకే ఎనిమిది శాతం అభివృద్ధి జరగవలసింది ఇరభై ఏళ్ల క్రిందటనే . ఈరోజు 6.5 శాతానికి వచ్చామన్నారు, ఏడు శాతానికి చేరుకోబోతున్నామని ప్రధానమంత్రి గారు చెబుతున్నారు, ఏడు నుంచి తొమ్మిది శాతం సాధించడం పెద్ద కష్టమేమీ కాదని అంటున్నారు. నేనంటున్నాను, ఇప్పటికే చాలా ఆలస్యమైందని. ఎన్నో బస్సులు మిస్సయ్యాం . మనకంటే చాలా ముందు అంటే విప్లవం సాధించిన 1949 తర్వాత చైనాలో వాళ్లు 1978లో రీఫార్మ్స్ ప్రారంభించి ఈరోజు వాళ్లు పది శాతం రేట్ ఆఫ్ గ్రోత్‌కు వచ్చారు. మౌలిక సదుపాయాలు అన్ని రాష్ట్రాలలో కల్పించారు, ప్రజలందరికీ అన్ని సౌకర్యాలు కల్పించారు. పేదరికాన్ని తొలగించేశారు. ఈరోజు ఉత్పతి సాధనాలు ఎందుకు పెంచాలి, ఎవరితో పోటీ పడాలి, ఎవరికి ఎగుమతి చేయాలనే ప్రశ్నలతో సతమతమవుతున్నారు . కాని మన రాష్ట్రంలో చాలా వెనుకబడి ఉన్నాం . చాలా ముందుకు వెళుతున్నామని చెప్పారు, దాంట్లో సందేహం లేదు. సగటు కేపిటల్ ఎక్స్‌పెండిచర్ వెయ్యి కోట్ల రూపాయలకు పోయిందంటే అది అభివృద్ధి కాదని చెప్పడం లేదు, కాని సాధించిందేమిటి? నిజ జీవితంలో గ్రామీణ ప్రజలు, గ్రామీణ మహిళల జీవన ప్రమాణాలు ఎలా ఉన్నాయో చూశారా? గ్రామీణ మహిళలకు పావలా వడ్డీకి రుణాలు ఇప్పించే సదుపాయం అక్కర్లేదు. ఎప్పుడో, ఎన్నడో వారు తమ సొంత కాళ్లమీద నిలబడి గ్రామీణ వ్యవస్థలో ప్రధానమైన ఆర్థిక, రాజకీయ, సాంఘిక పాత్ర పోషించవలసిన మహిళలు ఈనాడు పావలా వడ్డీకి వేచి చూస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోమని కోరుతున్నాను. ఈ దయనీయమైన పరిస్థితులకు కారణం మనం అనుసరించిన ఆర్థిక విధానాలలోని లోపం , రాజ్యాంగాన్ని గౌరవించకపోవడం, సృష్టించిన సంపదను పంపిణీ చేసే బాధ్యతను సరిగా నిర్వర్తించకపోవడం . అధ్యక్షా, మీకు తెలియంది కాదు, సంపదను సృష్టిస్తాం, అన్ని దేశాలు సంపదను సృష్టిస్తాయి. సంపదను సృష్టించిన తర్వాత దాన్ని పంపకం చేయడం ముఖ్యం . సంపదన్నది వ్యవసాయం ద్వారా వస్తుంది, పరిశ్రమల ద్వారా వస్తుంది, అదే విధంగా సర్వీసుల ద్వారా వస్తుంది. దీన్ని పునఃపంపకం చేయడంలో, ఏ వర్గానికి ఎంత పంపకం చేస్తున్నామనే దృష్టి మనకుందా? మనకుండిందా? దాన్ని కాలప్రాప్తజ్ఞతకు వదలిపెట్టాం . రాజకీయ వ్యవస్థలోని ప్రభుత్వాలు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు ప్రణాళికాబద్ధంగా జాతీయ సంపదను అన్ని వర్గాల ప్రజలకు పంపకం చేసే బాధ్యతను పూర్తిగా విస్మరించడమే దీనికి ప్రధాన కారణం . దాని వల్లే అధ్యక్షా, మీకు తెలియంది కాదు, కనీస వేతనాల మీద బతుకుతున్న వారు వాటిని పొందలేకపోతున్నారు. ఈనాటి వరకు కూడా నూటికి 70 శాతం మంది ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలను పొందలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఇది నిజం కాదా? నిజం కాదని చెప్పగలుగుతారా సాంఘిక శాఖా మంత్రిగారు? ఈరోజు సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో పోషకాహారం పొందవలసిన పిల్లలు, అన్ని విధాలా బాగా ఎదగవలసిన పిల్లలు, భావి భారత పౌరులుగా తీర్చదిద్దబడవలసిన పిల్లలు సరైన సదుపాయాలకు నోచుకోలేకపోతున్నారు. ఈ

ప్రభుత్వం, ఆ ప్రభుత్వమని రాజకీయ విమర్శ చేయడం కానేకాదు, మనమంతా ఒకటే పొరపాటు చేస్తున్నాం . నిన్నటి వరకు వాడికి రోజుకు మీరిచ్చేది రూ.7లు మాత్రమే, టిఫిన్, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం అన్నింటికీ కలిపి రూ. 7లు ఇచ్చారు. నిన్నటి రోజున మా నియోజక వర్గానికి వెళ్లి అడిగితే అది చాలా పెరిగింది, ఏడు నుంచి తొమ్మిది రూపాయలకు పెరిగిందని చెప్పారు, 20 శాతం పెంచబోతున్నామని చెప్పారు. ఈ పరిస్థితికి కారణమేమిటి? జాతీయ సంపదను సృష్టించడం కాదు, సృష్టించిన సంపదను తప్పనిసరిగా అందరికీ పంచాలి. కాని 80 శాతం మంది ఆ సంపదను సృష్టిస్తే అది 20 శాతం మంది జేబుల్లోకి వెళుతోంది. అది వాణిజ్య వ్యాపారం కావచ్చు, పన్నుల ఎగవేత కావచ్చు, చీకటి బజారు వ్యాపారం కావచ్చు, మరొకటి కావచ్చు . కాని శ్రమ జీవులు, రైతుకూలీలు, రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధరల రూపంలో రావలసిన మొత్తం రాక, వారి బిడ్డలు చదువు రూపంలో బాగు పడవలసిన అవసరాలను తీర్చుకోలేకపోతున్నారు. ఈ ధనంతో కేవలం పదిహేను, ఇరభై శాతం మంది బాగుపడిపోయి అత్యధికులు, శ్రమజీవులు, సంపద సృష్టికర్తలు, కర్మవీరులు నష్టపోతున్నారు. ఈవిధంగా చేయమని రాజ్యాంగం చెప్పిందా? ఈరోజు మనం ఆత్మవిమర్శ చేసుకోకూడదా? ఎంత చేసుకున్నా తక్కువే. ఎన్నో సమస్యలున్నాయి పరిష్కారం చేయడానికి, దానికి పూనుకోవాలి . ఈరోజు దేశంలో చాలా గందరగోళం, అశాంతి ఉంది. అశాంతి, హింస పనికి రాదు. హింస ద్వారా అభివృద్ధి సాధ్యం కాదు, అందులో ఏమాత్రం సందేహం లేదు. కాని ఇది ఆర్థిక, సామాజిక సమస్య కాదా? ఆర్థికంగా, సామాజికంగా ప్రజలు మారితే ఈనాడు హింసకు ఆస్కారం ఉండేది కాదు కదా ! సోషియల్ కేపిటల్ వృద్ధి అయ్యేది. ఇప్పుడు పోలీసులు, తీవ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ జరిగితే ప్రజల పాత్ర ప్రేక్షక పాత్ర కాదా అని హోం మంత్రిగారిని అడుగుతున్నాను. ప్రేక్షక పాత్ర మాత్రమే . మా ఊరిలో దొంగలు పడ్డారు, మా ఊరిలో ఖూనీలు చేశారు, మా ఊరిలో దోపిడీ చేశారు, దుర్మార్గులను హతమారుస్తామని చెప్పి వెనుకటికి ఎక్కడివాళ్లక్కడ బయలుదేరే వాళ్లే, ఇప్పుడు బయలుదేరుతున్నారా? ఏదో భయం వల్ల ఆగిపోతున్నారని అంటారు వాళ్లు . భయం కాదు, తటస్థ వైఖరిలో ఉన్నారు. ఏదో ప్రభుత్వంతో, పోలీసులతో తీవ్రవాదులు పోరాటం చేస్తున్నారు, మనకెందుకులే అనే పద్ధతిలో ఉన్నారు. సోషియల్ కేపిటల్ వృద్ధి చేయడం లేదు. దీనికి కావలసింది పెట్టుబడి కాదు . ఇందిరమ్మ గ్రామాన్ని తయారుచేయడానికి ముఖ్యమంత్రిగారు తలచుకుంటే గ్రామానికి రూ. 10 లక్షలు కాదు రూ. 20 లక్షలు కూడా ఇవ్వవచ్చు . కాని రూ. 20 లక్షల కంటే మించి రూ. 20కోట్ల విలువ గల గ్రామీణ ప్రజల చైతన్యంలో సంతృప్తి . గ్రామీణ ప్రజలు, మహిళలు, యువతీ యువకులందరూ కూడా తమ పరిపాలన పట్ల, తమ గ్రామం పట్ల, తమ శాంతిభద్రత పట్ల తమకు కూడా బాధ్యత ఉందనే భావన లోపించినంత కాలం, రూరల్ కేపిటల్, సోషియల్ కేపిటల్ లేనంత కాలం ఇది పరాయి పాలనేనని భావిస్తారు, మా పరిపాలన, మా జాతి అనే భావన ప్రజల్లో రాలేదు, రావడానికి ఆస్కారం లేదని బాధపడుతూ చెబుతున్నాను. ఎక్కడుంది లోపం? మీరు ఇందిరమ్మ పేరు కాదు, రాజీవ్‌గాంధీ పేరు గాని, ఇంకొకాయన పేరు గాని ఎన్ని పేర్లతో ఎన్ని లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా సోషియల్ కేపిటల్ తయారుచేయడం ఈ విధానాల వల్ల కాదు. నలభై ఏళ్ల నుంచి చూస్తున్నాను అధ్యక్షా, ఈ శాసనసభలో 1952లో అడుగుపెట్టాను, 1952 నుంచి 1957 వరకు కూడా క్వశ్చన్స్ వేయడంలో, చర్చించడంలో శాసనసభ్యులకు సహకరించే బాధ్యత నిర్వహించాను. సరిగ్గా యాభై ఏళ్లు ఈ శాసనసభ ప్రాంగణంలో బ్రతికిన జంతువులాగో, మనిషిలాగానో ఉన్నాను.

సా.5.10

నా అనుభవం మరొకసారి మీముందు పెడుతున్నాను, అర్పణ చేస్తున్నాను. దయచేసి గుర్తించండి సోదరులంతా. మనమంతా గాడి తప్పాము. రాజకీయం అంటే ప్రజల సేవ కాదని అనుకుంటున్నాము. ఇంతకుముందే గౌరవ ముఖ్యమంత్రి మాట్లాడుతూ మొదటి రెండు, మూడు తరాల ప్రజా ప్రతినిధులను గురించి మాట్లాడారు. మొదటి రెండు మూడు తరాలలో సభలో ఎవరు పాల్గొన్నారంటే త్యాగధనులు పాల్గొన్నారు. రాజకీయ నాయకుల వయో పరిమితి గురించి కొందరు చెప్పారు. వయసు తగ్గితే నాకూ సంతోషమే. నాలాంటి వారు యిక్కడ ఎంతోకాలం వుండాలని కోరుకోవడం తప్పు. యువతరం రావాలి. యువకులంటే కేవలం వేడి రక్తం వుంటే లాభం లేదు. వారి బుద్ధి, జ్ఞానం కూడా వేడిగా , వాడిగా వుండాలి. జాతి పట్ల, దేశం పట్ల సంపూర్ణ అభిమానం వుండాలి. వారికి జాతి సమస్యల పట్ల చక్కటి అవగాహన వుండి సర్వంసహా త్యాగం చేసి పరిష్కరించే సత్తా,

కృత నిశ్చయం వుండాలి. అధ్యక్షా, గత 20, 30, 40 ఏళ్ల క్రితం పరిస్థితులు చూస్తూ వుంటే, 1975, 76 తరువాత సర్వంసహా పతనావస్థ ప్రారంభం అయింది. లంచాలు, యివ్వడం, తీసుకోవడం కాదు. లంచగొండితనం బాగా ప్రబలింది. లంచాలు ఎందుకు తీసుకున్నారనేది పత్రికల్లో టివిల్లో చూస్తున్నాము. అది తప్పు, ఘోరం అనుకుంటున్నాము. అధ్యక్షా, దీనికి సంబంధించి లెక్కలు చెప్పమంటే చెబుతాను. ప్రపంచ బ్యాంక్ మన దేశానికి సంబంధించి జాతీయ స్థాయిలో లంచం ద్వారా పోగొట్టుకుంటున్న జాతి సంపదను గురించి లెక్కలు వేసింది. భారతదేశంలో కనీసం రు. 45 వేల కోట్లు లంచాల క్రింద పోతున్నట్లుగా చెప్పడం జరిగింది. అంటే యిదంతా లెక్క లేకుండా సేల్స్ ట్యాక్స్ కట్టకుండా, యిన్‌కంట్యాక్స్ కట్టకుండా , తమ వాళ్లను శాసనసభలో, పార్లమెంట్‌లో పెట్టి, మంత్రివర్గంలో పెట్టి, లెక్కలు గల్లంతు చేసి , మోసాలు చేసి , తలక్రిందులు చేసి చేయడం వల్ల సంవత్సరానికి రు. 2.50 లక్షల కోట్లు, 3 లక్షల కోట్లు ప్రజలకు చెందవలసిన డబ్బు, ప్రజలు సృష్టించిన డబ్బు, ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేయవలసిన డబ్బు , రాజ్యాంగ ఆదేశిక సూత్రాలను అమలు జరపడానికి నిర్ణయించిన డబ్బు కొంతమంది చేతుల్లోకి పోతూ వుంది. నేను విప్లవకారుడిగా మాట్లాడడం లేదు. ఈ దుర్మార్గాలను అరికట్టకపోతే, ముకుతాడు వేయకపోతే, ఆ డబ్బును మళ్లించకపోతే , రాష్ట్రాభివృద్ధి, దేశాభివృద్ధి సాధించడం దుర్లభం, దుస్సాధ్యం అవుతుంది. ఇదంతా మనం చేసుకోవలసిన ఆత్మవిమర్శ.

మన చర్చల సరళి చూశాను. ఒక్కొక్కసారి కన్నీరు పెట్టుకొని బయటకు వెళ్లిపోయాను ఏమీ చేయలేక, ఏమీ చేతకాక. ప్రతి విషయం పైన మనకు ఏకాభిప్రాయం వుండకూడదా? శాసనసభలో వున్న అధికార పక్షం, ప్రతిపక్షం, మిత్రపక్షాలు – పార్టీలకు ఏ పేర్లు పెట్టినా – వీరందరి గమ్యం, అందరి ఆలోచన రాజ్యాంగ స్ఫూర్తిని సాధించడం, మానవ సేవ చేయడం , ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని పైకి తీసుకురావడం . మనం కలిసి మాట్లాడుకునే సమయం అత్యధికంగా వుండాలి. మనం ఖర్చు చేసే సమయంలో 70, 75 శాతం మన నాయకులు కలిసి కూర్చొని, చర్చించి , ఏకాభిప్రాయానికి వచ్చి, దాన్ని అమలు జరిపే నిశ్చయంతో వుండే విధంగా వుండాలి. 25 నుండి 30 శాతం వరకు సమయం అప్పుడప్పుడు వృధా అవుతూ వుంటుంది. కానీ ప్రస్తుతం తద్విరుద్ధంగా జరుగుతూ వుంది. 75 నుండి 80 శాతం వరకూ, మరికొన్ని సమయాల్లో 90 శాతం సమయం ఆరోపణలు, ప్రత్యారోపణల ద్వారా వృధా అవుతోంది. ఎంత మృదువుగా మాట్లాడినా, లేక ఎంత కఠినంగా మాట్లాడినా , మొరటుగా మాట్లాడినా , పరస్పర అభిమానం, అవగాహన ,ప్రజల పట్ల మనకుండే అంకిత భావం , రాజ్యాంగం పట్ల వుండవలసిన అంకిత భావం, సామాజికాభివృద్ధి పట్ల మన కర్తవ్యం మనలను అడుగడుగునా ప్రోత్సహిస్తుందా, లేదా? ఈనాడు అధికారం రాగానే , ఆ అధికారాన్ని నిన్ను నష్టపరచిన వారిపై పగ సాధించడానికి, కక్షలు కార్పణ్యాలు, సంకుచిత స్వార్థం పెంచుకోవడానికి ఉపయోగించడం శోచనీయం . దేశ ప్రజలు, రాష్ట్ర ప్రజల బాగుకోసం అధికారాన్ని ఉపయోగించడం లేదు. అధ్యక్షా, తమ లాంటి యువకుల అధ్యక్షతన దేశంలో, రాష్ట్రంలో కాన్సెన్సస్ తెప్పించండి. ఏకాభిప్రాయాన్ని సాధించండి. మీరు ప్రయత్నం చేస్తే మాబోటి వారము త్యాగం చేయడానికి సిద్ధంగా వున్నాము. ఇక్కడ ప్రతి పక్షంలో కూర్చున్నామా లేక అక్కడ అధికార పక్షంలో కూర్చున్నామా అనేది పెద్ద విషయం కాదు. ముఖ్యవిషయం మనం ప్రజల హృదయాలలో వుండడం . ప్రజాస్వామ్యాన్ని ప్రజల హృదయాలలో కూర్చుండబెట్టడం, ప్రజాస్వామ్యాన్ని చక్కగా తీర్చిదిద్దడం ముఖ్యం . ప్రజలు అభివృద్ధి చెందేలా చూడడం, ఆత్మవిశ్వాసంతో ముందుకు పోవడం చాలా అవసరం . దాన్ని సాధించాలి. అధికారం వుంది కాబట్టి మేము ఏమయినా చేయగలం అనే ఈషణ్మాత్ర భావం మీలో వుండకూడదు. ప్రతిపక్షంగా ఏదైనా ఎదిరించగలం, ఐదేళ్ల వరకు మాకు అదే పని అనుకుంటూ తొందరపాటుతో బాధ్యత విస్మరించే పద్ధతిలో మేము వుండకూడదు. అందరిలో సమైక్య భావం కావాలి. ఏకాభిప్రాయం కావాలి. అందరం సత్యాన్ని అంగీకరించాలి. ఆ వైఖరితో ఈ సభలో కార్యక్రమాలు జరగాలి.

అధ్యక్షా, తక్షణాభివృద్ధి కొరకు ప్రాజెక్టులు కడుతున్నారు. నేను ప్రాజెక్టుల జోలికి పోను. ప్రాజెక్టులపై రు. 60 వేల కోట్లు ఖర్చు చేసి వెనుకబడిన వ్యవసాయాన్ని బాగుచేయడానికి ప్రయత్నిస్తున్నారు. చాలా సంతోషం . నేను యింతకుముందే చెప్పాను సోషల్ క్యాపిటల్ బిల్డ్ అప్ చేయడానికి హ్యూమన్ డెవలప్‌మెంట్ చాలా అవసరం . మానవులందరిని, ప్రతి కుటుంబాన్ని,

కుటుంబంలోని ప్రతి వ్యక్తిని సాధ్యమైనంత త్వరగా మెయిన్ స్ట్రీమ్‌లోకి తెచ్చే ఉపాయం చేయాలి. ప్రయారిటీస్‌ను గురించి మరలా మనవి చేస్తున్నాను. నాకున్న అనుభవాన్ని పణంగా పెట్టి చెబుతున్నాను. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో 100 మందికి 80 మంది పేదవారు వుండే వారు. ఈనాడు 100 మందికి 30 మంది పేదవారు వున్నారు. వీరు దారిద్ర్యం ఎక్కువగా వున్నవారు. అంటే అప్పటికీ యిప్పటికీ అభివృద్ధి జరగలేదా? మూర్ఖులు అంటారు జరగలేదని. ఇంగిత జ్ఞానం వున్నవారు అభివృద్ధి జరిగిందనే చెబుతారు. జరిగిన అభివృద్ధిలో ఎవరి కాలం ఎంతో పంచుకోండి. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు తొమ్మిది సంవత్సరాల కాలంలో పెద్ద ఎత్తున ప్రజాస్వామ్యంలో, ప్రజలందరిలో పెద్ద ఎత్తున మంచి మార్పు రావాలని కోరేవారు. సమర్థవంతులు పాలకులుగా వచ్చారనే భావం అప్పట్లో వచ్చింది. ఎందుకు ఈర్ష్య, అసూయ మనకు? వారు చక్కగా పరిపాలన చేశారు. వై.యస్. రాజశేఖరరెడ్డి గారు అంతకంటే బాగా చేయగలరు, చేస్తారు. ఎన్ని వేల కోట్ల రూపాయలైనా ఖర్చు చేస్తారు అనే భావం , సంతృప్తి ప్రజల్లో కలుగుతే నేను అందరి కంటే ఎక్కువ సంతోషపడతాను. ప్రయారిటీస్ ఫిక్స్ చేసేటప్పుడు అన్ని వర్గాల వారిని గమనంలోకి తీసుకోవాలి. చేతి వృత్తుల మీద ఆధారపడేవారు, చేనేత పరిశ్రమ, పవర్‌లూం, వడ్రంగం, కమ్మరి, కుమ్మరి, గీత పారిశ్రామికులు, వీరంతా కలిపి 50 శాతం కంటే తక్కువ లేరు. ఈ ప్రాజెక్టుల ద్వారా వచ్చే నీటి ప్రయోజనం వీరికి పది శాతం కూడా చేరడం లేదు. లెక్కలు చెప్పమంటే చెబుతాను.

SRI KOMIREDDI RAMULU (Metpally): What is this moral preaching ?

MR. SPEAKER : Let him complete. You will get an opportunity.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: అధ్యక్షా, ఎవరినీ విమర్శించవలసిన అవసరం నాకు లేదు. విమర్శ చేయడం నా సిద్ధాంతం కాదు. ప్రాజెక్టులను గురించి ప్రప్రథమంగా చెబుతున్నాను. దానికి ప్రాధాన్యత యిచ్చి చేద్దామనే సంకల్పం చేయడం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి చాలా పెద్ద అవసరమని నేను సంతృప్తిని వెలిబుచ్చుతూ , అదే సందర్భంలో మానవాభ్యుదయం గురించి చెప్పదలచుకున్నాను. మానవాభ్యుదయం అనే పాయింట్ ఎందుకు చెబుతున్నా నంటే , దానికి జెస్టేషన్ పీరియడ్ కొంత వుంటుంది. పోయిన సమావేశంలో నా మిత్రుడు దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ వుంటే వారికి, మంత్రిగారికి మనవి చేశాను. 60 వేల కోట్ల రూపాయలు ప్రాజెక్టులకు ఖర్చు పెడుతూవుంటే , అందులో రు. 1000 కోట్లయినా ఖర్చు పెట్టారా వెనుకబడిన తరగతుల వారికి, చేతి వృత్తుల మీద ఆధారపడిన వారికి? ఈనాడు వారందరికీ ఆదాయం వుంటేనే సంపద పెరుగుతుంది. ఈనాడు బిసి కార్పొరేషన్‌కు డబ్బు లేదు , యస్‌సి కార్పొరేషన్‌కు డబ్బు లేదు , ఎక్కడా డబ్బు లేదు అనే విమర్శ వస్తున్నది. నేను సవినయంగా మనవి చేస్తున్నాను, సమగ్రమైన అభివృద్ధి కావాలి. ప్రాంతీయ అసమానతలను గురించి చర్చిస్తున్నాము. వాటి ఫలితాలను అనుభవిస్తున్నాము. నాకు ప్రాంతీయ తత్వం లేదు. అభివృద్ధికి దోహదంగా, సువిశాలంగా వుండే రాష్ట్రం కావాలి. అందులో శ్రామికులు, శ్రమ జీవులు, కర్మవీరులు , వెనుకబడిన తరగతులుగా పిలవబడుతున్న దౌర్భాగ్యానికి వారు త్వరితగతిన అభివృద్ధి చెందడానికి , పనిముట్లు సంపాదించడానికి, యంత్రాలు పెట్టుకోవడానికి, విద్యుత్తును ఉపయోగించి ఉత్పత్తిని పెంచుకోవడానికి, ఉత్పత్తిని యిబ్బడి ముబ్బడిగా పెంచుకోవడానికి, మార్కెట్‌లో ప్రభుత్వ సహాయంతో ఉత్పత్తులను ఎగుమతి చేసి డబ్బు సంపాదిస్తూ త్వరగా బాగుపడడానికి అవకాశం వుండాలి. వారు ఏ పది శాతమో, యిరవై శాతమో కాదు, 50 శాతం వున్నారు. అదేమీ అసాధ్యం కాదు. తక్కువ డబ్బుతోనే అది సాధ్యం అవుతుంది.
సా.5.20

నేను నా దారిని గురించి చెప్పడం లేదు. గవర్నమెంట్ నిర్ణయించుకోవలసిన దారి, రాజ్యాంగం నిర్ణయించిన దారి గురించి చెబుతున్నాను. ఉత్పత్తి సాధనాలను అందరికీ యివ్వాలి. జరిగిన ఉత్పత్తి అందరికీ సమపాళ్లలో పంపిణీ కావాలి. ప్రజలలో అసమానతలు వుండకూడదని డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్ వున్నప్పుడు , వాటిని పక్కదారి పట్టించకూడదు. సహజంగా, చారిత్రకంగా వుండే ఆలోచన పెద్ద బంగ్లాలు కడదాము, ఆస్తులు సంపాదిద్దాము, వందల వేల కోట్ల రూపాయలు సంపాదిద్దాము,

అన్నీ సాధ్యమే అనుకునే తత్వంతో ప్రాజెక్టులు కడదామని అనుకుంటున్నారు. సంతోషం . ఎవరి కొరకు కడుతున్నారు? రాయలసీమకు కడుతున్నారా? వ్యక్తిగతంగా కడుతున్నారా? ఆంధ్రరాష్ట్ర సమగ్రాభివృద్ధికి కడుతున్నారా? ప్రయారిటీస్ ఫిక్స్ చేయడంలో పేదప్రజల పేదరికాన్ని తక్షణమే పరిష్కరించడానికి, దారిద్ర్య రేఖకు దిగువన వున్న వారిని పైకి తీసుకురావడానికి, ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా వారిని పైకి తేవడానికి అవసరమైన చర్యలు తీసుకుంటే తప్ప ప్రయోజనం లేదు. లేనట్లయితే సత్ఫలితాలు త్వరగా రావు. ఈ దిశలో మీ ఆలోచనలు మళ్లించాలని చెబుతున్నాను. రాజకీయంగా నిందించే వుద్దేశం నాకు లేదు. మీరు, నేను కాదు, 50 ఏళ్లుగా భారత దేశంలో ఈ పోరాటం జరుగుతోంది. మనం తప్పుతోవ పడుతున్నాము. మనకు స్వావలంబన రాలేదు. పేదరికం పైదొలగడం లేదు. అందుకొరకే చీక టి బజారు వ్యాపారం చేసేవారు, దేశ సంపద కొల్లగొట్టేవారు, వీరంతా మూడున్నర లక్షల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం దొంగిలిస్తున్నారు. నేను చెప్పిన వారందరికీ సౌకర్యాలను కల్పించడానికి లక్ష కోట్ల రూపాయలు చాలు. ఆంధ్ర రాష్ట్రంలో ఐదు సంవత్సరాల్లో రు. 10 వేల కోట్లు ఖర్చు చేస్తే చాలు, ఒక చక్కటి ప్రభుత్వం , స్పష్టమైన అవగాహన కలిగిన ప్రభుత్వం, పేదరికాన్ని తొలగించగలిగిన ప్రభుత్వం వస్తుంది తప్ప మరొకటి కాదు. ఆ విధంగా మనం సంపదను సమపాళ్లలో పంపకం చేసే దృష్టితో, అందరికీ పని కల్పించే దృష్టితో, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి. తద్వారా మాత్రమే తీవ్రవాదం పోతుంది. దానిద్వారా మాత్రమే వేర్పాటువాదం పోతుంది. దాని ద్వారా మాత్రమే ప్రజల సర్వంసహా అధికారాలు మన చేతికి వస్తాయి. ప్రజలు సపోర్ట్ చేస్తారు. మన ప్రజలు , మనం బలపడతాము. మనం మన విద్యుధ్ధర్మం నెరవేర్చిన వారం అవుతాము. నూతన దిశలో, రాజ్యాంగ స్ఫూర్తితో , 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ సమయంలో , సంపూర్ణ అవగాహనతో, రాజ్యాంగాన్ని ఒక దిశకు మళ్లించే ప్రయత్నం చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: ఫ్లోర్ లీడర్స్, మిగతా పార్టీల వారు వున్నారు. అందువల్ల ఒక్కొక్కరు పది నిముషాల్లో ముగించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, తమరు సమయ నిర్దేశం చేశారు. కాస్త రిలాక్సేషన్ కావాలని తమకు అప్పీలు చేస్తున్నాను. నేను సమయం తీసుకొని విమర్శలు చేసే ఆలోచనతో లేను. సద్విమర్శలు స్వీకరించే విధంగా కొన్ని విషయాలను తెలియజేయవలసిన అవసరం వుంది. 49 సంవత్సరాలు పూర్తయి 50వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది ఈ సభ . ఈ సభ అనేక విధానాలను ప్రజలకోసం తయారు చేసిన సందర్భంగా మనం తయారు చేసిన విధానాలు ఏమిటి, మన ఆశయాలు ఏమిటి, సాధించుదామనుకున్న ప్రగతి ఏమిటి, అది ఎంతవరకు సాధించగలిగామనేది మననం చేసుకోవడం కోసం, వాటన్నింటిని నెమరు వేసుకొని సరిచేసుకోవడం కోసం ఈచర్చ ఉపయోగపడాలని నేను కోరుతున్నాను. అధ్యక్షా, ఒక మాట మీ ముందు చెప్పకతప్పదు. తెలంగాణా ప్రాంతానికి సంబంధించి ప్రజలు పందుల కంటే హీనంగా వున్న రోజుల్లో , వారి విముక్తి కోసం వీరోచిత పోరాటం చేసి నాలుగు వేల మంది తమ ప్రాణాలను బలిదానం చేసి ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన ఘట్టాన్ని చెప్పకతప్పదు. అదే సందర్భంగా భారత దేశం ప్రజాస్వామ్యయుతమైన దేశంగా వెలుస్తుందనుకున్నప్పుడు కొంతమంది వలస పాలకులు అనేక రకాలుగా భావించారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం మనజాలదని, అనేకమంది నిరక్షరాశ్యులు వున్నందున, అనేక సమస్యలతో కూడుకొని వున్నందున ఈదేశంలో ప్రజాస్వామ్యం మన జాలదని కలలు కన్నారు.కానీ అక్కడే వారి ఆశలు అడియాసలయ్యాయి. ప్రజాస్వామ్యం ఖచ్చితంగా కొంతమేరకు వర్ధిల్లుతోందని చెప్పకతప్పదు. ఎమర్జెన్సీ కాలాన్ని పరిశీలన చేసినప్పుడు ప్రజలు ఎమర్జన్సీ సరియయింది కాదని తీర్పు యిచ్చారు. అంతేకాకుండా ప్రజాస్వామ్యాన్ని గురించి నిర్వచించిన అనేక మంది బయటి వారు, అంటే మనకు సంబంధించని శాస్త్రవేత్తలు ప్రజాస్వామ్యం అంటే ' ప్రజల వలన, ప్రజల కొరకు, ప్రజల చేత' ఏర్పడేటువంటి దాన్ని ప్రజాస్వామ్యంగా నిర్వచించారు. మెజారిటీ ప్రజల అభివృద్ధిని గౌరవంచవలసి వుంటుంది. ఆ రకంగా గౌరవించకపోతే జరిగే పరిణామాలు, ప్రజల తీర్పులను తలక్రిందులు చేస్తే వచ్చే పరిణామాలు చాలా తీవ్రంగా వుంటాయని చెప్పే సంఘటనలు గతంలో వున్నాయి. పెద్దలు ముఖ్యమంత్రిగారు, రాజేశ్వరరావు గారు చాలా విషయాలు చెప్పారు. నేను ఆ వైపు పోను. కానీ 49

సంవత్సరాల మన పరిపాలనలో మనం తయారు చేసిన చట్టాలు పేదలకు శాపాలుగా తయారైనాయి. పెద్దలకు చుట్టాలుగా తయారైనాయి. అనేక మంది ప్రజలకు ఉపయోగపడవలసిన చట్టాలు అంతగా ఉపయోగపడలేదనే విషయం మనమందరం అంగీకరించవలసిన అవసరం వుంది. భూసంస్కరణల చట్టాన్ని తెచ్చి అమలుచేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద వుంది. దేశం మొత్తం మీద ఈ చట్టం ద్వారా 18 లక్షల ఎకరాల భూములను పంచుతే అందులో 12 లక్షల ఎకరాల భూములను ఒక్క వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలోనే పంచారు. కానీ మన రాష్ట్రంలో పంచలేకపోయినాము. ఈ రాష్ట్రాన్ని పరిపాలన చేసిన పాలకులు ఈ విషయాలను గురించి ఆలోచించవలసిన అవసరం లేదా? విమర్శలు, ప్రతి విమర్శలు సరికాదని నా అభిప్రాయం . అందరూ శ్రీ వైష్ణవులే అయితే రొయ్యల బుట్టను ఎవరు మాయం చేశారు? ఈరోజు మనం అనుకున్నటువంటి కారణాన్ని ఒకసారి పరిశీలిస్తే సమస్యలు చాలా వస్తున్నాయి. రాజేశ్వరరావు గారి తరం, అంతకుముందున్న తరం గురించి ఆలోచిస్తే అది స్వాతంత్ర్య పోరాటం చేసిన తరం . మన తరం ఆ స్ఫూర్తితో వున్న తరం . కానీ రాజకీయ కలుషితం ఏ రకంగా జరిగిందనేది ఒకసారి మననం చేసుకోవలసిన అవసరం వుంది. మొట్టమొదటి కాలం అంతా స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో జరిగిపోయింది. అప్పుడు నేర చరితులు, నేర స్వభావం వున్నవారు చట్టసభలలో ప్రవేశించడానికి వీలుపడలేదు. కాలక్రమేణా పదవుల కోసం, చట్టసభలలోకి రావడం కోసం నేరస్థులను, నేర చరితులను , నేర పూరిత ఆలోచనలను అన్ని రకాలుగా స్వంతం చేసుకొని చట్టసభలలోకి ప్రవేశించారు. మరొక అంశం నేర చరితులు ఒక విషయం అర్థం చేసుకున్నారు. తమ వల్లనే తమ నాయకులు చట్ట సభలకు వచ్చారని, అందువల్ల తామే నేరుగా చట్టసభలకు వెళ్లాలని వారు అనుకున్నారు. అందువల్ల నేరస్థులు, నేర చరితులు చట్టసభలకు వచ్చే పరిస్థితి ఏర్పడిన విషయం మనం ఒకసారి గమనించవలసిన అవసరం వుంది. ఈనాడు నేరపూరిత చరిత కలిగిన రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు అనేకమంది వున్నారని వార్తాపత్రికల్లో కోకొల్లలుగా వార్తలు వస్తున్నాయి. స్వచ్ఛందసంస్థలు కూడా ఈ విషయం తెల్పి చెబుతున్నాయి. దీనికి సంబంధించి పాలకవర్గాలకు సంబంధించిన రాజకీయ పార్టీలు బాధ్యల వహించవలసిన అవసరం వుంది. ఈనాడు మనం కొన్ని విషయాలు గమనించాలి. 49 సంవత్సరాల తరువాత సరళీకరణ విధానాలు వున్నా నిజాం షుగర్స్ పోయింది.

సా.5.30

సహకార చెక్కర ఫ్యాక్టరీలన్నీ మటుమాయం అయినాయి. నూలు మిల్లులు పోయాయి. వీటన్నింటికీ కారణం ఏమిటి, సరళీకరణ విధానాలే. 49 సంవత్సరాలకు పూర్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలి, ప్రజాశ్రేయస్సుకోసం అంకితం కావాలి, లాభాపేక్ష లేకుండా ప్రజాశ్రేయస్సు కోసమే పనిచేయాలని చెబితే ఈరోజు చేస్తున్నది ఏమిటి? ఆర్.టి.సి.కి ఎంత నష్టం వస్తోంది, విద్యుత్ సంస్థకు ఎంత నష్టం వస్తోంది, మనం ఏరకంగా విద్యుత్‌ను వినియోగించనీయకుండా ఆపితే ఎంత లాభం వస్తుందివంటి కాలిక్యులేషన్స్ అన్నీ చేయటం ప్రజాస్వామ్యంలో సరైనవేనా? ఈ విషయం ఆలోచించాలి. రూ.10,000 కోట్ల అప్పు కోసం రూ.60,000 కోట్లు విలువైన ఎ.పి.ఎస్.ఇ.బి.ని మూడు ముక్కలుగా చేసిన పరిస్థితి చూశాము. వ్యవసాయ మోటార్స్‌పైన ఆధారపడిన 18 లక్షలమంది తెలంగాణా రైతులు ఈనాడు అల్లాడుతున్న పరిస్థితి చూస్తున్నాము. ఈ విషయాలను కూడా మనం గమనించి అసలు మనం ఎటువైపుకు పోతున్నామో ఆలోచించుకోవాలి.

స్వాతంత్ర్యం రావటానికి పూర్వం బ్రిటీష్‌వారు మన దేశాన్ని పాలించటానికి వీలులేదని, మన దేశంలో ఉండటానికే వీలులేదని, మన దేశాన్ని మనమే పాలించుకోవాలని, మన దేశాన్ని స్వయంసమృద్ధి కలిగిన దేశంగా తీర్చిదిద్దుకుంటామని, అన్ని పనులు మనమే చేసుకుంటామని చెప్పిన మనం అన్ని ప్రభుత్వరంగ కంపెనీలను అమ్ముకుంటూ పోతున్నాము. వాటికి చేయూత ఇవ్వటానికి సిద్ధంగా లేకుండాపోతున్నాము. ఈ స్వర్ణోత్సవాల సందర్భంగానైన ప్రభుత్వం ఒక్కసారి మననం చేసుకోవలసిన అవసరం ఉన్నది. అందుకోసం ప్రతిపక్షాలు, ఇతర రాజకీయ పక్షాల సహకారం తీసుకోవలసిన అవసరం ఉన్నది. మేము లాభం తెస్తాం మొర్రో అని కార్మికులు మాట్లాడుతున్నప్పటికీ పాలకవర్గాలు అమ్ముకుంటామని మాట్లాడతుంటే మనం ఎటువైపు

పోతున్నాము, వచ్చిన స్వాతంత్ర్యం ఎటువైపు పోతుంది, ప్రజాస్వామ్యం ఏమవుతుంది, రాజ్యాంగ స్ఫూర్తి ఏమవుతుంది అనే విషయాలను ఆలోచించుకోవాలి.

విద్యకు సంబంధించి అంశం మరీ బాధాకరంగా ఉన్నది. నవాబు చెప్పిది ఉర్దూ అయినా, అవతలవారు చెప్పింది ఇంగ్లీష్, ఈనాడు తెలుగు అయినా సరే. యూనివర్సిటీలలో విపరీతమైన ఫీజలు వసూలుచేస్తున్నారు. ఒకరకంగా చదువును కొంటున్నట్లే. ఆఖరికి విద్యారంగం కూడా విపరీతమైన ధనదాహంతో కూడుకున్న పరిస్థితి నేడు చూస్తున్నాము. ఇది ఆలోచించవలసిన అవసరం లేదా? అప్పుడే ప్రజలందరూ చైతన్యవంతులై, సమర్థవంతులైన ఉన్నారా? ఈనాడు బడుగు, బలహీనవర్గాలు, మైనారిటీల పరిస్థితి మరీ అధ్వానంగా ఉన్నది. నేను ప్రభుత్వ పాఠశాలలో క్రీడలను ప్రారంభించటానికి వెళ్లాను. అందులో పాల్గొనేదంతా ఎవరో కాదు, మన సర్కారు బడులలో చదువుకునే పిల్లలే. వారికి చెంచా మాంసం లేదు. నెట్టివేస్తే పడే పరిస్థితి ఉన్నది. సగటు మనిషికి ప్రతిరూపాలు వీరు. పౌష్టికాహారానికి సంబంధించి మనం ఎటువైపుకు పోతున్నామో పాలకవర్గాలు ఖచ్చితంగా ఆలోచించాలి. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో చదువుకుందామంటే ఉపకార వేతనాలు ఇప్పటివరకు మంజూరుకాలేదు. అవి రాకపోవటంవలన విద్యార్థులు చదువు చాలించే పరిస్థితిలో ఉన్నారు. ఆరోజ ఏ అవసరం కోసం ఈ ఉపకార వేతనాలు ఇస్తామన్నామో ఆ ఉపకార వేతనాలను కూడా ఇవ్వలేని పరిస్థితి ఈనాడు ఎందుకు వచ్చింది? ఈ విషయాలను ఆలోచించాలా, వద్దా? ఈ విషయాలను కూడా ఆలోచించకపోవటం చాలా బాధాకరంగా ఉన్నది.

వైద్యం విషయానికి వస్తే రూ.100 కోట్లతో గాంధీ హాస్పటల్ కట్టారు. కనీసం దాంట్లో కోటి రూపాయల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా లేదు. గోడలకు వైద్యం చేయాలా? అక్కడ ఆందోళనకరమైన పరిస్థితి ఉన్నది. అక్కడకు వెళితే అది హాస్పటలా లేక బూత్ బంగ్లానా అనే పరిస్థితి ఉన్నది. ఈ పరిస్థితులు ఉంటే వైద్యం ముందుకు సాగదు.

స్వర్ణోత్సవాల సందర్భంగా మరొక విషయాన్ని గమనించాలి. భావిభారత పౌరులుగా వస్తోన్న పిల్లలపై చలనచిత్ర రంగం, సాంస్కృతిక కార్యక్రమాల ప్రభావం పెద్ద స్థాయిలో ఉంటుంది. వారిని నిర్వీర్యులుగా చేసే పరిస్థితి ఉంది. మనం ఏ అవసరం కోసమైతే భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటుచేసుకున్నామో ఆలోచించుకోవాలి. తెలుగు భాష, సంస్కృతే కాకుండా తెలుగును అన్ని విధాలుగా పాలనలో తీసుకురావాలని, ప్రజలందరికీ ప్రభుత్వ కార్యక్రమాలు తెలియచేయాలని అనుకుంటున్న ఈ తరుణంలో అర్థంపర్థంలేనటువంటి చలనచిత్రాలతో భావితరాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. సామాజిక స్పృహ అనేది ఏ కోశాన కనపడకుండా కళ్లుమూసుకుపోతున్న పరిస్థితి చూస్తున్నాము. ఇది ఆలోచించవలసిన అవసరం లేదా? ఇదెవరికి ఉపయోగపడుతుంది? సామ్రాజ్యవాద శక్తులకు ఇది ఉపయోగపడుతుంది. అటువైపు కూడా ఆలోచించవలసిన అవసరం ఉన్నదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

ఆనాడు గాంధీగారు మద్యపాన నిషేధం అన్నారు. ఈనాడు బార్లు కోకొల్లలుగా తెరుస్తున్నారు. ఈ బార్లవల్ల నాశనం అయ్యే ప్రజలు ఎవరు? మన స్వాతంత్ర్యానికి స్ఫూర్తి ఏమిటి? రాజ్యాంగం ప్రసాదించిన ఫలాలు పూర్తిగా అందకమునుపే ఈరకంగా ప్రజలు త్రాగుబోతులుగా తయారవుతుంటే, ఎటుచూసినా అరాచకాలు విచ్చలవిడిగా జరుగుతుంటే దానికి కారణం ఏమిటని ఆలోచించవలసిన అవసరం ఉన్నది.

ఈనాడు జరుగుతున్న కొన్ని విషయాలను గమనిస్తే చాలా బాధాకరంగా ఉంటుంది. పాతతరం చాలాచేశారు, క్రొత్తతరం ఏమీ చేయలేదనే ఒక భావన కూడా ఉన్నది. ఇది పూర్తిగా నిరాధారమైన భావన, సరైనది కాదని చెప్పదలచుకున్నాను. ఆరోజుకు, ఈరోజుకు చూస్తే ఆనాడు సంఘ వ్యతిరేకశక్తులు అతి కొద్దిమందే ఉన్నారు. జాతిపిత మహాత్మాగాంధీని కాల్చివేసినప్పటికీ దేశవ్యాప్తంగా ఒక్క అరాచకం కూడా జరగలేదు. కాని ఇందిరాగాంధీ , పరిటాల రవి హత్యల తరువాత జరిగిన అల్లర్లను మనం కళ్లారా చూశాము. ఈ తరం అంతా ఎటుపోతుంది? అటువంటి అరాచకంవైపు పోతోందా? పెరిగిన ఈ అరాచకత్వానికి

పాలకులే నైతిక బాధ్యత వహించాలి. ఏది ఏమైనప్పటికీ పాత తరంవారు చరిత్ర సృష్టించారు. ఆ చరిత్రను ఖచ్చితంగా కాపాడవలసిన బాధ్యత మనపైన ఉన్నది. వాటిని దృష్టిలో ఉంచుకుని ఈ తరానికి కావలసిన మార్పులు తీసుకురావలసిన అవసరం ఉన్నది.

ఒక్క విషయం చెప్పక తప్పదు. "దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్" అని గురజాడ అప్పారావుగారు ఎప్పుడో చెప్పారు. పరిశ్రమలు లేకుండా చేయటంవలన, విద్య మరియు వైద్యంవంటి కనీస సౌకర్యాలు లేకుండాచేసినందువలన నిరాదరణకు గురైన ప్రజలు ఖచ్చితంగా మార్పు కోరతారు. అదే ఈ దేశంలో, రాష్ట్రంలో జరుగుతూ వచ్చింది. ఈ విషయాలను కూడా మనం గమనించి ఎప్పుడు గురజాడ అప్పారావుగారు చెప్పిన మాటలను ఒక్కసారి జ్ఞప్తికితెచ్చుకోవాలి.

స్వర్ణోత్సవాల సందర్భంగా అవినీతికి సంబంధించిన విషయం కూడా మీ దృష్టికి తీసుకురాదలచాను. గ్రామ సచివాలయంవద్దనుండి రాష్ట్ర సచివాలయంవరకు కూడా అవినీతి లేకుండా ఆవగింజంత పేపరుగాని, పనిగాని ముందుకు కదలదు. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? దీనికి బాధ్యత వహించవలసినది పాలకులు కాదా? పాలకులు బాధ్యత స్వీకరించటానికి సిద్ధంగా లేకపోతే ప్రజలు ఏమిచేస్తారు? అవసరమైనప్పుడు ప్రజలు మార్పును కోరుతున్నారు. ప్రజలకు అవసరమైన మార్పు, ప్రజలకు ఇవ్వవలసిన మార్పు ఇవ్వకపోవటం కూడా అత్యంత బాధాకరం.

శ్రేయోరాజ్య స్థాపన అంటే దళిత సంక్షేమమే. జనాభాలో సుమారు 25%పైన దళితులు ఉన్నారు. అత్యధిక సంఖ్యలో ఉన్న వారు కనీస అవసరాలకు నోచుకోలేదు. జస్టిస్ పున్నయ్య కమిషన్ ఒకటి చెప్పింది. దానికి సంబంధించి పట్టించుకోలేదు. జిల్లాలవారీగా, డివిజన్లవారీగా చర్చించి దానికి తగిన మార్గాలను సూచించాలి కదా? అదేవిధంగా జయంతీఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్‌పై కూడా జిల్లాలవారీగా, డివిజన్లవారీగా చర్చించి రైతులను ఆదుకోవాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉండాల్సిన అవసరం ఉన్నది కదా?

ఈనాడు రజక ఫెడరేషన్ ఉన్నది. రజకులను ఉద్ధరించాలని దానిని ఎప్పుడో వేశారు. రజక ఫెడరేషన్‌ద్వారా అప్పు ఇచ్చింది ఏమైనా ఉందా అంటే అది మైక్రోస్కోప్ క్రింద కూడా కన్పించదు. ఇదే పద్ధతిలో నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ ఉన్నది. వీరు క్షవరం చేయటానికి పనికి వచ్చారు తప్ప ఆర్థిక సహాయం ఇవ్వటానికి పనికిరాలేదు. గీత కార్మికుల ఫెడరేషన్ కూడా నామమాత్రంగా పోయింది.

పంటల ఇన్సూరెన్స్ వారికి ఇష్టం వచ్చిన పద్ధతిలోనే ఉన్నది. కరువును నిర్ణయించే విధానాలు ఇప్పటికీ ఇంగ్లీష్‌వాడు తయారుచేసిన విధానాలే. ఆర్థికపరమైన వాటిని మనం ఆలోచించకుండా అవినీతి జరుగుతుందంటే ఎలా? కనీసం ఈ 49 సంవత్సరాల తరువాతైనా మనం ఆలోచించాలి. వ్యక్తిగతంగా బోరుబావి వేసుకుంటే అయ్యే ఖర్చు రూ.30,000. ప్రభుత్వం వేస్తే అయ్యే ఖర్చు రూ.50,000. ఆ రూ.20,000 ఎక్కడకు పోతున్నట్లు? ఈ ప్రజాధనానికి తూట్లు పొడుస్తున్నది ఎవరు? దీనికి బాధ్యులు ఎవరు? అందుకనే ఇది ఆలోచించమని చెబుతున్నాను. అవినీతి ఎక్కడ ఉంది? అదెక్కడో దాక్కొని లేదు కదా? ఇది మన ముందే ఉంది. ప్రభుత్వం కనీసం ఈ స్వర్ణోత్సవాల సందర్భంగానైనా దీనిపై దృష్టి సారిస్తుందని ఆశిస్తున్నాను. రైతాంగం అనేక సమస్యలతో సతమతమవుతున్నది.

సా.5.40

పేదలు చాలా మంది ఉన్నారు. కోట్లాది గొర్రెలు చనిపోయి, గొర్రెల కాపరులు ఆ పనిని వదిలేసి భిక్షం ఎత్తుకునే పరిస్థితిలో ఉన్నారు. వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రభుత్వం అప్పుడు పట్టించుకోలేదు ఇప్పుడు అంతకంటే

అధ్వాన్నమైన పరిస్థితి ఉంది. ఎన్నికలు ముందు ఏవైతే చెబుతున్నారో, వాటిని అమలుచేయకపోతే, ప్రజలు ఖచ్చితంగా చరిత్ర నిర్మాతలుగా ఉంటారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇప్పుడున్న పరిస్థితులలో చట్ట సభలలో జరుగుతున్నటువంటి అనేక విషయాలలో మార్పు రావలసిన అవసరం ఉంది. తమరు ఏ విషయం చెబితే మేము ఆ విషయానికి లోబడి ఉండాలి. గతంలో పాలక పక్షంలో ఉండి ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నా, ఇప్పుడు పాలకపక్షంలో ఉండి గతంలో ప్రతిపక్షంలో ఉన్నా ఒకే రకమైన నీతితో ఉండాలి. ద్వంద్వ నీతి కుదరదు. దానికోసం కట్టుబడాలని, ఈ శాసనసభ ఏర్పడ్డ రోజు అనుకున్నామని గుర్తుచేస్తున్నాను. అడ్జర్న్‌మెంట్ మోషన్‌కు సంబంధించి తమరికి ఒక విషయం తెలియజేయాలి. 1956లో నాగిరెడ్డి గారు ఒక మాట చెప్పారు. ఇంగ్లీష్ పార్లమెంటరీ ప్రాక్టీసెస్ ప్రకారంగా ఇది allow చెయ్యాడానికి వీలు లేదన్నప్పటికీ కూడా మన సాంప్రదాయాలు మనకున్నటువంటి పరిస్థితులను బట్టి ఖచ్చితంగా అనుమతించవలసిన అవసరం ఉందని చెప్పారు. సభను సాఫీగా జరగడం కోసం ప్రతిపక్షం, పాలకపక్షం ప్రజా సమస్యలు చర్చించడానికి ఉపయోగపడాలి. కానీ, అది జరగడం లేదు. ఒకరు ఒక ఆరోపణ చేస్తే, మరొకరు ప్రత్యారోపణ. ఇది ఏ విధంగా కరెక్ట్ సార్? ప్రజా సమస్యలు మాట్లాడుతున్నప్పుడు, దానికోసం ఆందోళన పడవలసిన అవసరం లేదు. గుమ్మడికాయ దొంగలు ఎవరంటే భుజాలు తడుముకుంటున్నారు. చట్టసభను సవ్యంగా జరగడం కోసం మంచి పద్ధతిని ఆలోచించాలి. పాలకపక్షం, ప్రతిపక్షానికి చెందిన పెద్దలు దీని గురించి ఆలోచించాలి. ఒకరు ఒక గీత గీచి ఈ నియోజక వర్గం నాది, ఇంకెవ్వరూ రావలసిన అవసరం లేదు, ఏ బిల్డింగ్ కట్టుకున్నా నాకు చెప్పి కట్టుకోవాలి, ఇది బాధాకరం కాదా? వీటిని సరి చెయ్యవలసింది మనమే! ఇవన్నీ ఆలోచించాలని చెప్పి మనవి చేస్తున్నాను. చట్టసభలు ప్రజల కోసం జరగాలి, ప్రజా సమస్యల కోసం జరగాలని, అందుకోసం తమరి వద్ద నుండి వచ్చే ఆదేశాలను మేము పాటించాలి, ప్రభుత్వం క్షుణ్ణంగా సమాధానం ఇవ్వాలని, ప్రతిపక్షం ఇచ్చే సూచనలను తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఈరోజు అనేక బిల్లులు చర్చ లేకుండా పోతున్నాయి. మా పార్టీ తరపున మేము చెబుతున్నాము. ఈ బిల్లులు ప్రజలకు వ్యతిరేకంగా ఉన్నాయని అంటున్నాము. ప్రజల కోసం మనం ఉన్నాము, ప్రజల మీద బాధ్యత ఉందని ఆలోచించి బాధ్యతాయుతమైన పద్ధతులలో ప్రతి ప్రజాప్రతినిధి పనిచెయ్యవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఉందని మనవి చేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఏర్పడి నాటికి యాభై సంవత్సరాలు నిండినటువంటి సందర్భంగా ఈ స్వర్ణోత్సవాలను జరుపుకుంటున్నాము. ఈ యాభైవ ఏట అడుగుపెట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి గారు చాలా సుదీర్ఘంగా చాలా విషయాలను చెప్పడం జరిగింది. వాస్తవికంగా తెలుగు మాట్లాడే ప్రజలు చెక్కలు ముక్కలైనటువంటి నేపథ్యంలో ఆనాడు ఆంధ్ర మహాసభ అలాగే తెలంగాణాలో కమ్యూనిస్ట్ పార్టీ తెలంగాణా సాయుధ పోరాటానికి పిలుపునివ్వడం తద్వారా తెలంగాణాలో నైజాం రాజు విముక్తి కొరకు, నైజాం రాజ్యాన్ని కూల్చడం కొరకు దున్నే వాడికే భూమి కావాలని సుదీర్ఘంగా జరిగినటువంటి పోరాటం. ఆ సందర్భంగా తెలంగాణా సాయుధ పోరాటాలనంతరం నూతన రాజ్యాంగం ప్రకారం 1952లో జరిగిన జనరల్ ఎన్నికల ఫలితంగా ఏర్పడిన హైదరాబాద్ స్టేట్ అసెంబ్లీ ఆ అంశాన్ని ముఖ్యమంత్రి గారు ప్రస్తావించకపోవడం విచారకం. పొట్టి శ్రీరాములు గారి ఆత్మార్పణ (1952 డిసెంబర్ 15) అనంతరం 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రావతరణ జరిగింది. రాష్ట్రాల పునర్విభజన పథకం వల్ల విశాలాంధ్ర లక్ష్యంగా జరిగిన ఉద్యమాల ఫలితంగా 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ అవతరణ, డిసెంబర్ 3న ఆంధ్రప్రదేశ్ ప్రథమ సమావేశం జరిగింది.

ఆ రోజున తెలుగు ప్రజలందరూ కూడా ఒక్కటి కావాలన ఆకాంక్ష అందరి హృదాయాలలో ఉన్న అంశం.

" మా తెలుగు తల్లికి మల్లె పూదండ" " చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడ గతమెంత ఘనకీర్తి గలవోడా"

" గలగలా గోదారి కదలి పోతుంటేనూ బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను" అన్న కవుల క ళలు పండి విశాలాంధ్ర ఏర్పడింది. తెలుగు ప్రజలు ఒక్కటైన రోజు:

బాగా చారిత్రాత్మకంగా వెనుకబడ్డ తెలంగాణా, రాళ్ల పాలైన రాయలసీమ అభివృద్ధి అయినటువంటి కోస్తా ఆంధ్ర ఇలాంటి పరిణామాలలో ఆ రోజే ఒక్కటి కావడానికి ప్రధానంగా, సంయుక్త రాష్ట్రాలు కావాలని ఆ రోజున పెద్ద ఎత్తున వచ్చిన ఉద్యమాల మూలంగా, మద్రాసు, మహరాష్ట్ర ఏర్పడిన పరిణామాలను నేను చెప్పనక్కరలేదు. యాభై సంవత్సరాలైన ప్రాంతీయ అసమానతలు తొలగిపోలేదు, దీనికి కారణాలు ఏమిటి, ఎవరు బాధ్యలు, ఎంతవరకు బాధ్యలు అనేటువంటి అంశాలు తెలుసుకోవాలి. 1937 నాటి శ్రీభాగ్ ఒడంబడిక చూచినా, 1956 నాటి పెద్దమనుషుల ఒడంబడిక చూచిన ఆ తరువాత వచ్చిన ఆరు సూత్రాల పథకం , 610 జి.ఒ వాటి స్ఫూర్తి విస్మరించబడిన ఫలితంగా అసమానతలు కొనసాగుతున్నాయి. అసమానతలు చరిత్రలో ఏర్పడినవి కొన్నైతే, పాలకుల నిర్లక్ష్యం వల్ల అవి కొనసాగుతున్నాయి. వాటికి చరమాంకం పలకవలసిన సమయం ఇది. ఆంధ్రప్రదేశ్ అంతటిని సస్యశ్యామలం చేయగల జల సంపద మనకు ఉంది. దానిని సద్వినియోగం చేయగల సమగ్ర పథకం కావాలి. అది సాధ్యం కావాలి. ప్రభుత్వం చేపట్టిన జలయజ్ఞాన్ని అదృష్ట్యా పునర్వ్యవస్థీకరించుకోవాలి. తెలంగాణాకు ప్రత్యేక ప్యాకేజీ అమలు జరపాలి. అందుకు అవసరమైన పాలనాపరమైన గ్యారంటీలు రూపొందించుకోవాలి.

అధ్యక్షా, ఇతర భాషలతో పోలిస్తే తెలుగుభాషకు ప్రభుత్వాదరణ కొరవడింది. ఈ యాభై ఏళ్ల తెలుగు పాలనలో సైతం తెలుగుభాషకు పరిపూర్ణత కొరవడడం క్షంతవ్యం కాదు. ఇంగ్లీషు పట్ల పెరిగిన వ్యామోహంతో క్రమంగా తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి వచ్చింది. తెలుగుకు, ఇంగ్లీషుకు, తల్లిపాలు - పోతపాలు అంత బేధం ఉంది. తెలుగు పా లనా భాషగా, తెలుగు మాధ్యమంగా సమగ్ర చర్యలు తీసుకోవలసిన సమయం ఇది. 1952 నాటి ఎన్నికలతో నేటి ఎన్నికలు పోలుచుకంటే వాస్తవంలో భూమికి ఆకాశానికి ఉన్నంత తేడా ఉంది. ధనబలం, కండబలం, పరాకాష్టకు క్లైమాక్స్ చేరింది. మౌళికమైన ఎన్నికల సంస్కరణలు అవసరం.

సా.5.50

నాటి సేవాదృష్టి, దేశభక్తి కనుమరుగవుతున్నాయి. ధనికవాదం, రాజకీయ అవినీతి వేళ్లూనుకున్నాయి. నాటి విలువలు నేడు మృగ్యమైనాయి. దీని నుండి రైట్ ఎబౌట్ టర్న్ జరగాలి. ప్రజల చైతన్యాన్ని పెంచి, అది ఒక ప్రజా ఉద్యమ రూపుదాల్చాలి.

నాడు శాసనసభ సమావేశాలు హుందాగా జరిగేవి. నేడు జుగుప్సాకర విన్యాసాలకు చట్టసభలు వేదికలయ్యాయి. దేశ ప్రతిష్ట దీని వల్ల నష్టపడింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం యొక్క మర్యాదను కాపాడాలి. ఈ జుగుప్సాకర చర్యలకు స్వస్తి పలకవలసిన సమయం ఆసన్నమయింది. అధ్యక్షా, 50 సంవత్సరాల క్రితం ఇక్కడి శాసనసభ ఎంతో హుందాతనంగా నడిచేది. ఆ హుందాతనం నేడు లేదన్నది స్పష్టంగా కనపడుతోంది. అలాంటి దానిని మనం ఒకసారి నెమరువేసుకుని గతంలో ఉన్న సాంప్రదాయాలను, పరిస్థితులను ఒకసారి మనం నెమరువేసుకుని ఇప్పుడు అమలుపరచడానికి అందరూ సహకరించవలసిన అవసరం ఉంది. తరతమ భేదాలు అవసరం లేదు. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ యొక్క సమగ్ర అభివృద్ధి కోసం మనమందరం కృషి చేయవలసిన అవసరం ఉంది.

నేను ఇందాకే చెప్పినట్లుగా ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాలు ఇంకా చాలా బాధాకరంగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో జల సంపద పుష్కలంగా లేదా అంటే ఉంది. గోదావరి బ్రహ్మాండంగా ప్రాణహితతో కలుసుకుని పరుగెడుతున్నది. ఇంత జరుగుతున్నా కూడా ఇంకా మనం దానిని ఉపయోగించుకోనందు వల్ల వర్షాధారంగానే మనం సాగుచేసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. సాగుభూమి అంతటికీ సాగునీరు అందిస్తే వ్యవసాయోత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉంటుంది.

జలయజ్ఞంలో తలపెట్టిన ప్రాజెక్టులన్నీ పూర్తి అయినట్లయితే కూడా 75 శాతం లక్ష్యాన్ని సాధించవచ్చు. మన వ్యవసాయోత్పత్తి ఆధారంగా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు నెలకొల్పినట్లయితే గ్రామీణ నిరుద్యోగం తగ్గగలదు. తెలంగాణాకు సంబంధించి గోదావరి జలాలను మళ్లించి, ఎత్తిపోతల ద్వారా దానిని ఉపయోగించుకుని ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదు. అధ్యక్షా, ఇప్పటికైనా మా పార్టీ చాలా స్పష్టంగా చెపుతున్నది ఈ ప్రభుత్వానికి--తెలంగాణ ప్రాంతంలోని ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వండి, ప్రయార్టీ బేసిస్‌లో ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేయండని చాలా స్పష్టంగా చెపుతున్నాను. ఈ రకంగా ఆంధ్రప్రదేశ్‌లోని అయిదు ప్రాంతాల్లో అంటే ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, ఉత్తర తెలంగాణా, దక్షిణ తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలను చూస్తే, రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటే వెనుకబడిన జిల్లా మహబూబ్‌నగర్ జిల్లా. దక్షిణ కోస్తాలో ప్రకాశం జిల్లా, రాయలసీమలో అనంతపురం, కర్నూలు, ఉత్తర తెలంగాణలో ఆదిలాబాద్, వరంగల్, దక్షిణ తెలంగాణలో మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలు ఆయా ప్రాంతాలలోని మిగిలిన జిల్లాల కంటే వెనుకబడి ఉన్నాయి. ఉత్తర కోస్తా చెరువుల మీద ఆధారపడి ఉన్నందువల్ల, పారుదల సౌకర్యంలో నాణ్యత లోపించడం వల్ల వరి, చెరుకు పంటలలో ఉత్పాదకతలో వెనుకబడి ఉంది. ఉత్తర తెలంగాణలో అధికంగా ప్రత్తి పండిస్తున్నారు. కానీ, ఉత్పాదకత తక్కువ. రాయలసీమలో అత్యధిక విస్తీర్ణంలో వేరుశనగ పండిస్తున్నారు. కానీ, ఉత్పాదకత హీనం. రాయలసీమ, దక్షిణ తెలంగాణాలో వర్షపాతం తక్కువ రావడం, సాగునీటి వసతులు లోపించడం వెనుకబాటుకు ప్రధాన కారణం. వివిధ ప్రాంతాల్లో ఉత్పాదకతను పెంచడానికి తగిన చర్యలు చేపట్టాలి. నాణ్యమైన సాగునీటి సౌకర్యం ఉన్నప్పుడే హరిత విప్లవం విస్తరిస్తుంది. సీడ్-ఫెర్టిలైజర్ టెక్నాలజీ ఫలిస్తుంది. అధికోత్పత్తికి బాటలు వేస్తుంది. అందువల్ల ఈ రకమైన పద్ధతుల్లో మనం సమగ్రమైన పద్ధతుల్లో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమంలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉందని తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇక నీటి తగాదాల విషయానికి వస్తే, ప్రక్క రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు కృష్ణా నదిపై మరిన్ని ప్రాజెక్టులు కడుతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మన రాష్ట్రంలో కూడా తెలంగాణాకు ప్రయార్టీ ఇవ్వకుండా లేదా రాయలసీమకు నీళ్లు తీసుకునిపోతున్నారని కాని, లేదా ఆంధ్ర ప్రాంతంలో రెండు పంటలకు సరిపడ నీరు ఉన్నప్పటికీ, మూడవ పంటకు కూడా నీళ్లు తీసుకునిపోతున్నారనే వ్యత్యాసాలు ఇవ్వాళ కల్గుతున్నాయి. మరి నీళ్లు లేవా అంటే ఈ రోజు మనం చూస్తే, 2750 టిఎంసిల ఉపరితల నికర జలాలు ఉన్నాయి. 1000 టిఎంసిల భూగర్భ జలాలు ఉన్నాయి. సుమారు 2 వేల టిఎంసిలు సముద్రం పాలవుతున్నా మిగులు ఉన్నాయి. వీటిని సద్వినియోగం చేయగల సమగ్ర పథకం రూపొందిస్తే వివాదాలకు ఆస్కారం లేదు. జలయజ్ఞంలోని లోపాలు సవరించుకోవచ్చు. తెలంగాణాకు నష్టం లేని రీతిలో గోదావరి మిగులు జలాలను కృష్ణాలో కలిపి, కృష్ణా జలాలను రాయలసీమకు మళ్లించడంలో తప్పులేదు. అయితే తెలంగాణా ప్రాజెక్టులకు ప్రయార్టీ ఇవ్వకుండా, ఇక్కడి అవసరాలు తీర్చకుండా నీళ్లు తీసుకునిపోతే, దాంతో తప్పనిసరిగా తెలంగాణా ప్రాంతంలో వ్యతిరేకత పెరుగుతుందనే విషయాన్ని గమనించాలి. ఇది అవసరం కూడా లేకుంటే ఒక విశాల దుర్భిక్ష ప్రాంతం ఎడారిగా మారుతుంది.

రాయలసీమ మరికొన్ని ప్రాంతాల్లో ఫ్యాక్షన్ హత్యలు కొనసాగుతున్నాయి. అందుకు ప్రధాన కారణం ఆ ప్రాంతాల్లోని సామాజిక, ఆర్థిక పరిస్థితులు. దానికి రాజకీయం తోడవుతున్నది. ఫ్యూడల్ సంస్కృతికి బదులు ఆధునిక నాగరిక సంస్కృతి పరంగా అభివృద్ధి కావాలి. ఫ్యాక్షన్ హత్యలను రాజకీయం చేయరాదు. చట్టాన్ని అమలుపరచడంలో రాజకీయ వివక్షత ఉండరాదు. ఈ రకమైన పద్ధతుల ద్వారా ఫ్యాక్షన్ హత్యలను అరికట్టడానికి వీలుంటుంది.

ఈరోజున రైతుల ఆత్మహత్యలకు సంబంధించి ఒకసారి పరిశీలన చేసుకుంటే, గత పన్నెండేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఆత్మహత్యలు దేశంలోనే ఎక్కువ. అవి ప్రస్తుతం తగ్గుముఖం పట్టినట్లున్నాయి. దుర్భిక్షం వల్ల విత్తనాలు, పురుగుమందుల లోపం వల్ల దిగుబడులు తగ్గి అప్పుల భారాన్ని అవమానాన్ని భరించలేక రైతులు ఆత్మహత్యలకు పూనుకున్నారు. సాగునీరు, ఇన్‌పుట్స్ వ్యవస్థాగత రుణాలు, మద్దతు ధరలకు ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి. అలాగే చేనేత విషయంలో కూడా ప్రభుత్వం ఆదుకోవాలి.

వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యంగా చూసినందు వల్ల మరి ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రయివేటీకరణ ఫలితాల వల్ల ఆ పరిస్థితులు వచ్చాయి. అందువల్ల అందులో కూడా మార్పులు తీసుకుని రావలసిన అవసరం ఉందని నేను తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాను .

అలాగే సర్వీస్ సెక్టారే సర్వే సర్వం కారాదు. వ్యవసాయం, పరిశ్రమలను నిర్లక్ష్యం చేయరాదు. మన జాతీయాదాయంలో రాష్ట్ర భాగం తక్కువే. అలాగే తలసరి ఆదాయంలో కూడా జాతీయ సగటు కంటే తక్కువే. స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్టు ఆదాయంలో సర్వీస్ సెక్టారు నుండి అయిదు శాతం వస్తుండగా, వ్యవసాయం పరిశ్రమల నుండి మిగిలిన 50 శాతం వస్తున్నది. దీనికి కారణం వ్యవసాయం, పారిశ్రామిక అభివృద్ధి రేటు తక్కువన్నది స్పష్టం అవుతున్నది. దీనిని అధిగమించాలంటే వ్యవసాయం వాతావరణ ఒడుదుడుకులకు లోనుకాకూడదు. రాష్ట్రంలో అధికభాగం భూమి వర్షాధారంగానే ఉంది. దుర్భిక్ష ప్రాంతం రాష్ట్రంలో ఆరేడు జిల్లాల్లో ఉంది. దీనికి పరిష్కారం సాగునీటి ప్రాజెక్టులను పెద్ద ఎత్తున చేపట్టడమే. జలయజ్ఞం సాఫల్యం చెందితే వ్యవసాయోత్పత్తిలో గణనీయమైన అభివృద్ధి జరుగుతుంది. హరిత విప్లవానికి కారణమైన సీడ్ ఫెర్టిలైజర్ టెక్నాలజీ విస్తరించడానికి పారుదల విస్తరించాలి. హరితాంధ్రప్రదేశ్ లక్ష్యం నెరవేరాలి. దీనికి పార్టీ బేధాలు అడ్డుకారాదు.

ఉత్పత్తిలో మన వెనుకబాటుకు మరో ముఖ్యకారణం మన రాష్ట్రం పారిశ్రామికంగా వెనుకబడి ఉంది. పారిశ్రామిక రంగంలో స్థబ్దత ఏర్పడింది. చాలా పరిశ్రమలు ఖాయిలాపడి మూతపడిపోయినాయి. రాష్ట్రంలో ఒకనాడు విస్తరించిన పారిశ్రామిక వాడలు శిథిలమైనాయి. వీటివల్ల నిరుద్యోగ సమస్య తీవ్రరూపం దాల్చింది. దీనికి పరిష్కారం ఖాయిలాపడిన పరిశ్రమలను పునరుద్ధరించాలి. కొత్త పరిశ్రమలను స్థాపించాలి. రాష్ట్రంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ప్రాంతంలోనూ, మెదక్ జిల్లా ప్రాంతంలోనూ, విశాఖ ప్రాంతంలోనూ పరిశ్రమలు విస్తరించాయి. వ్యవసాయం ప్రధానంగా ఉన్న ఉత్తర తెలంగాణాలోనూ, దక్షిణ కోస్తాలోనూ, రాయలసీమలోను ఆధునిక పరిశ్రమలు మృగ్యం. రాష్ట్రంలో పుష్కలంగా లభిస్తున్న వ్యవసాయ సంపద, ఖనిజ సంపద, గ్యాస్ సంపద వినియోగించి పరిశ్రమలను విస్తరింపచేయాలి.

పారిశ్రామిక, వ్యవసాయక ఉత్పత్తులు పెరగకుండా సర్వీస్ రంగం జీవం పోసుకోజాలదు. వ్యవసాయం, పరిశ్రమల పట్ల నిర్లక్ష్యం పనికిరాదు.

అలాగే అధ్యక్షా, గృహ నిర్మాణ రంగం విషయానికి వస్తే, గుడిసెలలో ఇప్పటికీ చాలా మంది ఉంటున్నారు. మన ముఖ్యమంత్రిగారు రాబోయే అయిదు ం సంవత్సరాల్లో 40 లక్షల ఇళ్లు కట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. చాలా సంతోషం. అయితే గుడిసెల్లో ఉంటున్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాను. ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల ఎంపికలో కూడా చాలా తప్పులు దొర్లుతున్నాయి. రాజకీయ జోక్యం చోటు చేసుకుంటున్నదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కాబట్టి పూర్తిగా వెనుకబడిన ప్రాంతాల్లోని గ్రామాలనే సెలక్టు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని మేము అభిప్రాయపడుతున్నాము.

అలాగే ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే వైద్య, ఆరోగ్యానికి సంబంధించి కొంత పట్టుదల అవసరం. ఆరోగ్య రంగాన్ని మనం చూస్తే మన రాష్ట్ర ఆదాయంలో ఒక శాతం మాత్రమే ఆరోగ్య రంగానికి ఖర్చు చేస్తున్నాం. వెయ్యో వంతు మాత్రమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మీద ఖర్చు చేస్తున్నాం. గ్రామీణ జనానికి అందుబాటులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్జీవంగా ఉన్నాయి. డాక్టర్లు ఉండరు, మందులు ఉండవు, ఏఎన్ఎమ్‌లు ఉండరు. కాబట్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిని పెంచి, అవి సమర్థవంతంగా పనిచేయాలి . జిల్లా, డివిజన్ స్థాయిలో ఉన్న ఆస్పత్రులు వనరులు లేక, నిధులు లేక సమర్థవంతంగా పనిచేయడం లేదు. శానిటరీ పరిస్థితి అధ్వాన్నం. వీటి స్థాయి పెంచాలి. ప్రభుత్వ ఆస్పత్రులంటే ఉన్న అపప్రధ పోవాలి. మన రాష్ట్రంలో కార్పొరేట్ ఆస్పత్రులు బాగా పెరిగాయి. కాని అవి పేదలకు అందుబాటులో లేవు. ప్రభుత్వం, బ్యాంకులు కల్పిస్తున్న

సౌకర్యాలను వాడుకుంటున్నారే కాని, పేదలకు సేవ చేయడం లేదు. ఈ పరిస్థితి మారాలంటే ప్రభుత్వం ఒక సమగ్ర విధానాన్ని రూపొందించి అమలుపరచాలి.

ఏయిడ్స్ వ్యాధి భారతదేశంలో ఆందోళన కలిగిస్తూ ఉంటే రాష్ట్రంలో మరింతగా ఆందోళన కల్గిస్తోంది. హెచ్ఐవి ఇన్ఫెక్షన్ ఎక్కువగా ఉన్న నాలుగు రాష్ట్రాలలో మన రాష్ట్రం ఒకటి. ప్రమాదకరమైన ఏయిడ్స్ వ్యాధి అరికట్టడంపైన మనం శ్రద్ధ వహించాలి.

అధ్యక్షా, ఇక విద్యా రంగానికి వస్తే, మన రాష్ట్రంలో అక్షరాస్యత 61 శాతం . ఇది బీహార్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్ రాష్ట్రాల కంటే తక్కువ. ప్రాథమిక విద్య దశలోనే డ్రాప్ అవుట్ రేట్ కూడా ఆంధ్రలో ఎక్కువ. ఆర్థికంగా రాష్ట్రం సగటు స్థాయిలో ఉన్నప్పటికీ అక్షరాస్యతలో క్రింది స్థాయిలో ఉండటం ఆశ్చర్యకరం. ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహాలతోపాటు తల్లిదండ్రులకు ఉపాధి అవకాశం వగైరా వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలి. ఆంధ్రప్రదేశ్ వైద్య, విద్యా రంగాలను వ్యాపారీకరణ కబలించింది. ఉన్నత విద్య, నాణ్యత గల వైద్య సేవా రంగాలలో కార్పొరేటు రంగం వ్యాపించింది. అవి సామాన్య ప్రజలకు అందుబాటులో రావాలి.

అలాగే అధ్యక్షా, ఇప్పటికీ మారుమూల ప్రాంతాలకు ప్రధానంగా ఏజెన్సీ ఏరియాలకు కనీస రహదార్లు లేని పరిస్థితి ఉంది. 50 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ ఎస్సీ, ఎస్టీ ప్రాంతాలకు పోలేని పరిస్థితి ఉంది.

అధ్యక్షా, ఆఖరుగా నక్సలైట్ల సమస్య గురించి మాట్లాడి ముగిస్తాను. ఇది శాంతి భద్రతల సమస్య కాదనీ, ఆర్థిక,సామాజిక సమస్య అని ప్రభుత్వం గుర్తించినప్పటికీ, ఆ దిశలో తృప్తికరమైన చర్యలు తీసుకోలేదు. (కం )
సా. 6.00

నక్సలైట్లు ఆయుధాలు వదలి చర్చలకు రావాలని, జనజీవన స్రవంతిలోకి రావాలని శాసన సభ ద్వారా అన్ని పక్షాల నుంచి విజ్ఞప్తి చేస్తే బాగుంటుందేమో ఆలోచించాలి. ఏది ఏమైనప్పటికీ శాంతి భద్రతలు ఎక్కడ సరిగ్గా ఉంటాయో అక్కడ అభివృద్ధికి అవకాశం ఉంటుంది. ఈ రోజు 50 సంవత్సరాల స్వర్ణోత్సవాలను ఆంధ్రప్రదేశ్ శాసన సభలో జరుపుకుంటున్నాము. గతంలో జరిగినవి నెమరు వేసుకుని, భవిష్యత్తులో బాటలు వేసుకోడానికి, గతంలో జరిగిన పరిణామాలను, 1956లో శాసన సభ ఏర్పడినప్పటి పరిస్థితులు ఏమిటో, ఈ రోజు సాధించింది ఏమిటో అన్ని రంగాలలో అనగా విద్య, వైద్యం, ప్రాజెక్టులు, వ్యవసాయం మొదలైన రంగాలలో చర్చల ద్వారా ప్రజలలోకి ఈ అంశాన్ని తీసుకువెళ్లి ప్రజలందరినీ దీనిలో భాగస్వాములను చేయాలి. ప్రజలు మాకు ఏమి సంబంధం, మా ఎమ్మెల్యే ఏదో వస్తారు, పోతారు అని అనుకోకుండా, ప్రజలు తాము ఎన్నుకున్న వాళ్లనే భావంతో గతంలో ముందుకు వచ్చి ఆహ్వానించే వారు. తర్వాత అవినీతి పెరిగి ఎన్నికలలో – వాళ్లు డబ్బు ఇస్తున్నారు, మనం తీసుకుంటున్నాము అనే పరిస్థితి వచ్చింది. పరిస్థితులు ఆ విధంగా దిగజారాయని, ముఖ్యంగా రాజకీయాలు ఆ విధంగా ఉన్నాయని మీ దృష్టికి తెస్తూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

MR. SPEAKER : Akabaruddin Owaisi Saab, now you can deliver your speech. You got 10 minutes of time.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta) : Sir, one thing. Here we are having a short discussion on " Golden Jubilee Celebrations of AP Legislative Assembly.

MR. SPEAKER : Yes, it is a symbolic event.

SRI AKBARUDDIN OWAISI : Yes Sir. Sir, I want to say one thing without hurting anybody. Sir, a number of speakers have delivered their speechs on this occasion. It is so unfortunate that they only confined themselves to the subject of " what we have achieved in the last 50 years and what we could not achieve in the last 50 years." But I am just going to talk about " what this House had achieved over these 50 years and what it could not achieve over the past 50 years."

Sir, it is a historic occasion for all of us as the Winter Session coincides with the commencement of the Yearlong Golden Jubilee Celebrations of Andhra Pradesh Legislative Assembly. I deem it a great privilege to participate in the short discussion marking the Golden Jubilee Fete.

Sir, before going into the topic, I would like to bring to the notice of the House a very interesting thing. Sir, some time back, we had a meeting with regard to Golden Jubilee Celebrations of AP Legislative Assembly. After the meeting was concluded, I had a chance to visit the Assembly Library. While going through the previous records, I found an interesting thing. When the Members of First AP Legislative Assembly completed their swearing in ceremony, the then Member and Freedom fighter Sri Vavilala Gopalakrishnaiah, moved an Adjournment Motion. The Pro tem Speaker then told him that the day was allotted for Swearing in Ceremony. Then Sri Vavila Gopalakrishnaiah said " We were sent here by the people to raise people's problems and the people's issues and my Adjournemnt Motion is about Rising of Prices and its impact on the poorer sections of the society. So, this is more important then swearing in ceremony." Sir, the Protem Speaker then gave permission to Sri Vavilala Gopalakrishnaiah to speak on the issue. Sir, that was the commitment in those days. But I am sorry to say that we not seeing such a commitment now. Sir, I do not want to criticize any body, but would only like to say the facts.

Sri, many momentous events have marked 50 years in the annals of AP Legislative Assembly. But the imposing old Assembly building has a history dating back to a century. It was originally conceived as the Town Hall in the erstwhile Hyderabad State. Work was started on this building in 1905 to mark the 40th birthday of the Sixth Nizam of Hyderabad Mahbub Ali Pasha. It was completed in the year 1913.

This white gem of Hyderabad's architectural splendor mirrors a blend of Rajasthani and Persian architecture. More than that, it symbolized the transition to modernity and nascent democracy during the Nizam's ostensibly feudal era. After the Military Action that ended the Nizam's rule and heralded Hyderabad's integration with the Indian Union in September 1948, the Town Hall housed the first Assembly of Hyderabad State after the 1952 general elections. Sri Burugula Ramakrishna Rao became the first Chief Minister of Hyderabad State.

Sir, a new era began when the Telangana Region of erstwhile Hyderabad State was merged with Andhra State to form Andhra Pradesh. It was the first state in the country to be formed on linguistic basis. A Gentlemen Agreement was signed between the leaders representing the two regions before Andhra Pradesh came into being on November 01, 1956.

Sir, when the Assembly of the newly created state was formed, the Town Hall of the erstwhile Nizam State became the new symbol of democracy. Much has happened in the last 50 years. Suffice to say that though we have traversed a long distance on the way to a truly democratic polity, the problems that the State and the people face almost remain the same.

Sir, poverty, unemployment, illiteracy, prevalence of epidemics and lack of civic amenities are all issues that have dominated politics and governance in the state over the last five decades. Before I go into specifics, I would like to recall what Chanchal Sarkar, a well-known journalist and former director of the Press Institute of India wrote in 1972 on the occasion of the Silver Jubilee of Indian Independence.

Sir I quote " If five billion words were uttered by the Hon'ble Members in the First Lok Sabha and Eight billion words were uttered by Hon'ble Members in the Fourth Lok Sabha, it does not signify the progress of Indian Democracy."

Sir, Chanchal Sarkar was referring to the quantitative aspects of Parliamentary Debates and not to the qualitative aspects. Sir, I am sure that Mr. Sarkar, who have passed away recently, would have reframed his observation if he were alive till 2007 to comment on the functioning of our legislatures on the occasion of the Diamond Jubilee of Free India by pointing out the qualitative and qualitative decline in the functioning of the legislative pillar of Indian Democracy. The tragedy, today, is that no debate or discussion is allowed to take place, with the opposition forcing frequent adjournments of the Parliament or State Legislatures.

Sir, it is unfortunate that many a time the ruling party also creates a situation where the functioning of the House is disrupted and the Government of the day is saved the embarrassment of cutting sorry figure on burning issues concerning the people at large. Both ways, it is the functioning of the legislatures that gets affected and the problems of the people are hardly debated and solutions evolved on the floor of the House.

In the last five decades, many illustrious men and women have served as Members of the AP Legislative Assembly. Among the Chief Ministers, we have had towering personalities such as Sri Neelam Sanjiva Reddy, Sri Kasu Brahmananda Reddy, Dr. Marri Chenna Reddy and Sri NT Rama Rao. They have all left an indelible mark on the history of the State and the legislature.

Sir, this august House has seen equally towering personalities in the ranks of opposition. The list includes stalwarts like Sri Ravi Narayana Reddy, Sri Puchalapally Sundarayya, Sri Tarimela Nagi Reddy, Acharya NG Ranga, Sri Vavilala Gopalakrishnaiah and Sri PVG Raju. Among those who have made their mark in the annals of the Assembly, one can recall the contribution of Sardar Gouthu Latchanna and Sri S Jaipal Reddy and my father and MIM leader Sri Sultan Salahuddin Owaisi.

First elected to the Assembly in the year 1962, my father served the House for five terms or a record 22 years till his election to the Lok Sabha in the year 1984. Incidentally, my party, the MIM, has been represented continuously for the last 43 years, since 1962. The party's strength has ranged between three to five members since 1967. Though our party members have been elected from the state capital, we have been making efforts to highlight not only the problems of the people of the city and the state but also the issues concerning the minorities, more particularly Muslim Community.

Sir, here, I may point out that the representation of Muslim Minority in the House has remained more or less at the same level as 50 years ago. For instance, the number of legislators from this minority community elected to the House has ranged between nine Members in 1962, 1967, 1978, 1983 and 1989 to 10 Members in 1955, 1985 and 1994 and 11 Members each in 1999 and 2004. It was only once that 13 Muslim Members were elected to the Assembly in 1972 when Sri PV Narasmiha Rao was the Chief Minister.

Sir, it is a matter for the main political parties, which swear by secularism and emphasize the need to bring the minorities into the national mainstream, to ponder whether the low representation of the minorities in the successive Assembly reflects the lack of action on the parties towards the empowerment of the minorities. I am only suggesting that the political parties must ensure tickets to a larger number of leaders from the minorities and ensure that they get elected to the House to highlight the problems of the community in an effective manner.

Sir, coming to the larger issues concerning the functioning of the State Legislature, my experience over the last six years, first as a Member and later as Floor Leader of MIM, has not been quite encouraging. There was a time when the House used to debate important issues of the day in the most peaceful manner. Both the ruling party and the opposition members contributed to the healthy debates with a view to finding solution to the problems.

Long ago, when the leader of the House, i.e., the Chief Minister, rose to spoke, there used to be pin-drop silence. Similarly, when the Leader of the Opposition and the Floor Leaders of other parties got up to speak, the House used to listen to them full attention. Ministers and opposition Members came prepared to the house with all the facts and figures to buttress their points. Sir, both the sides

used to be tolerant towards each other. When the opposition raised issues such as scandal or corruption charges against the government or a Minister, the ruling party allowed full-fledged debate rather than scuttling a discussion. In those days, no attempts were made to "hijack" the debates or indulge in mud slinging in the name of raising an issue.

సా.6.10

But the current situation does not inspire confidence. If I may say so, the decline in the functioning of this august House began more than two decades ago, 1983, to be precise. What we witness today in the house is something, which should make us hang our heads in share when we go to the people who we represent. The Assembly is turned into a political battlefield these days, with the ruling party and main opposition party seeking to fight their partisan battles in the House.

Sir, issues concerning the people are pushed aside despite being cleared by the Business Advisory Committee. Instead, the proceedings of the House are more often disrupted on trivial issues which are of importance only to the ruling party or the main opposition party. The Floor of the House is more frequently used to pursue the partisan agendas of the two main parties or the settle the personal scores of their leaders. Partisan agenda and personal vendetta rather than the interests of the people and the State dominate the functioning of the main parties.

As the Hon'ble Speaker of the Lok Sabha pointed out in his address at the seminar earlier in the day, it has become customary for some parties to disrupt the normal functioning in a premeditated and deliberate manner so as to scuttle meaningful discussions on the issues concerning the people. Members raising slogans and rushing into the Well of the House at the slightest opportunity is a common occurrence in our Assembly too.

Sir, we, the Members of the AP Legislative Assembly may not be as bad or worse than our counterparts in the Legislative Assemblies of some other states in the Hindi belt or elsewhere where brawls and violence are common occurrence. The end result of the mayhem created by political parties on the Floor of the House is, literally, for all to see, with live telecasts beamed to the people by the TV news channels and cable networks. Sometimes, Members resort to protests and unparliamentary behaviour mostly to catch the attention of TV cameras.

Sir, in the last few sessions, much of the listed agenda of the House finalized in the Business Advisory Committee could not be transacted due to frequent disruptions and diversions. In the earlier years, only on rate occasions, adjournment motions used to be moved by the opposition parties to suspend the listed business to have discussion on matters of urgent public importance. But, now, it has become customary to have adjournment motions moved by five or six parties every day. When the

motions are rejected by the Chair, the main opposition party resorts to disruptions, thereby stalling the business of the House.

The din and commotion takes away the precious time of the House, with the result that the Question Hour and Zero Hour are affected. Moreover, most of the Call attention Notices under Rule-74 and Rule - 304 are hardly taken up. For day, these are listed on the agenda but ultimately, they are not taken up due to lack of time. Needless to say, non-issues take up the time of the House. Time management in the House has thus become a problem for everyone and the worst affected in thus tug-of-war between the ruling party and the main opposition parties are the smaller opposition parties with fewer members.

It is not that I am blaming the ruling party or the main opposition party for this said state of affairs. Every one of us is responsible for this for one reason or the other. But, we can not allow this situation to continue indefinitely. We have to put a stop to it somewhere and see that the Assembly transacts its listed agenda everyday without fail. For this, all the political parties and Members have to resolve to facilitate healthy debates and discussions in the House, to allow others to raise matters of public importance under Rule-74 and Rule-304 and to go about our work in the House with utmost decency and decorum.

We have to observe the code of ethics evolved for us. We should observe the rules of procedures prescribed for the conduct of Assembly in letter and spirit and to ensure that the business of the House is not disrupted in any manner. A big responsibility lies on us to uphold the dignity of the House, stick to the good precedents set by our predecessors in the House and to participate in the debates and other business of the House with utmost care and restraint.

Let us not provoke one another and throw the House into pandemonium. We can not afford to waste the precious time of the House and tax-payers' money on matters that tend to disrupt the proceedings of the House rather than faciliatating orderly conduct of the House. On this historic occasion of the Golden Jubilee of this august House, let us all take a pledge to bring back the pristine glory of the Assembly and conduct ourselves in a manner that was laid by our honourable predecessors in the House.

Sir, I want to raise one more point. Sir, I did not interrupt when my learned friend Sri Rajeswara Rao was speaking. I did not interrupt when Hon'ble Chief Minister was speaking. But now, I got a chance, hence, I want to make a mention of the same. Sir, Sri Rajeswara Rao garu was mentioning about Nizam. He stated that he was an "opportunist".

సాం.6.20

آندھراپردیش بن کر 50 سال کا عرصہ ہو چکا ہے - مرے ہوئے مردوں کو اکھاڑنے کی ضرورت نہیں ہے - ابھی راجیشور راؤ صاحب نے کہا کہ نظام دکن ایک خود غرض انسان تھے - میں یہ کہنا چاہتا ہوں کہ اس ایوان کی زمین پر کھڑے ہو کر آپ جو خطاب کر رہے ہیں یہ نظام کی بنائی اسمبلی ہے یہ ایک مثال ہے - کیا یہ خود غرضی ہے - نظام سرکار نے قرضوں کی وجہ سے رائلسیماء علاقہ کو انگریزوں کے حوالہ کیا تھا - راجیشور راؤ صاحب ایک قدیم رکن ہے عوام نے آپ پر اعتماد کرتے ہوئے کئی بار ایم ایل اے بنایا تھا آپ نے 50 سال کا عرصہ گذرنے کے بعد بھی علاقہ رائلسیماء کی ترقی کیلئے کیا کیا - ابھی بھی وہ پسماندہ علاقہ ہے -

He was not an opportunist but he is a man of vision. He made the High Court building, he had constructed the buildings of Osmania University and opened the University and he has constructed the Charminar.

نظام سرکار نے باغ عامہ بنایا، اسمبلی بنائی، عثمانیہ یونیورسٹی بنائی، عثمانیہ دواخانہ بنایا، وہ ایک اچھے آدمی تھے وہ خود غرض نہیں تھے بلکہ آپ خود ایک خود غرض انسان ہے آپ نے اقتدار کیلئے کمیونسیٹ پارٹی کو چھوڑا اور تلگودیشم میں شامل ہو گئے - آپ خود ایک موقع پرست ہے - نظام سرکار نے حسین ساگر بنایا، عثمان ساگر بنایا، حمایت ساگر بنایا اور کاغذ نگر مل بنایا - 50 سال سے یہاں کی عوام کے ساتھ نہ انصافی ہو رہی ہے - اس لئے عوام علیحدہ رائلسیماء کی بات کر رہے ہیں اور علیحدہ تلنگانہ کی بات کر رہے ہیں - اگر ان علاقوں کے ساتھ انصاف ہو تا تو علیحدگی کی بات نہیں کرتے تھے -

---

I was expecting to learn some thing from the Hon'ble Senior Member. I was expecting that I would know some thing new - how to sit, how to speak and how to behave in this House. But it is so unfortunate that he has made a political speech, probably he might have got polluted with the present system of politics. But sir, the youngsters like me have come to this House with lot of hope and lot of expectations. In this "50 years Golden Jubilee Celebrations, you should encourage more and more educated youth to take active part in politics. But sir, in the present system we hardly discuss the subjects of importance. If I hurt anybody, I am sorry for it. I do not want to hurt anybody on this Golden Jubilee Celebration.

I have also an objection on Hon'ble Chief Minister's speech also, where he was projecting as to what the Government has done. We will have a separate debate on the achievements of the successive Governments in the 50 years. We are here now on a discussion on 50 years Celebration of this House and we should discuss as to where we are going to take this business in a very tolerant manner.

I thank you very much for giving me this opportunity.

MR. SPEAKER: Owaisi Saheb, you have said that you went to the library to collect the information. I wish that you should visit library more often.

శ్రీ సిహెచ్.రాజేశ్వరరావు :- అధ్యక్షా, నేను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. ఓవైసీ తండ్రి గారితో దశాబ్దకాలం పైగా ఈ శాసనసభలో పనిచేసిన అనుభవం నాకు ఉంది. ఆయన గట్టిగా మాట్లాడే వారు. మేము కూడా గట్టిగా మాట్లాడేవారం. ★★* ఒక ఫ్యూడల్ వ్యవస్థలో ఎవరో రాజు కావచ్చు. ఆ తరువాత మరెవరో రావచ్చు. ఈ రాష్ట్రాన్ని ముక్కలు చెక్కలుగా చేయడమే కాదు, తెలుగు ప్రజలను చీల్చి చెండాడడమే కాదు, తెలుగు ప్రజల ప్రాణాలను సర్వనాశనం చేసిన ఈ కిరాతక ప్రభుత్వాన్ని బహిరంగంగా సమర్ధించే సందర్భం వచ్చింది. అది నాకు చాలా బాధకారంగా ఉంది. ఎదేమైనప్పటికి, ఆయన 'నాతో నేర్చుకోవాల్సిందిగా' అంటున్నారు. ఈ రోజుకి కూడా I have never uttered that word. You might have wrongly understood my Telugu.

SRI AKBARUDDIN OWAISI: I was reacting to what was translated to me.

SRI CH. RAJESWARA RAO: I have never spoken about any Prince or a King by name, much less your own party. I have respect for your father and your party, even though we fought lot of struggle with your party. Your party people have killed our party people. But I do not want to go into that. You have misunderstood me.

SRI AKBARUDDIN OWAISI: Speaker sir, •'★★Can he precisely say as to which party he is talking, whether he is talking of Telugu Desam Party or Communist Party?

SRI CH. RAJESWARA RAO: I am proud of having been a member of Communist Party, I am proud of having been a Communist. I am not going to surrender. I am proud of having been at the helm of affairs of the Communist Party of India.

(INTERRUPTIONS)

MR. SPEAKER: Let me set the record straight. Please take your seats.

SRI CH. RAJESWARA RAO: You are referring to a thing, which I have never uttered. I have never said it.

---

* Expunged as ordered by the Chair.

• Expunged as oredered by the Chair.

SRI AKBARUDDIN OWAISI: What does he mean by his party? Can he be more precise and explain it? We are proud of our party viz., M.I.M.

MR. SPEAKER: Every body has to be proud of their respective party. Now, let me set the record straight. You have made your point amply clear. The intention of Rajeswara Rao garu is that he is against the feudal system. That is what his intention was. Let us take it in that way. He has also made it clear that he has nothing against you or against any individual. He was opposing the feudal system in nature. We all agree about what he says. He does not mean to hurt any body personally, which he has clarified. On this occasion, let us not go any further.

SRI AKBARUDDIN OWAISI: Sir, kindly expunge those words …

(INTERRUPTIONS)

•★★ What does it mean? It should be expunged from the records. Speaker sir, you should give me a chance to speak because the entire House is witness to it. Kindly give me mike.

MR. SPEAKER: He has made it clear that he is against the feudal system.

(INTERRUPTIONS)

Let me set the records straight. The personal allegations made against the other Member are expunged from the records.

(INTERRUPTIONS)

Yes, it is expunged from the records.

SRI AKBARUDDIN OWAISI: I have praised the Nizam. I still stand by it. I am proud to say that he has made so many buildings. He has given us Osmania Hospital…

MR. SPEAKER: I have set the record straight. Democratically elected representatives are present in this House. So when he said anything, it was against the feudal system. The personal allegations are expunged from the records.

(INTERRUPTIONS FROM SRI NOMULA NARASIMHAIAH)

This is not an occasion. We will leave it here.

సా. 6.30

---

• $xpunged as orederedby the Chair.

MR. SPEAKER: You have made your stand very clear. రాజేశ్వర రావు గారి ఉద్దేశ్యాలను నేను చెప్పాను. క్లారిఫై చేశాను.

SRI CH. RAJESWARA RAO: I may be having so many things in my mind but I have never uttered them. Because of the feudal system, I have suffered a lot, inspite of that I have never said any thing.

( అంతరాయం )

SRI AKBARUDDIN OWAISI: For that I am also with you.

MR. SPEAKER: The issue is closed now.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, శాసన సభ స్వర్ణోత్సవ సమావేశాలలో పాల్గొనడం, ఆ సమయంలో అందులో సభలో మాట్లాడే అవకాశం రావడం నిజంగా అదృష్టం . ఇక్కడ ఉన్నటువంటి శాసన సభ్యులలో అనేక మంది శాసన సభ్యులు కొత్తగా ఎన్నికై శాసన సభ్యులుగా సభకు వచ్చిన వారు ఉండటం వారి అదృష్టం . 1956 వ సంవత్సరం డిసెంబరు 3 వ తేదీ నుంచి ఈ రోజు 2005 డిసెంబరు 3 వ తేదీవరకు గల పరిస్థితులను మనం ఒకసారి అవగాహన చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. తరం మారుతున్న కొలది, సమాజంలో కొత్తగా విలువలు మారుతున్నాయి. సామాజికంగా ఉన్న సామాజిక స్పృహ కొరత ఉంది. సేవాభావం, పరోపకారం స్థానంలో స్వలాభం, స్వార్థ చింతన ఈ రోజు పెరుగుతున్న విమర్శనా భావం ప్రజలలో వస్తున్నది.

మన రాష్ట్రానికి సంబంధించి, అభివృద్ధి గురించి చూసినప్పుడు ఇంతకు ముందు నా కంటే ముందు మాట్లాడిన గౌరవ శాసనసభ్యులు ముఖ్యమంత్రి గారు చెప్పారు. మన రాష్ట్రంలో అపారమైనటువంటి సహజ వనరులు ఉన్నాయి. బొగ్గు, సున్నపురాయి, ఖనిజ సంపద, సుమారు 1100 కి.మీ. సముద్రతీరం, దానితోబాటు చమురు నిక్షేపాలు, ఓడరేవులు, జీవనదులు, పుష్కలమైన జల సంపదలు ఉన్నప్పటికీ దానితోబాటు కష్టపడి పనిచేసే మనస్తత్త్వం గల ప్రజలు, అదే విధంగా మన తెలుగు జాతికి సంబంధించినటువంటి మేధా సంపత్తి మన ఆంధ్ర ప్రదేశ్‌లో ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే మనల్నిమనం పులకరింప చేసుకునే విషయాలు ఈ రోజు మన ఆంధ్ర ప్రదేశ్‌లో మన తెలుగు గడ్డ మీద చాలా ఉన్నాయి. సమసల గురించి ఆలోచన చేస్తే సమస్యలు – అభివృద్ధి సమాంతంంగా జరగలేదు. ప్రాంతీయ అసమానతలు పెరిగాయి. ప్రాంతాల పట్ల వర్గాల పట్ల ఈ అలసత్వం, నిర్లక్ష్యం జరిగింది. గ్రామాలకు, పట్టణాలకు మధ్య తారతమ్యం పెరిగింది. మరి అలాంటి పరిస్థితులలో మనం ఈ శాసన సభలో స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్నాం . ప్రజాస్వామ్యానికి అసలైన చిరునామా ప్రజాభిప్రాయానకి దర్పణం పట్టేది ఈ చట్ట సభలు అని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ రాష్ట్రానికి సంబంధించినటువంటి కీలకమైన వ్యవస్థ ఈ అసెంబ్లీ . వివిధ వ్యవస్థల పనితీరును పరిశీలించి సాధకబాధకాలు, లోటుపాట్లు చర్చించి ఒక సమగ్రమైన రూపకల్పన చేయడం ఇక్కడే జరుగుతుంది. కాబట్టి దానిని విధాన సభ అంటున్నాం . ఈ రోజు ప్రభుత్వానికి గాని, ప్రజలకుగాని, శాసన సభ్యులకు గాని ఒక అభిప్రాయం ఉంది. ఇక్కడ జరుగుతున్న చర్చల ఆధారంగా వస్తున్నటువంటి ఫలితాల ఆధారంగా ఏ ప్రభుత్వాలైనా కూడా , ప్రభుత్వానికి సంబంధించిన విధానాలకు రూపకల్పన చేయడం సరిగాలేదని మనం అంగీకరించాలి. ఆ విధంగా చేయడం వల్ల ఈ సభ ఏర్పాటు చేయబడిన లక్ష్యం దెబ్బతింటుంది. ప్రభుత్వ విధానాలలో లోటుపాట్లు ఉంటాయి. వాటిని లోతుగా ఆలోచించాలి. ఈ చర్చల సారాంశం ఆధారంగా శాసనాల నిర్మాణం జరపాలి. అదే శాసన సభ్యుల ప్రధాన కర్తవ్యం . 4,5 శాసన సభలలో ఈ చర్చలు జరగడం లేదు. శాసన సభ్యులు మేము ఏమి మాట్లాడినా , మెజారిటీ మాదే కాబట్టి , ప్రభుత్వం మాదే కాబట్టి మా ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడవచ్చు అనే రీతిలో మాట్లాడుతున్నారు. ఏ పార్టీ వారైనా అదే విధంగా ఆలోచిస్తున్నారు. ఇక్కడ జరిగిన చర్చలతో

నిమిత్తం లేకుండా వాళ్లు అనుకున్న విధానాలే రూపొందిస్తున్నారు. శాసనాలు చేస్తున్నారు. అది ఈ రోజు ప్రభుత్వ తంతుగా మారింది. ఏ పార్టీ ప్రభుత్వం అయినప్పటికీ ఈ విధంగా కొనసాగుతున్నది అన్న ఆలోచన ప్రజలలో వస్తున్నది. కావున దానిని గురించి మనందరం ఆలోచించవలసి ఉందని కోరుతున్నాను. గతంతో పోలిస్తే సమాచార వ్యవస్థలో సదుపాయాలు పెరిగాయి. లైబ్రరీ పుస్తకాలు, కంప్యూటర్స్ అందుబాటులోకి వచ్చాయి. అదే విధంగా ప్రజా వ్యవస్థ శాసన సభలో జరుగుతున్న కార్యక్రమాలు ప్రజలు నేరుగా చూసే అవకాశం ఇప్పుడు ఉంది. శాసన సభ్యులు ఏ విధంగా ప్రవర్తిస్తున్నారో , ఆ ప్రభుత్వ వైఖరి, ఆలోచన ఏ విధంగా ఉందో ఈ ప్రభుత్వం, ఈ సభ ఏ విధమైన చట్టాలు తెస్తున్నదో ప్రజల అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం ఏ విధమైన విధానాలు రూపొందిస్తున్నార్న విషయాలను ఈ ఎలక్ట్రానిక్ మీడియా విప్లవం ద్వారా ప్రజలంతా నేరుగా చూస్తున్నారు.

ఈ విధంగా సభా కార్యక్రమాలను చూడటం ద్వారా ఎమ్మెల్యేల గురించి , అసెంబ్లీ చర్చల గురించి బయటి ప్రజలు ఏమనుకుంటున్నారనే విషయాన్ని మనం ఒకసారి ఆలోచించాలి.

గతంలోనూ, ఈ రోజూ మనం అనేక సన్మానాలు చేశాం . ఈ రోజు ఉదయం గత శాసన సభలలోని శాసన సభ్యులకు సన్మానం చేశాము. అప్పుడు వారు ఈ నాటి ఈ శాసన సభలను గురించి అనేక రకాలుగా టి.వి.లలో ఇంటర్వ్యూలు ఇచ్చారు . ఆ ఇంటర్వ్యూలలో వారు మాట్లాడుతూ, '' మా సమయంలో శాసన సభలలో చర్చలు ఇలా ఉండేవి, సభ ఇలా ఇప్పటిలా జరిగేది కాదు. అప్పటి విధానాలకు, నేటి విధానాలు చూస్తే ఈ నాడు దిగజారినటువంటి పరిస్థితులు , ఆలోచనలు శాసన సభలలో ఉన్నాయని '' అన్నారు. ఆ విధంగా ఈ నాడు ప్రాతినిధ్యం వహించిన పెద్దలు బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నారు. దానిని మనం దృష్టిలో పెట్టుకోవాలి. ఆత్మ విమర్శ చేసుకోవాలి. సభా గౌరవాన్ని కాపాడాలి. సభను హుందాగా ఉండేలా, సాంప్రదాయబద్ధంగా వ్యవహరించాలి. రాష్ట్ర సమస్యల ఆధారంగా చర్చలు జరపాలి. చట్టాలు చేయాలి. ఒకప్పుడు అలా జరిగేవని ఇప్పుడు అలా జరగడం లేదనే విమర్శలు సన్మానం పొందిన శాసన సభ్యుల నుండి ఈ రోజు వచ్చాయి. పత్రికలకు, టి.వి.లకు ఇచ్చిన ఇంటర్వ్యూలలో వారు చెప్పారు. ఈ రోజు ఈ శాసన సభలో ప్రాతినిధ్యం వహించిన పెద్దలకు, స్పీకర్సుకు మనం సన్మానం చేశాము. వారిని స్ఫూర్తిగా మనం తీసుకోవాలి. వారంతా ప్రజాస్వామ్య పద్ధతులకై, అసెంబ్లీ గౌరవాన్ని పెంచేందుకు, సంక్షేమం కోసం త్యాగాలు, పోరాటాలు చేశారు. వారిని మనం స్ఫూర్తిగా తీసుకోవాలి. అప్పుడే ఈ అసెంబ్లీలో కార్యక్రమాలకు అర్థవంతమైన చర్చలు, ఫలప్రదమైన చర్చలు జరిగే విధంగా మనం ప్రజా సమస్యలను అర్థం చేసుకోగలుగుతాము. ఆ విధమైన ఆలోచనలు చేసినట్లయితే బాగుంటుంది. లేనట్లయితే ఈ సభలను నిర్వహించేందుకు చేసిన, కోటానుకోట్ల రూపాయల ఖర్చు, సమయం వృధా అవుతాయి. ప్రజా ధనం నిరుపయోగం అయిందనే ఆలోచన ప్రజలకు కలుగుతుంది. ఆ విధంగా మనం ఆలోచించాలి. 1956వ సంవత్సరంలో శాసన సభకు మొట్టమొదటి స్పీకరు అయిన అయ్యదేవర కాళేశ్వర రావు గారి విగ్రహానికి పూల దండ వేయడంతో ఈ రోజు ఈ స్వర్ణోత్సవ కార్యక్రమాలకు అంకురార్పణ చేయడం జరిగింది. అయ్యదేవర కాళేశ్వర రావు గారు, బి.వి. సుబ్బారెడ్డి గారు ఉద్దండులైన స్పీకర్సుగా ఉన్నటువంటి ఈ శాసనసభలో ఈ రోజు యువకులైన మీరు స్పీకరుగా వచ్చారు. నాటి తరం వారి ఆలోచనలకు అనుగుణంగా ఈ శాసన సభను తీర్చిదిద్ది ప్రజా సమస్యలను పరిష్కరించాలి. వారి ఆదర్శాలకు అనుగుణంగా ఈ శాసనసభ, శాసన సభ్యులు కూడ అయ్యదేవర కాళేశ్వర రావు గారు ఏ విధంగా గౌరవం తెచ్చారో ఆ విధమైన గౌరవం తీసుకురావాలి. అది మీ నేతృత్వంలో వస్తుందని మేము విశ్వసిస్తున్నాము.

మరో ప్రధానమైన విషయం గతంలో అంటే, 1984వ సంవత్సరంలో జరిగిన సంఘటనను మనం గుర్తు పెట్టుకోవాలి. ఆనాడు ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉండగా ఈ దేశంలో ఈ రాష్ట్రంలో గవర్నరుగా రామ్‌లాల్ గారు ఉన్నపుడు వారు ఈ అసెంబ్లీకి సంబంధించి ఒక తొందరపాటు నిర్ణయాన్ని తీసుకుని ప్రజాస్వామ్యాన్ని హత్య చేశారు. వారు ఆ నాడు తీసుకున్న నిర్ణయంతో ఎన్టీ ఆర్ ప్రభుత్వాన్ని కూలదోశారు. ఈనాడు మనం స్వర్ణోత్సవాలను జరుపుకుంటున్న ఈ సందర్భంలో ఆ చీకటి రోజులను, దురదృష్టకర చర్యలను కూడ జ్ఞాపకం చేసుకోవాలి. ఆనాడు ఎన్టీఆర్ ప్రభుత్వం పునఃప్రతిష్ఠ ఏదైతే జరిగిందో

అది ప్రజాస్వామ్యానికి మార్గదర్శకమైనది. అనంతరం తిరిగి ఎన్టీఆర్ ప్రభుత్వం ఏర్పడింది. ప్రజాస్వామ్యం తిరిగి బట్ట కట్టగలిగింది అన్న విషయాన్ని మన జ్ఞాపకం చేసుకోవలసిన అవసరం ఉంది.

మేధావులు, సమర్థులు అయిన శాసన సభ్యులు చేసే కీలక విధాన నిర్ణయాలు, వారి కీలక సేవలు ప్రజలకు ఈ సభ ద్వారా మనం, మన ప్రభుత్వం అందించే విధంగా ప్రభుత్వ విధానాలను చేయాలి. ప్రభుత్వ విధానాలను కాపాడ వలసిన బాధ్యత మన మీద ఉంది. అందుకు శాసన సభ్యులం అందరం మన వంతు బాధ్యతలను నిర్వహించే పాత్రను పోషించి, ప్రజాస్వామ్యాన్ని , విధానాలను రాష్ట్ర ప్రగతిని కాపాడాలి. రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగించే విధమైన సంఘటనలు మన ముందు ఉన్నాయి. ఈ రోజు 60వ దశకంలో గాని, 70వ దశకంలో గాని రాష్ట్రంలో ఏర్పడే ఉద్యమాలను రెండింటిని మనం చూశాము. అసెంబ్లీలో వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి కోసం ఆర్థిక అంశాలు, ఉపాధి అవకాశాలు గాని, ఇంకా తదితర అంశాలలో శాసనసభలో లోతైన చర్చలు జరిగినప్పటికీ అంతిమంగా ప్రజలకు సరైన విధంగా ఫలితం అందలేదనే అసంతృప్తిని గురించి మనం గుర్తు పెట్టుకోవాలి. వారిలో ఆ అసంతృప్తి ఇంకా ఆరలేదు. అది ఇంకా రగులుతూనే ఉంది. కాబట్టి ఈ శాసన సభ ప్రజలలో ఇంకా ఆరకుండా ఉన్న అసంతృప్తిని దూరం చేసే విధంగా నిర్మాణాత్మకమైన చర్చ జరపాలి.

డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక్క విషయం చెప్పారు. అధ్యక్షా, ఆయన చెప్పిన విషయం నేను కోట్ చేస్తున్నాను. ప్రజల ఆర్థిక సామాజిక జీవితాలలో విప్లవాత్మకమైన మార్పులను ఏ రక్తపాతం లేకుండా తెచ్చే ప్రభుత్వ రూపమే ప్రజాస్వామ్యం. మరి ఆ ప్రజాస్వామ్యానికి నిజమైన చర్చ ఈ ఎన్నికైన శాసన సభ్యుల ద్వారా అసెంబ్లీలో, పార్లమెంటులో జరగాలి. అక్కడ ప్రజాసమస్యల పరిష్కారం కావాలని, అప్పుడే అది నిజమైన ప్రజాస్వామ్యమని డా. బాబా సాహెబ్ అంబేద్కర్ సెలవిచ్చారు. ఆ విషయంలో మనం ఆలోచించాలి. దానికై మనం ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది.
సా.6.40

ఆ దిశలో ఆలోచించవలసిన అవసరం వున్నది. ఆ దిశలో మనం ప్రయత్నం చేయవలసిన అవసరం వున్నది. ఇంకా ఏ మాత్రం తగ్గనటువంటి సామాజిక అసమానతలు దినదినం పెరుగుతున్నటువంటి పేదరికం కాని ఇంకా అవిద్య, అజ్ఞానం మధ్య నలుగుతున్నటువంటి గ్రామాలు, గిట్టుబాటుధర రాకుండా వ్యవసాయం చేయడానికి పనిలేకుండా గ్రామాలలో పొట్టచేతపట్టుకొని వలస పోతున్నటువంటి ప్రజలు. ఈ విషయం పట్ల కూడా మనం భవిష్యత్తులో పరిష్కార దిశలో మనం ఆలోచన చేయవలసిన అవసరం వున్నది. ఈ 50 సంవత్సరాలలో 11 శాస న సభలు పనిచేశాయి. ప్రస్తుతం 12వ శాసన సభ కొనసాగుతుంది. వారసత్వంగా వచ్చినటువంటి సమస్యలు మనకు సవాలుగా నిలుస్తున్నాయి. గత శాసన సభలు పూర్తిగా వైఫల్యం చెందాయని చెప్పి మాత్రము అనలేము. విమర్శించడం చాలా తేలిక, నిర్మాణాత్మకంగా వ్యవహరించడమే కష్టమని కాని ఎంతటి కష్టా లయినా భరించి ఈ యొక్క స్వార్ధ రాజకీయాలకు తావులేనివిధంగా నిర్మాణాత్మకంగా వ్యవహరించి మనం తక్షణం కనుగొనాల్సిన అవసరం వుందని చెప్పి నేను కోరుతున్నాను. ఈ యొక్క శాసన సభలో అనేకమైన కమిటీలు వేశాము. గత 50 సంవత్సరాలలో ఎన్ని కమిటీలు వేశాము. ఆ కమిటి లు ఎన్ని రిపోర్ట్సు ఇచ్చారు. ఆ రిపోర్టు లను మనం ఎంతవరకు ఇంప్లిమెంటు చేశాము? ఈ రకమైన విషయాల పట్ల కూడా ఈ శాసన సభలో చర్చ జరగవలసిన అవసరం వుందని చెప్పి నేను కోరుతున్నాను. ఈ రోజు ప్రధానమైనటువంటి రాష్ట్ర అభివృద్ధి, దేశాభివృద్ధికి ప్రధానమైనటువంటి ఆటకంగా ఉన్నటువంటి అవినీతి ఉన్నది. మీరు రాష్ట్ర పతిని పిల్చారు. రాష్ట్రపతిగారి ఉపన్యాసం తరువాత క్వొశ్చన్‌వేసేటటువంటి అవకాశం వుంటే నేను అడిగాను అదే రోజు. ఈ యొక్క అభివృద్ధికి ప్రధాన ఆటంకం అయినటువంటి అవినీతికి ఏ రకమైన పరిష్కారం ఇస్తారని చెప్పి డాక్టర్ కలామ్ గారిని నేను ఇదే సభలో అడిగాను. ఈ రోజు ఒక డ్రైవింగ్ లైసన్సు కావాలన్నా, ఆదాయం సర్టిఫికెట్ కావాలన్నా, కులం సర్టిఫికెట్ కావాలన్నా, ధృ వపత్రాలు ఏది కావాలన్నా కూడా లంచం ఇవ్వందే ఇవ్వరు. ఒక భవన నిర్మాణం కావాలి అంటే, ఒక త్రాగే నీటి కుళాయి కావాలంటే, చదువుకోడానికి సీటు కావాలంటే, ప్రభుత్వ ఉద్యోగం దొరకాలంటే, బ్యాంకులో అప్పు దొరకాలంటే ఈ అభివృద్ధి సంక్షేమ పథకాలు

దక్కాలన్నా, ప్రభుత్వ వైద్యశాలలకు వెళితే కూడా అవినీతి విలయతాడవం చేస్తావున్నది. మన యొక్క ప్రభుత్వం పట్ల కాని శాసన సభ్యుల పట్ల కాని అనేక రకాలుగా ప్రజలు తప్పుడు ఆలోచనలు చేస్తావున్నారు. మరీ ఆలోచనలను ప్రజల ఆలోచనల నుంచి మన వాస్తవాలను గ్రహించి శాసన సభలో మనందరం కూడా ప్రతిజ్ఞ తీసుకోవాలి అవినీతికి వ్యతిరేకంగా పోరాటము చేద్దాము. శాసన సభలో మనందరం కూడా పవిత్ర మైనటువంటి శాసన సభలోప్రజలు మనల్ను పవిత్రంగా భావించి ఓట్లు వేసి గెలిపించారు. కాబట్టి అవినీతిని రూపుమాపడం కోసం మనందరం కూడా ఆలోచనచేయవలసిన అవసరం వున్నది. ఈ ప్రభుత్వ పథకాలు అమలులో అన్నిట్లో అదే చర్చ జరుగుతావున్నది. కేంద్రం నుంచి కాని రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదలచేస్తే 15 శాతానికి మించి లబ్దిదారులకు అందడం లేదు. గ్రామీణ ప్రాంతాలకు చేరడంలేదని స్వర్గీయ రాజీవ్ గాంధీ అన్నారు. ఈ రోజు మనందరం కూడా రాజీవ్‌గాంధీ ఆలోచనకు అనుగుణంగా వంద రూపాయలు ఇస్తున్నాము, ఆయొక్క వంద రూపాయలు, వందకు వంద శాతం గ్రామీణ ప్రాంతాలలో లబ్దిదారులకు అందే విధంగా మనం ఈ రోజు స్వర్ణోత్సవాల సందర్భంగా నిర్ణయం తీసుకుందాము. ఆ దిశలో ఆలోచన చేయాలి. ఈ రోజు దప్పిక చావులు, ఆకలి చావులు, ఆత్మహత్యలు, అమాయకులపైన, బలహీనవర్గాలపైన జరుగుతున్న హత్యాచారాలు, దోపిడిలు, నేరమయమైన రాజకీయాలు, హింస, ప్రతిహింస, అశ్లీలత, అవినీతి, అక్రమ వలసలు, పెరిగిపోతున్న జనాభా, వాతావరణ కాలుష్యం, ధర్మభద్దంగా, రాజ్యాంగ బద్దంగా, తగు చర్యలు తీసుకొని ఈ యొక్క సవాళ్లను, ఈ స్వర్ణోత్సవాలు సందర్భంగా నిర్మాణాత్మకంగా స్వీకరించి మనందరం కూడా ముందుకు కదలాలి. మనం ఈ దిశలో ఆలోచన చేయాలని కోరుతున్నాను. అనేకమైనటువంటి మన విధానంలో ఉన్నటువంటి లొసుగులను దూరం చేసుకొని అభివృద్ధి, సంక్షే మ పథకాలు అమలులో చిత్తశుద్ధి, దృఢసంకల్పం, మనకు రావాలని, నేరమైన అవినీతి రాజకీయాలకు వ్యతిరేకంగా ఉంచాలని చెప్పి , మనం ప్రయత్నం చేయాలని చెప్పి, ఈ స్వర్ణోత్సవాల సందర్భంగా మంచి కార్యక్రమం తీసుకోని భవిష్యత్తులో కార్యక్రమాలు తీసుకొని మా కొత్త శాసన సభ్యులకు, ప్రజలందరికి కూడా అవకాశం కల్గించినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

•శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా, మొట్టమొదట నాకు సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు, గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్సు మీరు నిర్విహిస్తునందుకు మిమ్ములను అభినందిస్తూ, బహుశ రూలింగ్ పార్టీ, opposition parties క్రిటిసిజం, కౌంటర్ క్రిటిసిజమ్ కోసం కాకుండా 50 సంవత్సరాలలో ఏమిజరిగింది, ఎట్లా జరిగితే బాగుంటుందని, అనే విషయాన్ని మీరు చర్చకు పెట్టినట్లు నేను అనుకుం టున్నాను. Let us go into reality. ఇంతవరకు జరిగిన చర్చలపై, అప్పుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి విషయాన్ని ఇక్కడ తీసుకొనివచ్చి,అప్పుడు ఉన్న పరిస్థితులలో అపోజిషన్‌లో 2,3,4, ఉండేటోళ్లు వాళ్లందరికీ మాట్లాడే అవకాశం వచ్చేది, మాట్లాడుతుండి రి, ప్రాధాన్యతా సమస్యల మీద ప్రతిబింబిపచేస్తుండిరి . మీరు కూడా ఎంఎల్‌ఏగా ఎన్నికైనారు. మనందరం కూడా ఎన్నికై వచ్చినాము. అధ్యక్షా, మీ కోసమే నేను చెబుతున్నాను. మా పరిస్థితి మీరు విచారించండి. మీ నియోజకవర్గంలో కాని, ఎక్కడైనా లక్ష జనాభాతోటి పబ్లిక్ మీటింగ్ పెట్టినప్పుడు పెద్ద వక్త, స్టార్ స్పీకర్ వుంటాడు లేకపోతే చీఫ్ మినిస్టరు ఉంటాడు, ఆయన్ను ముందర మాట్లాడనిస్తారా, చిన్న చిన్న నాయకులను వాళ్లను ముందర మాట్లాడనిస్తారా? ఈ 50 సంవత్సరాలలో మీరు ఒకసారి విచారించుకోవాలని చెబుతున్నాను. మీరు మొట్టమొదలు ముఖ్యమంత్రిగారిని మాట్లాడించి, ప్రక్కన ఉన్న చంద్రబా బునాయుడుగారిని మాట్లాడించి అక్కడ నుంచి లైన్ పట్టుకొనివస్తే ఇక్కడ ఒక్కొక్క మెంబరున్న పార్టీ వాళ్ల గతి ఏమిటో విచారించండి. You please bring in a change in the democratic system of functioning in the Assembly. వెనుక ఉన్న రాజారావుగారు వుంటారు . అతి కష్టం మీద బిఎస్‌పి పేరు చెప్పుకొని ఆయన గెల్చుకొని వచ్చాడు. ఆయన ఎవ్వరి అండా, దండా లేనివారు ఆయనకు సమయమే దొరకదు. డి.కె. అరుణ ఉంటుంది, ఆమెకు టిక్కెట్టు దొరక్క, దొరక్క కష్టపడి గెల్చుకొని వస్తే ,ఆమె లెక్కనే ఉండదు. వాళ్ల తరువాత నేను వస్తాను, నా ఇసాబే ఉండదు. అక్కడ నుంచి కిషన్ రెడ్డి ఉంటాడు, ఆయనకూ అవకాశం దొరకదు. ఇట్లా పోతూపోతూ ఉన్నట్లైతే ఎక్కడికెళ్లి Assembly ఫంక్షన్ జరుగుతుంది? 49 సంవత్సరాల లో జరిగింది ఏమిటి? 50వ సంవత్సరంలో జరగబోయేది ఏమి వుందో మీరు దయచేసి విచారించండి.

• An asterisk before the name indicates confirmation by the Member

మొట్టమొదట మీరు ఏమి అన్నారు? ఇవ్వాళ చర్చించేది 49 సంవత్సరాలలో ఏమి జరిగింది? గోల్డెన్ జూబ్లీ సంవత్సరంలో ఏ విధంగా ఫంక్షన్ చేయాలి అనే విషయంలో చర్చకు మీరు కూర్చొపెట్టినారు. దీనిని తీసుకొని పోయి మా సిహెచ్.రాజేశ్వరరావుగారు మాట్లాడతా పోయినారు. రాజకీయ నాయకులు అంటే విలన్ అని చెప్పి సినిమాల్లో , పత్రికల్లోను, చూపిస్తున్నారు,ఎం.ఎల్.ఎలు పాపం ఏమి చేస్తున్నారో తెలియదు. ఇవాళ ప్రొద్దున. ఈశ్వరరెడ్డిగారిని సన్మానం చేసినారు. నేడు పత్రికలో చూస్తే ఆయన ఏమి అన్నారు? ఎంఎల్ఏ అంటే జనం ఎంగ్లీస్తున్నారు. Is it a language to be used? ఇది చెప్పిన తరువాత చిన్న, చిన్న పిల్లలు స్కూళ్లల్లో చదువుతున్న వారు ''ఎంఎల్ఏ అంటే ఇట్లానా'' అని అనుకుం టారు. ఈశ్వరండ్డి అయితే ఒక మాట కూడా చెప్పారు. నేను మాజీ ఎంఎల్ఏను అని కూడా చెప్పుకోడానికి సిగ్గు పడుతున్నానని పత్రికలతో చెప్పినాడు. నా నియోజకవర్గంలో నాకు గౌరవం వున్నది ప్రజలు నన్ను కూడా మంచి ఎంఎల్ఏ అనుకుంటున్నారు అట్లానే మిమ్ములను అందరినీ కూడా మంచి ఎంఎల్ఏలని అంటున్నారు, మీరు అందరు కూడా మంచి పనిచేస్తున్నారు. పెద్దలైన రాజేశ్వరరావుగారు అన్నారు, తాను ఒకనాడు కళ్లలో నీరు పెట్టుకొని పోయినానని చెప్పి వారు, నేను Assembly కి వచ్చిన తరువాత కళ్లలో నీరు పెట్టుకున్నారో లేదో తెలియదు, కాని కళ్లకు నీరు పెట్టుకుపోయేటంత పరిస్థితి ఈ అసెంబ్లీలో జరగలేదు, జరగదు కూడా , వాళ్లు చేసేటప్పుడు ఒక్కటి, వేరే వాళ్లు చేసేటప్పుడు ఒక్కటి, ఈ విధంగా జరగదు కూడా. వారు ఎథిక్స్ కమిటి చెర్మన్‌గా ఉన్నారు. అంతకు ముందు నేను ఎంఎల్ఏగా లేను, నా భార్య ఎంఎల్ఏగా కొమ్మిరెడ్డి జోతక్క M.L.A.గాఉన్నప్పుడు ఎథిక్స్‌కమిటిలో 10 సార్లు నా భార్య చెప్పింది మంచిగా ethics విషయాలు తీసుక పోదాం అని చెప్పింది.

MR. SPEAKER: Don't go personally.

SRI KOMIREDDY RAMULU: The wrong procedure adopted by Rajeswara Rao I am telling. అప్పుడు ఏమి అన్నాడు, ఇవ్వాళ తనకు లాభం అయ్యేడిది తనకు అనుగుణంగా చెబుతున్నాడు. ఏది అయితే తనకు వ్యతిరేకంగా పోతుందని అనుకుంటున్నారో అది ఎథిక్స్ కమిటిలోకి పోలేదు. అట్లా ఇకముందు కాకుండా . ఈ స్వర్ణోత్సవాల సందర్భంగా మనవిచేస్తున్నాను. అసెంబ్లీలోకి ఎంఎల్ఏగా రాగానే ఆయన చెడ్డోడు అనే భావం, పూర్వం బాగా నడించింది ఇప్పుడు మంచిగా నడవడం లేదనే భావాన్ని దయచేసి ఎరేజ్ చేయండి. ఇవాళ అందరం కూడా మంచి పనిచేయడం కోసమే వచ్చాము. ఇక్కడ 50, 100 సంవత్సరాలు ఉండడానికి రాలేదు. 5 సంవత్సరాలలో ఓటర్ వాచ్ చేస్తున్నాడు, ప్రజలకు సంతృ ప్తికల్గేటట్లు న్యాయం చేయడానికి ప్రభుత్వ ప్రయత్నం జరుగుతున్నది ఎస్పెషల్లీ ఈ ప్రభుత్వంలో నేను పూర్వ ప్రభుత్వంలోచూడలేదు. 1956లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వచ్చినప్పటి నుండి . నా భావం అయితే డాక్టర్ రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వ వచ్చిన తరువాతనే ప్రజాహిత కార్యక్రమాలు ఎక్కువగా ఎన్నో అవుతున్నాయి.

(అంతరాయం)

నా నియోజకవర్గంలో కాలువలు, చెరువులు పనులు జరుగుతున్నాయి.

సా.6.50

పనులు అవుతున్నాయి సర్. నా కాన్‌స్టిట్యుయెన్సీలో చెరువులు, కాలువలు త్రవ్వుతున్నారు. మీ మీ కాన్‌స్టిట్యుయెన్సీలలో కూడా పనులు జరుగుతున్నాయి. నేను ప్రొసీజర్ మీద చెప్పాను. ఇప్పటినుండైనా procedureలో మార్పు తీసుకురండి. యునైటెడ్ నేషన్స్‌లో ప్రొసీజర్ కూడా మన గ్రామాలలో నున్న procedure లాగానే ఉంటుంది. చిన్నవాడికి ఎక్కువ అన్యాయం జరుగుతుంది. 49 సంవత్సరాల వరకు ఇదేవిధంగా జరిగింది. నేను మరలా చెబుతున్నాను, దయచేసి ఇప్పటినుండైనా మార్చండి. చిన్నచిన్న పార్టీల వారమైన మేము అతి కష్టం మీద ఎన్నికై వచ్చాము. పెద్దపెద్ద పార్టీల బొమ్మలుగాని, పార్టీ ఫండింగ్‌గాని, కేంపైనింగ్‌గాని మాకు లేవు. ఇటువంటి బీద వారినే మేము ప్రతిబింబిస్తున్నాము కాబట్టి దయచేసి మీరు మావైపు చూడాలి. నేను చెబితే మీరు చేస్తారుగాని దయచేసి మీరు కూడా ఒకసారి విచారిచండి. కాన్‌స్టిట్యుయెన్సీలో

పెట్టేటువంటి మీటింగ్స్‌కు సోనియాగాంధీగారిని తీసుకువస్తే ముందు వారిని మాట్లాడించిన తరువాత చిన్నచిన్నవారికి అవకాశం ఇవ్వండి. అప్పుడు ఎవరైనా ప్రేక్షకులు మీటింగులలో ఉంటారేమో చూడండి.

మిస్టర్ స్పీకర్: మీరు పది నిమిషాలనుండి మాట్లాడుతున్నారు, మరలా అవకాశం ఇవ్వలేదని అంటున్నారు.

శ్రీ కొమిరెడ్డి రాములు: సర్, దయచేసి ఎమ్.ఎల్.ఎ.ను విలన్‌గా ప్రొజెక్ట్ చేయకుండా మీరు కాపాడండి. M.L.A. must be a hero, otherwise how can he get elected? జనరల్‌గా మాట్లాడేప్పుడు. మీరు కూడా చూస్తున్నారు. నేను వచ్చిన తరువాత గడబిడ చేయలేదు, అందరూ చేసినవారే. సోమనాథచటర్జీగారు ప్రొద్దున వచ్చారు. వెల్‌లోకి వెళ్లటం ఎటన్షన్‌ను ఎట్రాక్ట్ చేయటానికేనని చెప్పారు. రామ్‌మనోహర్ లోహియాగారు కూడా wellu:js వెళ్లారు. వారందరూ చేసిన తరువాత మీరు చేయవద్దని మమ్ములను అంటున్నారు. ప్రీమ్యారిటల్ సెక్స్‌గురించి ''ఖుష్బూ'' అనే ఒక సినిమా అమ్మాయి చెప్పింది. ఆవిధంగా చెప్పినందుకు ఆమెను పట్టి, కొట్టి, చంపినంత పనిచేసి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారు. ఢిల్లీ యూనివర్సిటి, హిస్టరి హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్‌కు ఒక ఆర్టికల్ వ్రాసింది. ఈ మాటను ''ఖుష్బూ'' కంటె ముందు మహాత్మాగాంధీ, సుభాష్‌చంద్రబోస్ కూడా చెప్పారన్నారు. ఈ మాటను పెద్దవారందరూ చెప్పారన్నారు. మొట్టమొదలు మమ్మల్ని మాట్లాడించండి, మమ్మల్ని మాట్లాడించిన తరువాత స్టార్ స్పీకర్స్‌ను మాట్లాడించేట్లు చూడమంటే మీరు ఒప్పుకుంటారా? ఖుష్బూ లెక్కన నన్ను కూడా పరేషాన్ చేయకండి. దయచేసి మా తరువాత వారికి అవకాశం ఇవ్వండి. మేమిద్దరం ఎంతో క్రిందా, మీదపడి గెలిచి వచ్చాము. Kindly see that our view point is also represented in this fiftieth year. Till 49 years we have been neglected and sidelined.

MR. SPEAKER: It will be taken into consideration.

శ్రీ కొమిరెడ్డి రాములు: ఎమ్.ఎల్.ఎ.ను విలన్‌గా ప్రొజెక్ట్ చేయటాన్ని కొంతవరకు ఎరేజ్‌చేయటానికి ప్రయత్నించాలి. రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం మంచిగా పనిచేస్తోంది కాబట్టి ఇన్ని మంచి పనులు ఎప్పుడూ జరగలేదనే భావన అసెంబ్లీనుండి బయటకు పంపేట్లుచూడాలని, అందుకు కృషిచేయాలని మీ అందరినీ కోరుతున్నాను. నాకీఅవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

MR. SPEAKER: Now Sambasiva Rajugaru, Rajugaru this is your 8th term. We feel that this is a proud occasions for all of us to listen to you.

SRI P. SAMBASIVA RAJU (Sathivada): Very kind of you sir. స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో నేను ఈ శాసనసభలో సభ్యునిగా ఉండటం చాలా గర్వంగా భావిస్తున్నాను. ఎందరో మహానుభావులు ఈ సభకు ప్రాతినిధ్యం వహించారు. నీలం సంజీవరెడ్డిగారు, పి.వి. నరసింహారావుగారు ఈ సభనుండి వెళ్లినవారే. శాసనసభా సభ్యునిగా 13 మంది ముఖ్యమంత్రులు, 16 మంది స్పీకర్స్ సమక్షంలో నేను గౌరవంగా మెలిగానని మీతో సవినయంగా మనవిచేసుకుంటున్నాను. 1956లో మూడు కోట్లమంది ఆంధ్రుల అభిమానంతో ఆంధ్రప్రదేశ్‌ను మనం ఏర్పాటుచేసుకున్నాము.

ఆనాడు తెలంగాణా ప్రాంతం అభివృద్ధి చెందలేదని, ఆంధ్ర ప్రాంతంతో కలిస్తే అభివృద్ధి చెందుతుందని, ముక్కోటి ఆంధ్రులు కలసి ఉండాలనే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్‌ను ఆనాడు ఏర్పాటుచేసుకోవటం జరిగింది. నీలం సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రి అయినప్పటినుండి ఈరోజు రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రి అయ్యేవరకు ఆ ప్రాంత అభివృద్ధికి, ముఖ్యంగా తెలంగాణా ప్రాంత అభివృద్ధికి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అందరు ముఖ్యమంత్రులు కృషిచేసిన సంగతి మనందరకూ తెలుసు. ఆనాడు 1956లో క్రొత్తగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు తెలంగాణా చూద్దామని వెళ్లినప్పుడు చాలా వెనుకబాటుతనం ఉండేది.

రోడ్లు, స్కూళ్లు, వైద్యశాలలు ఏమీలేని పరిస్థితుల్లో ఈరోజు ఆంధ్రతో సమానంగా తెలంగాణాలో కూడా అనేకమైన కార్యక్రమాలు ఈ ముఖ్యమంత్రులద్వారా చేయటం జరిగిందని చెప్పటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఆ తరువాత కాలంలో రెండు సంవత్సరాలు సపరేట్ ఆంధ్ర అని, సపరేట్ తెలంగాణా అని రెండు పెద్ద ఉద్యమాలు వచ్చినప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ సమైక్య రాష్ట్రంగా ఉండాలి, సమైక్య రాష్ట్రంగా ఉంటేనే రాష్ట్రం బాగుపడుతుందనే ఉద్దేశ్యంతో ఆనాటినుండి ఈనాటివరకు కృషిచేస్తున్నారు. సమైక్య రాష్ట్రంగా ఉండాలని, అప్పుడే అభివృద్ధి సాధిస్తామనేదే నా వ్యక్తిగత అభిప్రాయం అని తమకు మనవిచేస్తున్నాను. ప్రధానంగా 28 ప్రాజెక్ట్‌లను రూ.48 కోట్లతో ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ ప్రాంతాల్లో పూర్తిచేయాలనే సంకల్పం కలిగినందుకు పూజ్యులు రాజశేఖరరెడ్డిగారికి సభాముఖంగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

ఈ మధ్య కాలంలో ఆదర్శ గ్రామాల పేరుతో పల్లెప్రాంతాలను తీసుకుని ఆయా ప్రాంతాలను నూటికి నూరుపాళ్లు అన్ని కోణాలనుండి అభివృద్ధి చేయటానికి వారు కంకణం కట్టుకున్నారని చెప్పటంలో నాకు ఎటువంటి సందేహం లేదు. మొట్టమొదటిసారిగా నేను శాసనసభ్యునిగా వచ్చినప్పుడడు పెద్దలు వావిలాల గోపాలకృష్ణయ్యగారు, సుందరయ్యగాయ, తరిమెల నాగిరెడ్డిగారు సభ్యులుగా ఉన్నారు. వారెంతో ప్రయోజనకరమైన ఉపన్యాసాలు ఇచ్చేవారు. ఆ ఉపన్యాసాలతో ఆకర్షితుడై వారి దిశలో పనిచేద్దామని కతూహలపడిన వ్యక్తులలో నేను ఒకఘడను. వారు చేసిన ఉపన్యాసాలవల్ల, వారు సభలో ప్రవేశపెట్టిన తీర్మానాలవల్ల ప్రజల తాలూకా సమస్యలు చాలావరకు పరిష్కారం అయ్యేవి. ఆనాటి శాసనసభ్యులలో చదువుకున్నవారు చాలా తక్కువ, ఈనాడు చదువుకున్నవారు ఎక్కువ. పదవ తరగతి లోపు చదివిన శాసనసభ్యులు ఆనాడు ఉంటే ఈనాడు లాయర్లు, డాక్టర్లు శాసనసభ్యులుగా రావటం జరిగింది.

ప్రజా సమస్యల విషయంలో కూడా ఆనాటికి, ఈనాటికి మార్పులు వచ్చాయి. సంక్లిష్టమైన సమస్యలు నేడు వస్తున్నాయి. వాటిని పేపర్లు, టి.వి.లు కూడా ప్రాజెక్ట్ చేస్తున్నాయి. దానివలన ప్రజలలో చైతన్యం కలుగుతోంది. దానివలన మనం చాలా జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఉన్నది. ఇంతకుముందుకంటే ఈనాడు శాసనసభ్యులు మరింత బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి. ఈనాడు ఎక్కడకు వెళ్లినా, బస్సులో లేక రైలులో ప్రయాణించినప్పటికీ చర్చ మాత్రం మన శాసనసభ మీద, మన శాసనసభ జరుగుతున్న తీరు మీదే. ఆ చర్చలు మరింత క్రిందకు వెళ్లకుండా మనందరం హుందాగా ప్రవర్తించాలి.

ఈ 50 సంవత్సరాల కాలంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందింది. ఇంకా అభివృద్ధి చెందాలి. గ్రామాలలో లక్షలమందికి ఇంకా రక్షిత మంచినీటి సదుపాయం అందుబాటులో లేదు. గిరిజనులకు వైద్య సదుపాయం సరిగా అందటంలేదు. వైద్య సదుపాయం అందించవలసిన బాధ్యత మనపైన ఉన్నది. అటువంటి ముఖ్యమైన ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు మనమంతా సమిష్టిగా కృషిచేయవలసిన అవసరం ఉన్నది. ఆనాటి తరం దృక్పథాన్ని మనందరం అలవరచుకోవాలి. అధికారపక్షమైనా, ప్రతిపక్షమైనా మనందరం కలసి ప్రజలకు సేవచేసే ఉద్దేశ్యంతో అసెంబ్లీకి రావటం జరిగింది. దానికి అనుగుణంగా మనందరం పనిచేయాలి. కనీస అవసరాలు తీరని లక్షలాదిమంది పేదప్రజలకు బాగుచేయాలని, అందుకు తగిన కృషిచేయాలని నేను కోరుతున్నాను. ప్రజాస్వామ్య వ్యవస్థలో క్రమశిక్షణతో శాంతియుతంగా చర్చలు జరుపుకోవటంద్వారా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషిచేద్దామని ఈ సందర్భంగా మనందరం ప్రతిజ్ఞపూనాలని మనవిచేస్తూ ఈ అవకాశం కలిగించినందుకు తమకు ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

రా.7.00

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్) : అధ్యక్షా, ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు చేసి 46 సంవత్సరాలు కంప్లీట్ చేసుకొని స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంలో ఈ రోజున అదే టైంకు కలవాలని చెప్పి ఈ ఈ సభను మీరు ఏర్పాటు చేశారు. అలాంటి సందర్భంలో నన్ను మాట్లాడడానికి అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు.

అధ్యక్షా, మొట్టమొదటి భాషాప్రయుక్త రాష్ట్రం మన ఆంధ్ర రాష్ట్రం. ఇక్కడ భాష అనేది చాలా ప్రధానమైనది. ఆనాడు ఈ ప్రజలంతా కలవడానికి ఏకైక మార్గం మన తెలుగు భాష. దేశంలోనే హిందీ తరువాత అధిక సంఖ్యాకులు మాట్లాడే భాష కూడా తెలుగు భాష. అలాంటి తెలుగు భాష ప్రాముఖ్యం గురించి...... రాష్ట్రావతరణకు ముందు తెలుగువారందరూ ఏకం కావాలనుకోవడం.... ఈ రాష్ట్రం ఏ విధంగా ఏర్పడింది..... అందుకు కారకులు ఎవరు..... అనే విషయాలకు నేను పోదలచుకోలేదు. ఏదియేమైనాఅటు మద్రాసు ప్రావిన్స్‌లో కానివ్వండి, ఇటు హైదరాబాదు స్టేట్‌లో కానివ్వండి భాష పట్ల కాని, సంస్కృతి, సాంప్రదాయాల పట్ల కాని ప్రజలకు ఆనాడు స్వేచ్ఛ వుండేది కాదు. అటు మద్రాసుప్రావిన్స్‌లో తమిళ ప్రజలు,ఇటు హైదరాబాదు స్టేట్‌లో మరాట్వాడా, కర్నాటక ప్రజలు అందరూ కలిసి నివసించేవారు. అనాడున్న రాజకీయకారణాల వల్ల అనాటి పాలకులు తమ పరిపాలనా సౌలభ్యం కోసమే ఆలోచన చేసేవారు తప్ప వారికి ప్రజల యొక్క మనోభావాలతో కాని, భాష, సంస్కృలతో కాని పని లేదు. అవన్నీ ఆ పాలకులకు సెకండరీ . అది తరువాతి విషయం వారికి. ఆ విధంగా వారు తమ యొక్క భౌగోళిక స్వరూపాన్ని ఏర్పాటు చేసుకున్నారు. వారు తమ భౌగోళిక స్వరూపానికే ప్రాధాన్యమిచ్చారు తప్ప ప్రజల యొక్క మనో భావాలకు, వారి భాష, సంస్కృతి, సాంప్రదాయాలకు ఆనాడు పెద్దగా విలువ వుండేది కాదు. కనుకనే బ్రిటీష్ వారు ఆనాడు మద్రాస్ స్టేట్‌లో వారి అడ్మినిస్ట్రేటివ్ యూనిట్స్‌ను పెట్టుకొని పరిపాలన చేయించడం, ఇటు హైదరాబాదు స్టేట్‌లో మరాట్వాడా, కర్నాటక ప్రజలు కలిసి వున్న ప్రాంతంలో కూడా ఆ విధంగా పెట్టుకోవడం జరిగింది. ఆ విధంగా ఈ రెండింటిలోనూ తెలుగు వారికి భాష, సంస్కృతి గురించి పట్టించుకునే అవకాశం లేని రోజుల్లో, వాటి కోసం తపించే రోజుల్లో ఆనాడు తెలుగువారంతా ఐకమత్యం కావాలనే నినాదంతో, దృఢసంకల్పంతో మొదలైన ఉద్యమం యొక్క ఫలితంగా ఏర్పాటైన మొట్టమొదటి భాషా ప్రయుక్త రాష్ట్రం మన ఆంధ్ర రాష్ట్రం. అలాంటి తెలుగు భాషకు వున్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. అసలు భాష అనేది మనిషి యొక్క భావాన్ని వ్యక్తపరిచే మార్గం . ఒక వ్యక్తి తన యొక్క భావాన్ని తన భాష ద్వారానే వ్యక్తపరచుకోగలడు. ఈ విధంగా భాష అనేది వ్యక్తి యొక్క అస్తిత్వాన్ని తెలియచేస్తుంది. ఇంత పెద్ద సువిశాలమైన ప్రపంచంలో మనిషి యొక్క పరిస్థితి ఏమిటి? నీవు ఎక్కడి వాడివి? నీ అడ్రస్ ఏమిటి అనేది తెలుసుకొనడానికి అతని భాష, అతను పాటించే సాంప్రదాయాలు, ఆచారవ్యవహారాలు, నడవడి, కట్టుబాట్లు వంటి వాటితో నే అతని యొక్క పరిస్థితి తెలుస్తుంది తప్ప ఈ భాషకు గుర్తింపే లేనప్పుడు, ఈ భాష అనేది ఎటువంటిదో తెలియనప్పుడు నీ యొక్క ఆచారవ్యవహారాలే తెలియనప్పుడు ఇంత పెద్ద ప్రపంచంలో నీ యొక్క అస్తిత్వాన్నే కోల్పోతామనే విషయాన్ని మనందరం మరచిపోకూడదని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ విషయాలు ఎందుకు చెబుతున్నానంటే అధ్యక్షా, చాలామంది ఈ రోజుల్లో వివిధ కారణాల మూలంగా ఈ భాషకున్న ప్రాధాన్యతను గుర్తించకుండా వున్నారు. ఈనాడు ప్రపంచవ్యాప్తంగా వస్తున్న పరిణామాలను ఒకసారి గమనించినప్పుడు ఎన్నో సాంకేతిక విప్లవాలు వచ్చాయి. ఆధునిక సాంకేతిక విప్లవాల యుగంలో మనం నడుస్తున్నాము. ప్రపంచమంతా గ్లోబలైజేషన్ వచ్చింది. మనకు అందనంత ఎత్తులో వుందనుకున్న టెక్నాలజి ఈ రోజు మనకు అందుబాటులోకి వచ్చింది. అలాంటి ఆధునిక సాంకేతిక విప్లవంలో మనిషి యొక్క భాష అనేది విలవిలలాడుతున్నది. ఆ భాష నిలబడే పరిస్థితి లేదు. ఇక్కడ సాంస్కృతిక దాడులు జరుగుతున్నాయి. భాషాపరమైన దాడులు జరుగుతున్నాయి. అలాంటి సందర్భంలోనే నీ భాషను, నీ సంస్కృతిని, నీ సాంప్రదాయాన్ని కాపాడుకోలేకపోయి నట్లయితే ఇంత పెద్ద సువిశాల ప్రపంచంలో నీ వ్యక్తిత్వాన్ని కోల్పోయే ప్రమాదముందని చెప్పడానికే ప్రయత్నం చేస్తున్నాను. కనుక దాని పట్ల మనిషి ఎంతో కొంత ఆలోచన చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. అధ్యక్షా, ఆ రోజు పెద్దలందరూ ఆలోచన చేసి మనకు ఆనాడు ఒక రాష్ట్రం వుండాలని కొన్నిటినీ శాక్రిఫైస్ చేశారు. ఆనాడున్న ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు గారు రేపు ఆంధ్ర రాష్ట్రం ఏర్పడితే తన పదవి పోతుందని తెలిసి కూడా ఆయన దానికి ఒప్పుకొన్నారు. ఆనాటి పెద్దలు అనేక ఒడంబడికలు చేసుకొని తెలుగు వారిన ంతా ఒకే తాటికి చేర్చాలనే సత్సంకల్పంతో ఆ విధంగా చేశారు. ఆ విధంగా చేసిన తరువాత, ఒక ఉమ్మడి కుటుంబంగాలాగా కొని దశాబ్దాలు కొనసాగిన అనంతరం ఏదో కొద్దిమంది వ్యక్తులు ఇంతమంది ప్రజలు ఒకే భాష మాట్లాడే వారందరినీ ఒక రాష్ట్రంగా ఏర్పాటు చేసిన తరువాత సహజంగానే వారిలో ఆశలు ఏర్పడతాయి. ఎక్కడా లేని ప్రగతిని సాధిస్తామనే ఆశతో ఇన్ని రోజులుగా కోల్పోయిన వాటన్నిటినీ సాధించుకుంటామనే ఆశతో ముందుకు వచ్చారు. కాని ఆ ఆశలన్నీ నెరవేరలేదు. వాటికి అనేక విధాలైన ఆటంకాలను మనం చూస్తున్నాము. రాష్ట్రమయితే ఏర్పాటు చేసుకున్నాము. భౌగోళికంగా సరిహద్దులను

తెచ్చుకోగలిగామే కాని మనసులు మాత్రం ఇంకా కలవలేకపోతున్నాయి. ఇప్పటికి కూడా ఒకరిపై ఒకరికి అనుమానాలు, వివక్షతకు గురవుతున్నామన్న బాధ చాలామందిలో వ్యక్తమౌతున్నది. ఈనాడు చూస్తే ఇదే హౌస్‌లో 26 మంది సభ్యులు లేరు. మేం బాయ్‌కాట్ చేస్తున్నామని చెప్పి వెళ్లిపోయారు టి ఆర్ ఎస్ సభ్యులు. అనేక ఉద్యమాలు వచ్చాయి. వస్తున్నాయి. ఇంతకుముందు 1969లో వచ్చింది. 72లో వచ్చింది. ఆ విధంగా మేము రాష్ట్రం నుండి విడిపోతామని ప్రజల్లో కూడా ఆలోచన వస్తున్నది. ఇవి ఎందుకు వస్తున్నాయో ఒకసారి ఆలోచన చేయవలసిన అవసరముంది. అధ్యక్షా, వ్యక్తులను తప్పు పట్టడం కాదు. రాజకీయాలను తప్పు పట్టవలసివస్తుంది. రాజకీయాల్లో స్వార్థం వుంటుంది. రాజకీయాల్లో అనేకరకమైన సమస్యలుంటాయి. రాజకీయాల్లో అనేక విధాలుగా సాధించుకోవాలన్న తపన వుంటుంది. కనుక స్వార్థపరులు చేసే కార్యక్రమాల మూలంగానే ప్రజలు నమ్మి వారి వెంట పడతారన్నది పొరపాటు. కొన్ని బలమైన కారణాల వల్ల ప్రజల్లో వచ్చే బాధలను ఉద్యమ రూపంలో తీరుస్తామంటూ ఎవరో కొందరు నాయకులుగా పుద్భవిస్తుంటారు.

కనుక ప్రజల్లో వచ్చే ఆ విధమైన బాధలకు గురిచేసే అలాంటి కార్యక్రమాలను అటెండ్ చేసేవరకు అలాంటి సమస్యలు వస్తూనే వుంటాయని నేను ఈ సందర్భంగా అందరికీ చెప్పదలచుకున్నాను. కాబట్టి దాని గురించి ఆలోచన చేయాని మీ అందరికీ తెలియజేసన్నా ను. అనేక ఒడిదుడుకులను మనం చూశాము. మీరూ చూశారు. అధ్యక్షా, రాష్ట్రంలో 1982 వరకు ఒకే ఒక్క పార్టీ, అదీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుండేది. ఏకచ్ఛత్రాధిపత్యం వుండేది. ఏది చేసినా, ఎలాంటి కార్యక్రమాలు చేసినా ఎలాంటి అపోజిషన్ వుండేది కాదు. ఆ రోజుల్లో...... తెలుగు ప్రజలందరూ ఆ పార్టీని నమ్ముకొని వుండే సందర్భంలో వారు అనేక విధాలుగా పరిపాలించారు. ఆ రోజుల్లో నేను కూడా చూశాను అధ్యక్షా. కనీసం పార్లమెంటు సభ్యుడెవరో కూడా గ్రామాల్లో తెలిసేది కాదు. శాసన సభకు ఎవరు టికెట్ తెచ్చుకున్నారో కూడా తెలిసేది కాదు. టికెట్ వస్తే చాలు ఏదో ఒక గుర్తు పై విశ్వాసంతో ఓట్లు వేసి ఆరోజుల్లో గెలిపించారు. కాని అనుకున్నంత ప్రగతి మాత్రం సాధించలేకపోయాము. అనేక విధాలుగా వివక్షతకు, ఇబ్బందులకు గురికావడమే కాకుండా తెలుగువారి ఆత్మగౌరవం ఇబ్బందుల పాలవుతున్న పరిస్థితిని, రాజకీయాలను మనం చూశాము. అప్పుడే మహానుభావుడు ఎన్ టి రామా రావు గారు రంగప్రవేశం చేయడం.... ఆ తరువాత వచ్చిన రాజకీయ పరిణామాలను మనం చూశాము. అనేక సాంఘిక, రాజకీయ మార్పులకు పునాది వేసినవారు ఆ మహానుభావుడు ఎన్ టి రామా రావు గారనే సంగతిని మనం మరచిపోవద్దని తెలియజేస్తున్నాను. ఆ రోజుల్లో ఎన్నో కారణాల మూలంగా అనేక విధాలుగా ఎంతో కొంత మాలాంటి వ్యక్తులకు, అనేక సామాజిక వర్గాలకు రాజకీయంగా ముందుకు తీసుకొచ్చిన మహానుభావుడు. ఆ రోజుల్లో ఆ మహానుభావుడు అనేక రాజకీయ కుటుంబాలలో వున్న సోషల్ స్ట్రక్చర్‌లోనూ, పొలిటికల్ స్ట్రక్చర్‌లోనూ పెనుమార్పులు తీసుకొచ్చిన మహానుభావుడు ఎన్ టి రామా రావు గారు.

రా 7.10

గంభీరమైన నిండు తెలుగుతనంతో తెలుగు జాతికి ఒక గుర్తింపును తెచ్చిన మహాను భావుడు ఎన్.టి. రామారావు గారు. వారి నాయకత్వంలో మనం అనేక విధాలుగా ముందుకు వెళ్లాం . అభివృద్ధి కార్యక్రమాలన్నవి నిరంతరంగా కొనసాగాలి. నిజానికి ఆవిధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయా? అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల అవసరాలకు అనుగుణంగా జరు గుతున్నాయా? ప్రజల అభీష్టానికి అనుగుణంగా మనం పని చేస్తున్నామా? అని శాసనసభ్యులమైన మనమందరమూ ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని కోరుతున్నాను. ఈరోజు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నాం . ఇదే ప్రజాస్వామ్య వ్యవస్థలో, ప్రతి పౌరుడికి సమాన హక్కుందని మన రాజ్యాంగం చెబుతోంది. రాజ్యాంగం లోని మొట్టమొదటి పేరాలోనే వ్రాసుకున్నాం, ఈరోజు నుంచి ఈదేశంలో రాచరికాలు లేవు, బానిసత్వ పరిపాలన ఉండదని . We the sovereign people of India, మాకు మేమే రాజ్యాంగం వ్రాసుకున్నాం, మా ప్రతినిధుల ద్వారా పరిపాలన చేసుకుంటామని చెప్పి రాజ్యాంగంలో వ్రాసుకున్నాం . కాని నిజమైన ప్రాతినిధ్యం మనం ఇప్పటికీ కూడా ఇవ్వలేకపోతున్నాం . ఇప్పటికీ ఇంకా 70 కులాల వారికి ఈ శాసనసభలో అడుగుపెట్టే అవకాశామే రాలేదంటే మన ప్రజాస్వామ్యం ఎంత నిండుదనంతో ఉందో ఒకసారి ఆలోచించాలి. పేద ప్రజలు అనేక విధాలుగా ఇబ్బందులకు గురవుతున్నారు. నిండు ప్రజాస్వామ్యమని చెప్పబడే మన వ్యవస్థలో ప్రతినిధులుగా ఉండే అవకాశం లేని పరిస్థితులు

కూడా ఉన్నాయనే విషయాన్ని మరచిపోవద్దని మనవి చేస్తున్నాను. మన వ్యవస్థలో డిఫెక్టివ్ ప్లానింగ్ ఉంది. ముఖ్యమంత్రిగారు, అదే విధంగా ఇంతకు ముందు మాట్లాడిన పెద్దలు కూడా చెప్పారు, మనం చాలా ప్రోగ్రెసివ్‌గా అనేక రంగాలలో ముందుకు వెళ్లి ప్రగతి సాధించామన్నారు. You compare with any country, భారత దేశంతోబాటు యాభై ఏళ్ల క్రితం స్వాతంత్ర్యం వచ్చిన ఏ దేశంతో మనం పోల్చుకున్నా, వాళ్లు మనకంటే పది రెట్లు ముందుకెళ్లారు. మనం మాత్రం ఇక్కడే ఉండిపోయాం, దీనికి కారణం డిఫెక్టివ్ ప్లానింగ్, డిఫెక్టివ్ రెప్రజెంటేషన్. చిత్తశుద్ధితో ప్రజలకు ప్రాతినిధ్యం వహించే వ్యక్తులు కరువు కావడం, స్వార్థపరులైన వ్యక్తులు ఈ శాసనసభలో ప్రవేశించడం వల్లే ఇటువంటి పరిస్థితులు వచ్చాయనే సంగతిని మనం మరచిపోవద్దు . మనం ప్రజలను కేవలం ఓటర్లుగా మార్చేశాం, వారి ఓట్ల కోసమే మనం ప్రజాప్రతినిధులుగా పని చేస్తున్నాం, ఓట్ల కోసమే ప్రభుత్వాలు పని చేస్తు న్నాయి. మానవత్వాన్ని వదలిపెట్టి, ఏ పనులు చేస్తే రాబోయే ఎన్నికలలో ఓట్లు వస్తాయనే దిశలో ఆలోచిస్తూ ఆపనులు మాత్రమే చేసుకుంటూ ముందుకు పోతున్నారే తప్ప ప్రజలనే వారు మనుష్యులు, వారికి అవసరాలు, అభీష్టాలుంటాయి, వాటికి అను గుణంగా పనిచేసుకుంటూ పోవాలనే స్పృహ లేకుండా పోయింది. ప్రజల అవసరాలకు, అభీష్టాలకు అనుగుణంగా పని చేసు కుంటూ పోయే వ్యక్తులను ఇప్పటికీ మనం ప్రొడ్యూస్ చేయలేకపోయామన్నది వాస్తవం, ఎవరు అంగీకరించినా, అంగీకరించకపో యినా అది మాత్రం వాస్తవం . ఆ వాస్తవిక పరిస్థితులను మరవకూడదని తెలియజేస్తున్నాను.

ప్లానింగ్ అన్నది in totality గా ఉండాలి. మేము ప్రాజెక్టులు కడుతున్నాం, దాన్ని మీరు వ్యతిరేకిస్తున్నారనే భావన కలు గజేస్తున్నారే అది తప్పు . ప్రాజెక్టులు కావాలి, కాకపోతే మీకున్న బడ్జెటులో సక్రమంగా అన్నీ జరగాలి. మనం ఇప్పుడు ఏ దశలో ఉన్నాం, ఏ యుగంలో ఉన్నామనే విషయాన్ని కూడా ఒకసారి ఆలోచన చేయండి. కాలమాన పరిస్థితులకు అనుగుణంగా రాజ కీయ పార్టీలు, ప్రభుత్వాలు ఒకవేళ పని చేయకపోయినట్లయితే we will be missing another revolution అనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఈరోజు టెక్నలాజికల్ రెవల్యూషన్ జరుగుతోంది. ఈనాడు మొట్టమొదటిసారిగా ప్రపంచ దేశాలన్నీ కూడా భారతదేశం వైపు చూస్తున్నాయంటే దానికి కారణం ఇక్కడ ఉన్న హ్యూమన్ రిసోర్సెస్. ప్రపంచంలో ఏ దేశంలో లేనంతగా యువ కులు మన దేశంలో ఉన్నారు. మొత్తం ప్రజానీకంలో 75 శాతం మంది 25 సంవత్సరాల వయస్సు గల యువకులున్న దేశం మనది. అలాంటి యువతరాన్ని ఏవిధంగా ఉపయోగించుకోవాలి, హ్యూమన్ రిసోర్సెస్‌ను ఏవిధంగా వాడుకోవాలి, ఈ పోటీ ప్రపంచంలో మనం బ్రతకాలంటే చేయవలసిన కార్యక్రమాలేమిటో ఆలోచన చేయండి. మనకు తోచింది చేయడం, ప్రజలకు అర్థం గాకుండా కార్యక్రమాలు, పథకాలు చేపడుతూ ఏ పేరు ఇష్టమైతే ఆ పేరు పెట్టడం సరైనది కాదు. ప్రజాసరళిని ఆలోచన చేయండి, వారిని మెప్పించే ప్రయత్నం చేసినట్లయితే మనం నాయకుల మనిపించుకుంటాం . లీడర్‌కు ఎప్పుడూ కూడా దూరదృ ష్టి ఉండాలి. భవిష్యత్తు గురించి ఆలోచన చేయాలి. అవసరమైతే కఠినమైన నిర్ణయాలు తీసుకుని ప్రజలను ఒప్పించే ధైర్యం, సాహసం ఉండాలి, ఆవిధమైన లక్షణాలు ఉన్న వాడే లీడర్ అవుతాడే తప్ప ఏదో ప్రజల మెప్పు కోసమో, వచ్చే ఎన్నికలలో ఓట్ల కోసమో, వారి అవసరం ఉంది కదా అని చాక్లెట్లు, పిప్పరమెంట్లు, పప్పు బెల్లాలు పంచితే సంతృప్తి పడతారని పంచుకుంటూ పోతే మనల్ని స్టేట్స్‌మెన్ అనరు. ఏదో నాలుగు కాలాలపాటు అధికారంలో కొనసాగడానికి ప్రయత్నం చేసే వ్యక్తులుగానే మనం చరిత్రలో మిగిలిపోతామే తప్ప మరొకటి కాదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఆ దిశలో మీరు ఆలోచన చేయండి.

అన్నింటికంటే ప్రధానమైన విషయం – మీరు తెలుగు జాతికి తల ఒంపులు తెచ్చే ప్రయత్నాలు చేయవద్దని మనవి చేస్తు న్నాను. మనకు ఇష్టం ఉన్నా లేకపోయినా కేంద్ర ప్రభుత్వం దగ్గర 70 శాతం నిధులు కేంద్రీకృతమై ఉంటాయి. వారు తీసుకునే నిర్ణయాల మీదే ఒక రాష్ట్రాభివృద్ధి ఆధారపడి ఉంటుందనే విషయం మనకందరికీ తెలుసు . అలాంటి కేంద్రంపై ఒత్తిడి తీసుకు వచ్చి, అక్కడ మన పలుకుబడి నుపయోగించి రాష్ట్రంలో కార్యక్రమాలు చేపట్టకపోయినట్లయితే , మనకున్న పరిమితమైన బడ్జె టులో, లిమిటేషన్స్‌లో ఈ రాష్ట్రాన్ని ఎక్కడికో తీసుకెళతామనుకుంటే అది భ్రమ తప్ప మరొకటి కాదు. ఇప్పటికే మీ ప్రభుత్వం వచ్చి 18 నెలలు పూర్తయింది. చాలా విషయాలు మీరు మరచిపోయారు. ఇప్పటికీ అపోజిషన్‌లో ఉన్నట్లుగానే మీరు మాట్లాడు తున్నారు, వాగ్దానాలు చేస్తున్నారు . మాలాంటి వారు ఎవరు మాట్లాడినా ఎదురు దాడి చేస్తున్నారే తప్ప మీలో మీరు సరిజేసుకుని,

చెప్పిన మాటలను నిలబెట్టుకోవడానికి చేపట్టవలసిన కార్యక్రమాల గురించి నిజాయితీగా కూర్చుని ఇప్పటికీ ఆలోచించలేకపోతున్నారు, ఇది చాలా దురదృష్టకరమని తెలియజేస్తున్నాను. It should be a democratic government. ఆవిధంగా ఇప్పటివరకూ మీ పాలనలో కనిపించడం లేదు. కనీసం full-fledged cabinet ను ఏర్పాటు చేసుకోలేకపోతున్నారు. పూర్తి స్థాయిలో కేబినెట్‌ను ఏర్పాటు చేసుకోండి, అనుభవజ్ఞులైన వ్యక్తులున్నారు, ఏవిధంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలో అందరూ కూర్చుని ఆలోచించండి.

శ్రీ ఎస్. ఉదయభాను (జగ్గయ్యపేట) : సబ్జెక్టు మీద మాట్లాడండి, వేరే విషయాలు మీకెందుకు?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ఇంతకంటే గొప్ప సబ్జెక్ట్ ఏముంటుంది అధ్యక్షా? సార్, నాకంటే ముందుగా మాట్లాడిన సభ్యులు, ముఖ్యమంత్రిగారు చాలా విషయాలు మాట్లాడారు. స్వర్ణోత్సవాల సందర్భంగా వారు ఆవిధంగా మాట్లాడుతారని నేను ఎక్స్‌పెక్ట్ చేయలేదు. ప్రపంచంలోని 150 దేశాల కంటె అత్యధిక సంఖ్య ఉన్న ఎనిమిది కోట్ల మంది తెలుగు ప్రజానీకం ఉన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విషయం ఇది. Eight crores is not a small number. ఎనిమిది కోట్ల ప్రజలకు సంబంధించిన విషయంలో, వీళ్లందరూ కూడా అనేక సంవత్సాల తర్వాత ఒక దగ్గర చేరిన శుభసందర్భంలో , సభలో వారి ఔన్నత్యం గురించి, మన భాష గురించి, జాతి గురించి, మనం సాధించిన ప్రగతి గురించి , భవిష్యత్తులో మనం చేపట్టవలసిన కార్యక్రమాల గురించి మన మందరమూ ఏకంగా మాట్లాడవలసింది తప్ప మీరేదో చేశారు, మేమేదో చేశాం, మీ టైములో ఇంత జిడిపి వుంది, మా టైములో ఇంత జిడిపి వుందని మాట్లాడారు. ఇవి రోజూ ఉన్నవే గదా, జిడిపి, ఎడిపి గురించి మాట్లాడాలాంటే మాకు సమయం ఇస్తే గంటల తరబడి మాట్లాడుతాం . మౌలికంగా ముందుకు పోయే ప్రయత్నం మీరు చేశారు, దాని గురించి కొన్ని విషయాలైనా చెప్పకపోయినట్లయితే, వాటి గురించి ప్రస్తావన చేయకపోయినట్లయితే ప్రజానీకం నన్ను తప్పుబట్టే ప్రమాదం ఉంటుందనే ఉద్దేశ్యంతోటే దాని గురించి మాట్లాడుతున్నానే తప్ప మరొకటి కాదు. మీరు రెండు నిముషాల సమయం ఇస్తే తెలుగు భాష గురించి, సంస్కృతి గురించి, సంప్రదాయాల గురించి, తెలుగు జాతి గురించి మాట్లాడాలనుకున్నాను, కాని వాళ్లు వేరే విషయాలు ప్రస్తావిస్తూ నన్ను కూడా అందులోకి తీసుకెళ్లారు. మీరు పోతున్న మార్గం మంచి మార్గం, ఆ మార్గాన్ని కాస్త ముందుకు తీసుకపోండి. ఎవరికి ఇష్టం ఉన్నా లేకపోయినా మరో మూడు సంవత్సరాల పైన మీరు అధికారంలో ఉంటారు.

అధ్యక్షా, ఇప్పుడున్న రోజుల్లో ప్రతి రోజు కూడా ముఖ్యమైనదే. అనేక విధమైన పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి, మీకు అనేక అవకాశాలు వస్తున్నాయి, అదే విధంగా ఛాలెంజెస్ కూడా వస్తున్నాయి. మా ప్రభుత్వం రైతు ప్రభుత్వం, రైతాంగ ప్రభుత్వమని చెప్పుకుంటున్నారు. ఐదు సంవత్సరాలు పూర్తయిన తర్వాత ఒకసారి రెవ్యూ చేసుకోండి. రైతుల్లో పెను మార్పులు తీసుకొచ్చే కార్యక్రమాలు మీరు పెద్దగా తీసుకొస్తారని నేను అనుకోవడం లేదు, దానికి మీ శక్తి సరిపోతుందనుకుంటే అది మీ భ్రమ అవుతుంది, అది భవిష్యత్తులోనైనా తెలుస్తుంది. స్పష్టమైన విధానంతో మీరు ముందుకు పోలేకపోతున్నారు. కనీసం ఇప్పటికైనా స్పష్టమైన విధానంతో ముందుకెళ్లమని చెబుతున్నాను. ఈరోజు సెంట్రల్ స్కీమ్స్ అనేకం ఉన్నాయి. వాటిని రాష్ట్రానికి తీసుకరండి. ఇక్కడి తెలుగు వారు ఇచ్చిన అవకాశం మూలంగానే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. కాని దురదృష్టం, సెంట్రల్ స్కీమ్స్‌ను రాష్ట్రానికి తీసుకరాలేకపోతున్నారు. ప్రాజెక్టులు రావడం లేదు, ఇతర రాష్ట్రాల వాళ్లు తీసుకెళుతుంటే మీరు నిస్సహాయంగా అటూ ఇటూ తిరిగే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా సరైన విధంగా స్పందించి మనకు రావలసిన ప్రాజెక్టులు వచ్చేలా కృషి చేయాలని కోరుతున్నాను. అధ్యక్షా, ఎక్కువ సమయం ఇచ్చారు.

MR. SPEAKER : You wanted ten minutes, But I gave you twenty minutes time.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : సార్, ఇప్పుడు మనకున్న పరిస్థితుల్లో I will take four to five minutes time. అంతకంటె ఎక్కువ తీసుకోను. కొత్త ప్రభుత్వం వచ్చినపుడు అంతకంటె ముందుగా కంటిన్యుయేషన్‌లో వస్తున్న కార్యక్రమాలను తీసు

కుంటూనే కొత్తగా మరి కొన్ని కార్యక్రమాలను ప్రవేశపెట్టవలసిన అవసరాలు ఏర్పడుతాయి. కొత్త ప్రభుత్వం ఏర్పడినపుడు ప్రజలు సహజంగానే ఊహించుకుంటారు, గత ప్రభుత్వం కంటె ఈ ప్రభుత్వం బ్రహ్మాండంగా పని చేయాలని కోరుకుంటారు. రా.7.20

ఈ రోజు డ్వాక్రా గురించి మీరు మెన్షన్ చేశారు. I am really very happy. మహిళల్లో స్వావలంబన తీసుకుని రావాలని మేము ఎన్నో విధాలుగా కృషి చేసి చేపట్టిన మహా ఉద్యమం అది. దానిని మీరు ఇంకా స్ట్రెంథన్ చేయండి. ఇలాంటి కార్యక్రమాల్ని మీరు ఇతర రంగాల్లో కూడా తీసుకునిరండి. ఆ విధంగా మీరు ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకునిపోండి. ఇందాక పెద్దలు రాజేశ్వరరావుగారు చెప్పినట్లుగా, ఈనాడు చేతి వృత్తుల వారి పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. ఇంత పెద్ద స్వతంత్ర భారతదేశంలో వాళ్లంతా వలసలు పోయి, కూలీలుగా మారుతూ, ఏ విధంగా చేనేత కార్మికులు అన్నమో రామచంద్రా అంటున్నారో ఒకసారి మీరు ఆలోచించాలని తెలియచేస్తున్నాను. వాళ్లకు క్యాపిటల్ లేదు. You create something for them. ఈనాడు మీరు ఒకసారి చూడండి అధ్యక్షా. కులవృత్తుల మీద ఆధారపడిన వ్యక్తుల జీవితాలను చూసినట్లయితే.........

మిస్టర్ స్పీకర్ : దేవేందర్‌గౌడ్‌గారూ, ఈ అంశంపై మనం చాలా డిటేల్డ్ డిస్‌కషన్ పెడదాం. రేపు బిఏసిలో మాట్లాడుకుని, we will finalise that. Yes, please conclude.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ఓ.కే. సార్. భవిష్యత్తులో నాకు మీరు ఖచ్చితంగా అవకాశం ఇస్తారనే నమ్మకం ఉంది. మీరు సమయం ఇస్తారనే విశ్వాసం ఉంది.

ఏదేమైనా ఈరోజున 49 సంవత్సరాలు పూర్తి చేసుకుని, 50వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నాము. అటువంటి సందర్భంలో తెలుగు వారంతా ఐకమత్యంగా కలిసిమెలిసిగా ఉంటున్న రోజుల్లో కనీసం భవిష్యత్తులో ప్రాంతాల వారీ వివక్షత లేకుండా సమైక్యంగా ఈ రాష్ట్రం ముందుకు వెళ్లేటట్లుగా ముందు అధికారంలో ఉన్న వ్యక్తులు దూరదృష్టితో పోనట్లయితే, ఈయొక్క వేర్పాటువాదానికి దోహదపరిచే విధంగా మీ చర్యలు ఉన్నట్లయితే, ఈ తెలుగు ప్రజలు అనేక సంవత్సరాలుగా ఎంతో నమ్మకంతో, విశ్వాసంతో, ఆశతో ఒకటైన రోజుల్లో మళ్లీ ఏదో రకంగా దీనిని ఛిన్నాభిన్నం చేసిన వాళ్లమవుతాం.

సమస్యల పరిష్కారానికి రాజకీయ ఎత్తుగడలు పనికిరావు అధ్యక్షా. మనమేదో ఎత్తుగడలు వేసి, వ్యక్తులను కిందా మీద పడేయవచ్చు. కాని ఎత్తుగడలు ఎల్లవేళలా పనికిరావు. ఎత్తుగడలు కన్నా చిత్తశుద్ధి అవసరం. లేవనెత్తిన అంశాలను మనం అటెండ్ కావాలి. అలా లేవనెత్తిన అంశాలను మనం పరిష్కరించగలగాలి. అప్పుడే మన హుందాతనాన్ని, మన చిత్తశుద్ధిని ప్రజలు నమ్ముతారు తప్ప, మనమేదో ఎత్తుగడలతో నల్గురు మనుష్యుల మధ్య సమస్యలు సృష్టించినంత మాత్రాన సమస్య పరిష్కారం కాదు. స్వార్థపూరితమైన వ్యక్తులు చాలా మంది ఉంటారు. అలాంటి వారిని మనం వశపరచుకోవడమో, లేకపోతే ఇంకా ఏదో చేసేయడమో అది పెద్ద సమస్య కాదు. భారత రాజకీయాల్లో మనం అనేక సంఘటనలు చూశాం. కాని సమస్యలను అదే విధంగా మీరు వదిలిపెట్టేసి............

Mr.Speaker : Again you are carrying away. పూర్తి చేయండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ......... మీరు ఆ ప్రయత్నాలు చేసినట్లయితే భవిష్యత్తులో చరిత్ర మనల్ని క్షమించదు. అటువంటి పరిస్థితి కలుగచేయవద్దని నేను ముఖ్యమంత్రిగారికి, ముఖ్యంగా ఈనాడు అధికారంలో ఉన్న ప్రభుత్వానికి విన్నవించుకుంటూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన పెద్దలకు, మీ అందరికీ ధన్యవాదాలు తెలియచేస్తూ, మరొక్కసారి స్పీకర్‌గారికి , దన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Mr.Speaker : The House is adjourned to meet again at 8.30 a.m. on Monday, the 5th December, 2005.

(Then the House adjourned at 7.25 p.m. to meet again at 8.30 a.m. on Monday, the 5th December, 2005.)